

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

1-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 152 పేజీలు: 12 వెల: 6.50





## ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పండుగలు ప్రారంభం

### రూ.7,000ల ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీతో తొలి పండుగ నేడు

## ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి మూడవ సంతకం
## చారిత్రాత్మక నిర్ణయం.. ఇకపై రూ.4000 పింఛను

" నేడు మీరు అందుకుంటున్న రూ.4000లో మన ప్రభుత్వ హయాంలో పెంచిందే రూ.2875 అని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను

" గత ప్రభుత్వం విడతల వారీ పెంపు అంటూ చేసిన మోసంతో ఒక్కొక్కరికి రూ.32000 నష్టం





| జూలై నెల పింఛను | ఏప్రిల్, మే, జూన్ నెల పింఛను పెంపు | మొత్తం |
|---|---|---|
| రూ. 4000 | రూ. 3000 | రూ. 7000 |

### పేదలకు అండగా "ఎన్టీఆర్ భరోసా"


- 28 వర్గాలకు చెందిన 65,18,496 మంది లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ
- దేశ చరిత్రలో తొలిసారిగా ఒకే రోజు పింఛన్ల కోసం రూ.4408 కోట్ల పంపిణీ
- పెరిగిన పింఛన్లతో ప్రభుత్వంపై ప్రతి నెల అదనపు భారం రూ.819 కోట్లు.
- గడచిన మూడు నెలలకు పెంచిన పింఛను కోసం చేస్తున్న ఖర్చు రూ.1650 కోట్లు
- వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులకు రూ.3000 నుంచి రూ.4000లకు పెంపు
- దివ్యాంగులకు ఎన్నడూ లేని విధంగా పింఛను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంపు
- తీవ్రమైన అనారోగ్యంతో వీల్ చైర్ లేదా మంచానికి పరిమితమైన వారికి పింఛను రూ.5 వేల నుంచి ఏకంగా రూ.15000లకు పెంపు
- కిడ్నీ, కాలేయం, తలసీమియా బాధితులకు రూ. 5 వేల నుండి రూ.10,000లకు పెంపు
- కుష్ఠువ్యాధి కారణంగా వైకల్యం పొందిన వారికి నెలకు రూ. 6 వేలు

## ఇకపై నెలనెలా 1వ తేదీన ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ

## మీ భద్రత – మా బాధ్యత

1-7pg2exHMNWJQE.qxd:1-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:18 AM Page 1






వెంకయ్య నాయుడిపై రూపొందించిన 'మహానేత' పుస్తకాన్ని ఆదివారం వర్చువల్‌గా ఆవిష్కరించిన ప్రధాని మోడీ

# అమ్మ పేరుతో ఓ మొక్క నాటండి

అమ్మ పేరుతో తాను ఒక మొక్కను నాటానని.. మీరు కూడా తల్లి పేరుతో మొక్కను నాటంటి అని సూచించారు.
గత మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరిలో మాట్లాడిన ప్రధాని మోడీ.. అప్పుడు చెప్పినట్లుగా మళ్లీ మీ ముందుకు వచ్చినట్లు తెలిపారు. తమ ప్రభుత్వంపై ప్రజలు పూర్తి విశ్వాసం చూపించారని.. తాము దేశంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. దేశంలో రుతుపవనాల రాకతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని వెల్లడించారు. ఎన్నికల కారణంగా మన్ కీ బాత్ కార్యక్రమం కొన్ని నెలలపాటు ఆగిపోయిందని తెలిపారు. కానీ మన్ కీ బాత్ లక్ష్యం మాత్రం దేశంలో కొనసాగుతోందని వివరించారు. 2024 లోక్‌సభ ఎన్నికలు ప్రపంచంలోనే చాలా పెద్దవని.. సుమారు 65 కోట్ల మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో తాను కేంద్ర ఎన్నికల సంఘాన్ని అభినందిస్తున్నట్లు చెప్పారు.
జూన్ 30 చాలా ప్రాధాన్యం ఉన్న రోజు అని.. మన గిరిజన సోదర సోదరీమణులు 'హూల్ దివస్'గా జరుపుకుంటున్నారని ప్రధాని మోడీ తెలిపారు. వీర్ సిధు, కాన్హూలకు సంబంధించిన రోజు అని.. వారు బ్రిటిష్ వారి వివక్ష చట్టాలు, నిబంధనలను వ్యతిరేకిస్తూ సంతాలి ప్రజల కోసం తీవ్రమైన పోరాటం చేశారని నరేంద్ర మోడీ గుర్తు చేశారు. ఈ క్రమంలోనే ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. 'చీర్ 4 భారత్' హ్యాష్ ట్యాగ్‌తో ఆటగాళ్లను ప్రజలు ప్రోత్సహించాలని ప్రధాని సూచించారు.

# పెన్షన్ల పంపిణీ

అధికారులు డౌన్లోడు చేసుకోవాలని చెప్పారు. ఫింఛన్ల పంపిణీకి గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బందితో పాటు అవసరమైన ఇతర విభాగాల సిబ్బందిని కుడా వినియోగించుకోవాలన్నారు.

**నేడు పెనుమాకలో పెన్షన్లును పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబు**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జులై1వ తేదిన ఫింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో పెనుమాకలో ఉదయం 6గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొంటారు. అనంతరం జరిగే ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులు,ప్రజలతో ముచ్చటిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 65,18,496 మంది లబ్దిదారులకు రూ.4,408 కోట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా స్వయంగా సిఎం కుడా ఫింఛన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు అంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారు.

# సమస్యలకు తక్షణ పరిష్కారం!

మలను ప్రోత్సహిస్తామన్నారు. అటవీ సంపదను కాపాడి,పచ్చదనాన్ని పెంచుతామని చెప్పారు.ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.తీర ప్రాంతాల్లో మడ అడవుల సంరక్షణకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. చలనచిత్ర రంగానికి రాష్ట్రంలో స్నేహపూరిత వాతావరణం నెలకొల్పుతామని వివరించారు.సిని పరిశ్రమకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంతో పాటు, ఆ రంగంలో యువత ఉపాధి అవకాశాలు దక్కేలా చూస్తానని పవన్ కల్యాణ్ హామీని ఇచ్చారు.విశాఖ ఎజెన్సీలో మంచి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్దికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. గ్రామీణ రహదారి వ్యవస్థకు మహర్దశను కల్పిస్తామన్నారు. జూలై1 నుంచి తన సొంత నియోజకవర్గం పిఠాపుర వెళ్తున్నారు.జూలై1 నుంచి మూడవ తారీఖు వరకు ఆయన అక్కడే ఉంటారు.ఆదివారం ఉదయం హైదారాబాద్ నుంచిరాజమండ్రికి చేరుకుంటారు. రోడ్డు మార్గంలో గొల్లప్రోలులో ఫించను పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం చేబ్రోలు నివాసానికి చేరుకుంటారు. పిఠాపురం నాయకులతో,వీర మహిళలతో, స్థానిక ముఖ్యనాయకులతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. 2వ తేదిన కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించనున్నారు.ఉదయం 10గంటల నుండి 11.30గంట వరకు పంచాయతీ శాఖ అధికారులతో, 11.30గంటల నుంచి 12.30 గంటల వరకు జలవనరులశాఖ అధికారులతో, 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అటవీ శాఖ అధికారులతో,1.30గంటల నుండి 2గంటలకు వరకు రహదారుల పరిస్థితిపై పవన్ కల్యాణ్ సమీక్షలు నిర్వహించనున్నారు.అనంతరం చేబ్రోలు నివాసానికి చేరుకుని జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశం అవుతారు. మూడవ రోజు ఉదయం 10గంటలకు ఉప్పాడ సముద్రతీర ప్రాంతంలో కోతకు గురవుతున్న ప్రాంతాన్ని పవన్ కల్యాణ్ పరిశీలిస్తారు.మధ్యాహ్నం పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు పిఠాపురంలో సాయంత్రం 4గంటలకు వారాహి బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొంటారు.బహిరంగ సభ అనంతరం అక్కడి నుంచి విజయవాడ బయలుదేరి వెళ్తారు.



ఆదివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీ 'మన్ కి బాత్' కార్యక్రమాన్ని వింటున్న కేంద్రమంత్రి జెపి నడ్డా, బిజెపి ఎంపి బన్సూరి స్వరాజ్ తదితరులు

# శంషాబాద్ విమానాశ్రయ కస్టమ్స్ అధికారులపై సిబిఐ కేసు

## విదేశీ కరెన్సీ అక్రమ మార్పిడి గోల్‌మాల్

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** ప్రపంచంలోని అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా పేరుగాంచిన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమాలను నిరోధించేందుకు వున్న కస్టమ్స్ అధికారుల గోల్‌మాల్ వ్యవహారాలపై సిబిఐ కేసు నమోదు చేసింది. గత మార్చి నెల 16వ తేదీన అక్రమంగా విదేశీ కరెన్సీని ఇక్కడి కస్టమ్స్ అధికారులు కొందరు నేరగాళ్ల నుంచి జప్తు చేయగా వీటిలో కొంతమేర అధికారులు కాజేసినట్లు సిబిఐ విచారణలో తేలింది.
విమానాశ్రయంలోని సిటీ సైడ్ అరై వల్ ఏరియాలో నలుగురు వ్యక్తులు విదేశీ కరెన్సీ, స్వదేశీ కరెన్సీని అక్రమంగా కలిగివు న్నందుకు అరెస్టు చేయడం తెలిసిందే. మొదట కస్టమ్స్ విభాగంలో ఆఫీస్ బాయ్ గా పనిచేస్తున్న ఓం ప్రకాష్ దత్తా, సంజయ్ పాల్ అనే ఇద్దరు పలు దేశాలకు చెందిన కరెన్సీని మార్పిడి చేస్తుండగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం విదితమే. పట్టుబడ్డ విదేశీ కరెన్సీలో యూఎస్‌డి, సౌదీ రియాల్స్, దిర్హామ్, ఒమన్ రియాల్స్, సింగపూర్ డాలర్, కువైత్ దినార్‌లు వున్నాయి.
ఇదే సమయంలో పాతబస్తీలోని బహదూర్ పురాకు చెందిన గులాం అలీ, అతని కుమారుడు సాజిద్‌లు నాలుగు లక్షల నాలుగు వేల రూపాయల భారత కరెన్సీని తీసుకువెళుతుండగా పట్టుబడ్డారు. కాగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది విదేశీ, స్వదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకుని కస్టమ్స్ అధికారులకు అప్పగించారు.

# ఉపేంద్ర ద్వివేది

విధులునిర్వహించారు. పాఠశాలస్థాయిలో ఉత్తమ క్రీడాకారుడిగా ఇండియన్ మిలిటరీ అకాడమీ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో రాణించారు. ఫిజికల్ ట్రైనింగ్ కోర్సులో బంగారుపతకం అందుకున్నారు. కాశ్మీర్‌లోయలో, రాజస్థాన్ ఎడారుల్లో ఉగ్రవాద వ్యతిరేకకార్యకలాపాలలో బెటాలియన్‌కు నాయకత్వం వహించారు. ఈశాన్య ప్రాంతంలో కమాండ్ నియామకాలు చేపట్టారు. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు తగ్గించే వ్యూహాలు అమలుచేసారు. భారత సైన్యం అత్యాధునిక ఆయుధాలతో ఆధునీకరించేందుకు కృషిచేసారు. సైన్స్ గ్రాడ్యుయేట్ అయిన సునీతా ద్వివేదిని ఆయన వివాహంచేసుకున్నారు. సునీతా ద్వివేది భోపాల్‌లోని దివ్యాంగ చిన్నారులకోసం ఆరుషి అనే సంస్థను స్థాపించారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు.
కాగా పదవీవిరమణచేసిన ఆర్మీచీఫ్ ఝనరల్ మనోజ్‌పాండే కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ నుంచి ఆర్మీచీఫ్ అయిన మొదటి అధికారి. ఆయన నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. జనరల్‌పాండే 1982 డిసెంబరులో కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్‌లో నియమితుడయ్యాడు.
జమ్ముకాశ్మీర్‌లోని లైన్ ఆఫ్ కంట్రోల్ వెంట పల్లన్‌వాలా సెక్టార్‌లో ఆపరేషన్‌పరాక్రమ్ సమయంలో ఆయన ఇంజనీర్ రెజిమెంట్‌కు నేతృత్వం వహించారు.

# కాఫీ..భేష్

**టీ20 టీమ్‌కు అభినందనలు**

భారత్ టీ20 టీమ్ 17 ఏళ్ల తరువాత ప్రపంచ కప్‌ను గెలుచుకోవడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.2007లో టీ20 కప్‌ను ఎటువంటి అంచనాలు లేకుండా పోటీలో దిగి,అజేయంగా ఫైనల్స్ దక్షిణాఫ్రికాపై విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. రోహిత్ శర్మ కెప్టెన్‌గా టీమ్‌ను విజయం దిశగా నడిపించారన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు టీ-20 టీమ్‌ను అభినందించారు.ఇది దేశంమంతటికి గర్వకారణమన్నారు.క్రికెట్‌తో సహా అన్ని క్రీడలు,ఆటగాళ్ళకు అండగా నిలుస్తామన్నారు.

# నోటిఫికేషన్?

నోటిఫికేషన్ 6100 ఉపాధ్యాయ టీచరు పోస్టులు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది.తాజాగా కూటమి ప్రభుత్వం 16,347 పోస్టులతో మెగా డిఎస్సీని ప్రకటించింది. ఫిబ్రవరి,మార్చి నెలల్లో నిర్వహించిన టెట్‌లో అర్హత సాధించని వారు.ఈ టెట్ ప్రకటన తరువాత బిఇడి, డిఇడి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నందున మెగా డిఎస్సీతో పాటు టెట్ కుడా ప్రభుత్వం నిర్ణయించింది.టెట్, మెగా డిఎస్సీకి ఒకే సారి కొంచెం తేదీల మార్పుతో దరఖాస్తులు స్వీకరించనున్నారు.మొదట టెట్ నిర్వహిస్తారు.తరువాత డిఎస్సీకి సన్నద్ధమయ్యేందుకు 30 రోజులు సమయం ఇవ్వాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. అనంతరం డిఎస్సీ పరీక్ష ఉంటుంది. జూలై1 మెగా డిఎస్సీ,టెట్‌కు ప్రకటనలు ఇచ్చేందుకు అధికారులు రంగం సిద్ధం చేసారు.గత డిఎస్సీకి దరఖాస్తు చేసుకున్న వారు రుసుములు చెల్లించాల్సిన అవసరం లేనప్పటికి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.ఇక సోమవారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.

# నేడు విడుదల

చేసిన హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చుని వివరించారు.రాష్ట్రంలో ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6వరకు గత ప్రభుత్వం టెట్ నిర్వహించగా 2.35లక్షల మంది హాజరైతే, వారిలో 1,37,903 మంది అర్హత సాధించారు. ప్రభుత్వం గత ప్రభుత్వం జారీచేసిన డీఎస్సీని రద్దు చేసింది.కొత్తగా 16,347 టీచర్ పోస్టులతో మెగా డిఎస్సీప్రకటించిన నేపథ్యంలో తాజా బిఇడి,డీఎడ్ పాసైన అభ్యర్థులతో పాటు ఇటీవల టెట్‌లో ఫెయిలైన వారికి అవకాశం కల్పిస్తూ కొత్తగా టెట్ నిర్వహించాలని నిర్ణయించారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:30/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 965422
2nd Prize Rs.7000/- 26120
3rd Prize Rs.3500/-
01630 08044 26013 44528 45501
51034 51460 63937 88763 94836
4th Prize Rs.200/-
0320 1404 1490 3299 4847 5229 6526
7763 7952 9961
5th Prize Rs.100/-
0563 0727 2998 3986 4311 4878 7295
7829 7830 8506
6th Prize Rs.50/-
0020 1246 3080 4864 5735 7519 9065
0105 1325 3120 4901 5747 7549 9102
0148 1533 3489 4936 5803 7705 9139
0209 1581 3551 5010 5858 7727 9219
0313 1594 3554 5019 5932 7816 9247
0346 1752 3675 5031 6127 7974 9545
0447 1784 3743 5139 6244 8079 9568
0499 1970 3882 5445 6506 8133 9612
0525 2074 3947 5465 7009 8402 9706
0560 2112 4262 5488 7098 8432 9837
0944 2139 4263 5503 7158 8434
1108 2310 4302 5541 7234 8666
1146 2336 4352 5558 7366 8738
1154 2464 4830 5563 7400 8986
1187 2610 4831 5575 7420 9031

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 215314
2nd Prize Rs.7000/- 68668
3rd Prize Rs.3500/-
16239 21028 22784 27801 28131
59033 73346 73579 78708 99991
4th Prize Rs.200/-
0091 0863 2661 3313 3979 4051 4808
5960 6872 8832
5th Prize Rs.100/-
0674 1747 3706 5240 5381 8500 8949
9492 9624 9760
6th Prize Rs.50/-
0279 2347 3870 4920 6085 7585 9287
0320 2465 3927 5007 6113 7871 9289
0621 2507 4128 5110 6270 7910 9297
0700 2605 4201 5337 6302 8079 9362
0740 2675 4309 5366 6387 8143 9363
0783 2683 4355 5371 6533 8303 9453
0940 2706 4452 5442 6550 8658 9579
1203 2766 4471 5519 6558 8786 9630
1614 3056 4489 5712 6635 8811 9769
1907 3058 4497 5807 6846 8921 9858
1968 3198 4624 5832 6900 9038
1975 3375 4664 5839 6946 9081
1994 3402 4669 5846 7197 9169
2058 3763 4722 5974 7425 9201
2188 3865 4738 6007 7428 9277

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:30/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 481599
2nd Prize Rs.7000/- 25455
3rd Prize Rs.3500/-
01131 06149 20957 58962 60697
74493 76711 79025 83057 92321
4th Prize Rs.200/-
0201 0438 2326 2445 2723 3588 3732
4023 5790 8942
5th Prize Rs.100/-
1043 2142 2800 2929 3268 3915 6028
6678 6932 9233
6th Prize Rs.50/-
0053 1238 2518 3807 5687 7581 8878
0055 1242 2588 3853 5731 7660 8906
0061 1275 2812 3993 5763 7953 8937
0273 1287 2825 4092 6118 7977 9069
0304 1311 2882 4116 6328 7994 9226
0306 1428 2930 4131 6437 8127 9231
0500 1538 3014 4167 6640 8187 9320
0564 1575 3200 4256 6702 8242 9402
0580 1775 3287 4289 6800 8286 9508
0609 1882 3303 4312 6851 8331 9908
0777 2044 3477 4708 6900 8411
0839 2094 3564 4888 7061 8695
0873 2139 3605 5032 7396 8725
0893 2340 3651 5447 7469 8766
1166 2371 3704 5496 7564 8796

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 761650
2nd Prize Rs.7000/- 05452
3rd Prize Rs.3500/-
09486 18806 31157 40980 49494
72155 86504 88417 91081 93336
4th Prize Rs.200/-
0776 1380 1938 2844 5934 6060 6349
6373 7596 8306
5th Prize Rs.100/-
1376 1618 2561 3291 5548 8113 8180
8434 8467 9225
6th Prize Rs.50/-
0046 1742 3307 4419 6259 7637 8861
0080 1748 3380 4581 6299 7768 8954
0182 1815 3648 4739 6379 7777 8962
0464 1823 3684 4843 6387 7828 9036
0600 1922 3743 4897 6576 7920 9040
0768 1963 3808 5062 6632 8002 9205
0824 1969 3862 5445 6822 8222 9228
1108 2001 3871 5462 6884 8227 9518
1170 2021 3890 5464 6933 8405 9553
1191 2048 4062 5519 6938 8408 9733
1198 2297 4177 5576 7033 8450
1253 2457 4213 5705 7094 8461
1540 2684 4288 5744 7341 8615
1562 2910 4331 5849 7448 8680
1666 3058 4385 6088 7612 8696

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:30/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 131147
2nd Prize Rs.7000/- 03101
3rd Prize Rs.3500/-
31056 33048 47560 47679 67497
71428 73170 76415 93251 94152
4th Prize Rs.200/-
0281 3355 3506 4368 5498 5802 6091
6576 8634 8655
5th Prize Rs.100/-
1152 1162 2769 5763 5936 6652 8846
8888 9235 9306
6th Prize Rs.50/-
0016 1385 2842 4340 5693 7399 8897
0053 1429 2854 4412 5808 7507 8941
0107 1441 2878 4534 6193 7569 8994
0120 1486 3238 4566 6210 7596 9356
0381 1616 3380 4752 6222 7707 9377
0501 1806 3425 4812 6477 7741 9600
0541 1846 3569 4933 6587 7983 9617
0581 2072 3657 5053 6605 8076 9743
0713 2145 3794 5149 6619 8135 9752
0770 2293 3864 5153 6713 8406 9975
0816 2370 3867 5352 6865 8589
0835 2507 3955 5408 7017 8728
0902 2528 4018 5410 7147 8765
1189 2649 4116 5524 7225 8766
1269 2714 4337 5562 7275 8814

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 647742
2nd Prize Rs.7000/- 20742
3rd Prize Rs.3500/-
06664 12467 15545 40778 65315
66539 72830 82129 92927 97791
4th Prize Rs.200/-
0307 1817 2083 5214 5409 6514 6963
7445 7929 9681
5th Prize Rs.100/-
0857 2791 2866 4308 5455 5459 6577
8323 8953 9252
6th Prize Rs.50/-
0359 1935 3453 5172 6544 7795 9357
0614 1965 3547 5203 6886 7796 9438
0674 2175 3566 5338 6903 8173 9476
0846 2359 3650 5444 6969 8250 9590
1031 2488 3758 5561 6997 8383 9654
1119 2599 3811 5569 7075 8417 9706
1139 2616 4055 5630 7129 8580 9784
1338 2699 4072 5719 7201 8595 9889
1448 2722 4083 6034 7277 8728 9976
1473 2731 4217 6065 7338 9158 9989
1554 2924 4496 6069 7522 9170
1625 2938 4509 6241 7544 9186
1754 3091 4625 6269 7663 9268
1861 3329 4749 6475 7759 9270
1889 3363 4855 6509 7794 9297

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:30/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 529755
2nd Prize Rs.7000/- 11399
3rd Prize Rs.3500/-
06687 09546 20141 21283 21689
39563 49843 75288 80546 97002
4th Prize Rs.200/-
0121 0244 1524 1945 5304 5641 7064
8708 9245 9405
5th Prize Rs.100/-
1943 2196 5055 5136 5661 6630 6885
6917 7071 8892
6th Prize Rs.50/-
0083 0876 2837 5070 6324 7968 9229
0129 0916 2844 5208 6525 8016 9247
0140 0924 2974 5237 6619 8081 9469
0172 0995 3471 5261 6708 8330 9483
0275 1057 3537 5263 6857 8594 9486
0336 1081 3566 5394 6882 8789 9570
0353 1105 3610 5478 6908 8801 9571
0408 1234 3839 5548 7003 8851 9590
0554 1381 4003 5554 7334 8877 9744
0581 1447 4351 5739 7370 8978 9781
0687 1604 4448 5952 7373 9020
0748 1835 4702 5974 7386 9102
0750 2209 4908 5984 7415 9116
0761 2453 5038 6121 7733 9203
0830 2470 5046 6266 7915 9228

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 893248
2nd Prize Rs.7000/- 75081
3rd Prize Rs.3500/-
01992 18100 33288 44757 63999
75307 85944 87682 90630 96180
4th Prize Rs.200/-
1480 2875 4978 5174 5699 6049 6495
6754 8360 9883
5th Prize Rs.100/-
1263 2692 2788 4431 4884 4900 5303
5327 6099 7959
6th Prize Rs.50/-
0009 1462 3106 4396 5763 7914 9588
0155 1504 3153 4408 5912 8018 9621
0204 1610 3366 4465 6164 8201 9678
0290 1620 3630 4485 6250 8328 9687
0355 1974 3700 4658 6268 8420 9741
0484 2305 3711 4855 6371 8722 9752
0566 2407 3910 4958 6406 8770 9777
0647 2569 3914 4970 6480 8835 9782
0727 2596 3966 5152 6537 9036 9823
0998 2614 4033 5315 6540 9275 9845
1020 2838 4129 5422 6749 9364
1059 2867 4141 5531 7082 9375
1089 2914 4214 5551 7596 9444
1124 2988 4300 5707 7624 9481
1132 3041 4356 5756 7686 9547

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:30/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 624897
2nd Prize Rs.7000/- 54815
3rd Prize Rs.3500/-
21223 39780 41261 49018 49238
61483 69353 72339 93807 98609
4th Prize Rs.200/-
3715 5217 5943 6298 6637 7043 8262
8381 8386 8416
5th Prize Rs.100/-
0139 0155 0393 1510 2359 3306 5467
5979 9728 9913
6th Prize Rs.50/-
0006 1845 3201 4279 6296 7620 9239
0116 1965 3433 4490 6300 7693 9309
0211 2121 3475 4557 6622 7708 9349
0212 2178 3505 4623 6691 7907 9418
0333 2180 3514 4754 6827 8086 9616
0517 2203 3594 4862 6906 8323 9631
0687 2226 3730 5427 7010 8373 9670
0782 2255 3854 5524 7018 8478 9678
1137 2277 3990 5623 7079 8570 9743
1166 2348 4035 5625 7285 8608 9945
1282 2387 4086 5641 7299 8653
1473 2428 4103 5696 7308 8691
1509 2660 4139 5751 7450 8922
1723 3116 4208 6019 7480 9156
1735 3187 4211 6268 7598 9191

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 948423
2nd Prize Rs.7000/- 65362
3rd Prize Rs.3500/-
10845 15375 21370 29181 34930
46599 48915 50446 71531 84605
4th Prize Rs.200/-
1571 1987 2472 2862 3153 3495 3726
5940 6417 9687
5th Prize Rs.100/-
0770 0801 4092 4178 4728 5525 5634
6852 7447 7558
6th Prize Rs.50/-
0066 1648 3472 4091 6354 7688 8955
0117 1665 3504 4210 6572 7743 9007
0242 1692 3525 4347 6729 7861 9038
0294 1986 3616 4552 6735 7948 9047
0431 2128 3682 4972 6766 8022 9536
0684 2254 3720 5223 6868 8077 9597
0776 2326 3758 5254 6899 8260 9696
0945 2438 3820 5366 6961 8443 9798
1029 2724 3821 5419 7055 8476 9850
1038 2732 3896 5432 7188 8534 9909
1164 3201 3955 5460 7418 8538
1262 3216 3961 5558 7530 8611
1278 3297 4008 5885 7532 8640
1445 3329 4027 5929 7589 8686
1514 3393 4087 6300 7596 8841

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:30/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 672805
2nd Prize Rs.7000/- 94220
3rd Prize Rs.3500/-
15697 26114 26631 37178 37748
48672 59263 61263 72272 83341
4th Prize Rs.200/-
0637 0893 1357 1953 2533 3248 4760
6172 7719 8288
5th Prize Rs.100/-
0276 0612 1792 3007 5965 6283 6960
6977 8754 9785
6th Prize Rs.50/-
0022 1701 2666 4597 5416 7271 8918
0220 1828 2769 4787 5586 7395 8986
0407 1878 2829 4796 5696 7739 9064
0544 1902 3066 4825 5940 7801 9077
0680 1979 3099 4828 6041 7834 9153
0785 2125 3408 4849 6242 7971 9166
0827 2135 3538 4937 6280 7991 9292
0892 2165 3652 5005 6332 8048 9752
0974 2242 3697 5053 6406 8183 9825
1222 2269 3767 5130 6850 8231 9951
1226 2368 3794 5282 6873 8313
1498 2369 3828 5349 6981 8400
1563 2421 4030 5376 6997 8638
1627 2534 4470 5385 7108 8787
1675 2549 4535 5404 7198 8838

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 371338
2nd Prize Rs.7000/- 82437
3rd Prize Rs.3500/-
14640 25258 36265 36795 47680
58564 69535 71371 82599 93790
4th Prize Rs.200/-
0879 1562 2156 2362 3322 3595 4374
4445 4698 5074
5th Prize Rs.100/-
0517 0713 0759 3383 4038 6814 7012
7045 7198 9331
6th Prize Rs.50/-
0047 1782 3293 4686 5867 7095 9014
0155 1995 3386 4754 5913 7103 9114
0243 2040 3698 4945 5920 7507 9379
0309 2088 3708 5064 5947 7599 9462
0619 2169 3827 5078 6161 7713 9506
0789 2274 3857 5093 6320 7935 9528
0793 2317 3959 5195 6359 8006 9534
0802 2406 3998 5321 6601 8134 9751
1007 2412 4076 5394 6620 8165 9791
1014 2444 4105 5513 6702 8211 9905
1039 2563 4177 5594 6746 8425
1239 2616 4229 5605 6748 8592
1439 2739 4263 5655 6774 8623
1558 2775 4323 5747 6912 8842
1700 3173 4639 5807 6928 8864

# రాజధాని పనుల్లో వేగం

లంటూ ప్రకటన చేయటంతో అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థలు, పలు బ్యాంకింగ్ సంస్థలతో పాటు అనేక సంస్థలు వాటి నిర్మాణా ప్రారంభాలను వాయిదా వేసుకున్నాయి. దీంతో ఏఒక్క కేంద్ర, రాష్ట్ర సంస్థతో పాటు ఇతర ఏ సంస్థలు కూడా వాటి నిర్మాణాలను 2019 నుండి 2024 మధ్య కాలంలో రాజధాని అమరావతిలో ప్రారంభించలేదని అధికారులు తెలిపారు. మరల 2024లో ఎన్నికలు రావటం సిఎంగా చంద్రబాబు రావటంతో రాజధాని నిర్మాణ పనులలో వేగం పుంజుకుంది. దీనికి ప్రధాన కారణం రాజధాని అమరావతిలో నెల కొల్పే సంస్థలకు ప్రత్యేక సదుపాయాలతో పాటు మౌలిక వసతులు కల్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం ఉందని అనేక సంస్థలకు లేఖలు రాయడం జరిగింది. దీంతో రాజధానిలో సంస్థలు నెలకొల్పటానికి అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థలు ముందుకు వస్తున్నాయని అధికారులు తెలుపుతున్నారు. అందులో భాగంగా కేంద్ర నిధులతో రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మాణ పనుల్లో వేగం పుంచుకుంది. ఆర్‌బిఐ, సిబిఐ, ఎఫ్‌సిఐ, టుల్‌డిజైన్ లాంటి అనేక సంస్థలు వాటి నిర్మాణాలను ప్రారంభించటానికి ముందుకు వస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. 2019లో ఎన్నికల రావడం ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావటం మూడు రాజధానులంటూ ఏ ఒక్క రాజధానిని నిర్మించలేదు, అభివృద్ధి చేయలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అలాగే రాజధాని అమరావతికి కూడ కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని, దీంతో రాజధాని ప్రాంతంలోని ప్రజలు, రాజధానికి పనుల కోసం వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు, సమస్యలు ఏదుర్కొన్నారని, దీనికి ప్రధాన కారణం గత ప్రభుత్వ పాలకులేనని ప్రజలు విమర్శిస్తున్నారు. అయితే ఇప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. రానున్న ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని, రాజధాని అమరావతిని కూడా అభివృద్ధి చెస్తారని రాజధాని కోసం భూముల్చిన రైతులతో పాటు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నేటినుంచి అమలు

పరిధితో సంబంధం లేకుండా ఏపోలీస్‌స్టేషన్‌లో అయినా ఫిర్యాదుచేయవచ్చు. బాధితులతోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ కాపీలను ఉచితంగా పొందే వీలుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు ఛార్జిషీట్, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14రోజుల్లోగా పొందవచ్చన్నారు. అరెస్టుసందర్భాల్లో బాధితుడు తమ సన్నిహితులు బంధువులకు ఆ పరిస్థితిని తెలియజేసే హక్కు ఉంటుంది. తద్వారా తక్షణ సాయం పొందేందుకు వీలుకలుగుతుంది. అరెస్టుకు సంబంధించినవివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌తోపాటు జిల్లా హెడ్‌క్వార్టర్లలో బహిరంగ ప్రదర్శనచేస్తారు. తద్వారా అరెస్టుసమాచారం బాధితుల కుటుంబీకులు స్నేహితులు తేలికగా తెలుసుకునే వీలుంటుంది. కేసు దర్యాప్తును పటిష్టంగా నిర్వహించేందుకు గాను తీవ్రమైన నేరాల్లో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా ఘటనా స్థలాన్ని పరిశీలించాల్సి ఉంటుంది. దీనితోపాటు సాక్ష్యాలను తారుమారుచేయడాన్ని నిరోధించేందుకు నేరంజరిగినప్రాంతంలో ఆధారాలను సేకరించే క్రమాన్ని తప్పనిసరిగా విడియో చిత్రించాలి. చిన్నారులు మహిళలపై జరిగే నేరాల్లో సాధ్యమైనంత త్వరగా దర్యాప్తుచేయాలని కొత్తచట్టాలు పేర్కొంటున్నాయి. పిల్లలు,మహిళలపై నేరాల్లో బాధితులకు చికిత్స లేదా పూర్తి వైద్యం ఉచితంగా అందించాల్సి ఉంటుంది. ఆపద సమయంలో వారి ఆరోగ్యసంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు త్వరగా కోలుకోవాలనేది చట్టం ఉద్దేశ్యం. ఆన్‌లైన్‌లోనే సమన్లు జారీచేయడం, తద్వారా పేపర్‌వర్క్‌ను తగ్గించి అన్ని భాగస్వామ్య పక్షాలమధ్య సమాచారం అందించేలా ఈచట్టాన్ని రూపొందించారు. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి స్టేట్‌మెంట్‌ను మహిళా మేజిస్ట్రేట్‌ముందు నమోదుచేయాల్సి ఉంటుంది. వారులేనిపక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్‌ముందు హాజరుపరిచాలి. కేసు విచారణలో అనవసర జాప్యం నివారించడానికి కోర్టులు గరిష్టంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరుచేస్తాయి. సాక్షుల భద్రతను వారి సహకారం దృష్టిలో ఉంచుకుని సాక్షుల పరిరక్షణ పథకం అన్ని రాష్ట్రాలు విధిగా అమలుచేయాలి. అత్యాచారంనేరాల్లో కేసులబాధితురాలి వాంగూనమలాన్ని ఆడియో,విడియో ద్వారా పోలీసులు వాంగ్మూలం నమోదుచేయాలి. మహిళలు దివ్యాంగులు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులతోపాటు 15 ఏళ్లలోపు పిల్లలు 60 ఏళ్లకంటే ఎక్కువ వయసున్న వారు పోలీస్‌స్టేషన్‌కువెళ్లడంనుంచి మినహాయింపు ఉంటుంది. వారు నివాసం ఉన్నచోటే పోలీసుల సాయం పొందవచ్చు. స్వల్పనేరాలకు సంబంధించి నేరస్తులకు సమాజసేవచేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. తమ తప్పిదాలు తెలుసుకోవడంతోపాటు సామాజికబాధ్యతను పెంపొందించేవిధంగా వీటిని రూపొందించారు. న్యాయవ్యవస్థపై విశ్వాసం పెంచడంతోపాటు వేగంగా కేసుల పరిష్కారం అందించే లక్ష్యంతో ఆనాటి ఐపిసి,సిఆర్‌పిసి, ఐఇఎ చట్టాలస్థానంలో భారతీయ న్యాయసంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష్య అధినియమ్ 2023 పేరుతో మూడు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.

## వారం - వర్జ్యం

తేది : 01-07-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
దశమి ఉ.10.26,
అశ్వని ఉ.6.25, భరణి తె.5.27
వర్జ్యం మ.3.38-5.10
దు.మ.12.45-1.38, 2) మ.3.23-4.16
శుభసమయం : ఉ.9.00-9.40,
2) 5.30-6.20
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

**వృషభం :** కొత్త వ్యక్తులు పరి చయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయం అందిస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. మిత్రుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**సింహం :** సంతానం నాకు నూతన ఉద్యోగ లాభం పొందుతారు. యత్న కార్యసిద్ధి.

**కన్య :** బంధువులలో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. శ్రమ పెరుగుతుంది.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు.

**వృశ్చికం:** పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**ధనుస్సు:** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మకరం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలుగుతాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**కుంభం :** పాత బాకీలు వసూలవుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**మీనం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ముఖ్యమైన నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
1-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 152 పేజీలు: 12 వెల: 6.50

పూరీ జగన్నాథుని రథయాత్రకు 315 రైళ్లు 5లో

అధికార లాంఛనాలతో డిఎస్ అంత్యక్రియలు 4లో

## అమ్మ పేరుతో ఓ మొక్క నాటండి



### 'మన్ కి బాత్'లో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

### తల్లిని గుర్తుచేసుకొని ప్రధాని భావోద్వేగం

**న్యూఢిల్లీ, జూన్ 30:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా ఆదివారం 111వ ఎపిసోడ్‌లో పలు అంశాలపై మాట్లాడారు. అయితే చివరి 110 ఎపిసోడ్ ఫిబ్రవరిలో ప్రసారం కాగా.. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గత కొన్ని నెలలుగా ఈ కార్యక్రమం నిలిచిపోయింది. తర్వాత ఇన్ని రోజులకు తాజాగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ఈ మన్ కీ బాత్ కార్యక్రమంలో మోడీ పాల్గొన్నారు. ఈ క్రమంలోనే గతంలో మరణించిన తన తల్లి హీరాబెన్‌ను గుర్తుచేసుకున్న ప్రధాని ఎమోషనల్ అయ్యారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన ఈ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ కొత్త ప్రచారాన్ని చేపట్టారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'ప్లాంట్ ఫర్ మదర్' పేరుతో కొత్త ప్రచారం చేపడుతున్నట్లు చెప్పారు. >>2

# ఇంటింటికి పెన్షన్ల పంపిణీ

### • రాష్ట్ర వ్యాప్తంగా నేడు ఆరంభం • 65,18,496 మందికి రూ. 4,408 కోట్లు పంపిణీ • పెనుమాకలో లబ్ధిదారులకు స్వయంగా పింఛను అందజేయనున్న సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జూలై1వ తేదిన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీని ఎలాంటి పొరపాట్లుకు ఆస్కారం లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఆదివారం సీఎంవో కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో జూలై1వ తేదిన 65లక్షల18వేల496 మంది వివిధ ఫించన్‌దారులకు గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింట ఫించన్ల పంపిణీకి సంబంధించి రూ.4వేల 399.89 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.ఫించన్ల పంపిణీ ఇతర విభాగాల సిబ్బంది సేవలను కుడా వినియోగించుకునేలా జిల్లా ఎంపిడివో,మున్సిపల్ కమీషనర్లుకు తగు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు.ఈ ప్రభుత్వం మొదటి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం కాబట్టి ఫించన్ల పంపిణీలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లుకు లేదా నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా సక్రమంగా పంపిణీ చేయాలన్నారు.

జూలై1వ తేదిన అన్ని గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో ఉదయం 6గంటలకు మొదటి ఫించన్ పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు.ఫించన్ సొమ్ముతో పాటు తాను ప్రజలకు రాసిన లేఖను లబ్ధిదారులకు అందించాలన్నారు.జూలై1వ తేదిన నూరుశాతం ఫించన్ల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసుకుని 95శాతానికిపైగా ఫించన్ల పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు.ఫించన్ల పంపిణి ప్రక్రియను జిల్లా కలెక్టర్లు గంట,గంటకు పర్యవేక్షించాలని ఆదేశించారు.గత ఏప్రిల్,మే,జూన్ మాసాలకు ఆయా కేటగిరిల్లో ఫించన్‌దారులకు పెంచిన ఫించన్ మొత్తం బకాయిలను కూడా కలిపి జూలై నెలకు సంబంధించిన రూ.4వేలు అందిస్తామన్నారు.ఈ విధంగా పెన్షన్‌దారులకు జూలై1వ తేదిన రూ.7వేలు అందుతాయన్నారు. ఆగస్టు1 నుంచి నెలకు రూ.4వేలు అందుతాయన్నారు.ఫింఛను పంపిణీకి సంబంధించి ఎన్టీఆర్ భరోసా ఫించన్ పథకం నూతన యాప్‌ను పంపడం జరిగింద న్నారు. దానిని అందరు ఫించన్ పంపిణీ >>2

# సమస్యలకు తక్షణ పరిష్కారం!

### ప్రజావాణిలో స్వయంగా అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్

### నేటి నుండి మూడు రోజులు పిఠాపురం ప్రాంతంలో పర్యటన



ప్రజలనుంచి అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కార దిశలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నిమగ్నమై పనిచేస్తున్నారు. ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత పవన్ కల్యాణ్ విజయవాడలోని తమ క్యాంపు కార్యాలయంలోను,మంగళగిరి కేంద్ర కార్యాలయంలో ప్రజావాణి పేరట ప్రజలనుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నారు.వాటిలో అత్యవసర అంశాలపై ఆయన వెంటనే స్వయంగా రంగంలోకి దిగి అప్పటికి పరిష్కారం చేస్తున్నారు.ప్రజా సమస్యల పరిష్కార దిశలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమస్యలతో ప్రజలు పోటెత్తడంతో స్వయంగా రంగంలోకి దిగారు. జనసేన పార్టీ కార్యాలయానికి వినతులు తీసుకొని వచ్చిన బాధితులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి వారి నుంచి వినతులు స్వీకరించారు. పరిష్కారానికి తగు హామీలను ఇచ్చారు. ఒక వైపు తనకు సంబంధించిన శాఖలమై సమీక్షలతో బిజీబిజీగా ఉంటూనే..మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఒక వైపు తనకు సంబంధించిన శాఖలమై సమీక్షలతో బిజీబిజీగా ఉంటూనే.. మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాధాన్యత ఇస్తున్నారు.విజయవాడ,మంగళగిరిలోని ఆయన కార్యాలయాల్లో వినతులను అధికారులు,తన వ్యక్తిగత సిబ్బంది ద్వారా స్వీకరణ కొనసాగించారు.ప్రభుత్వం విడుదల చేసిన మోగా డీఎస్సీ నుంచి 1143 ఉపాధ్యాయ పోస్టులను మినహాయించాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది. కోరారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ విధానంలో తాము బోధనలో ఉన్నామని తెలిపారు. 2022 పీఆర్సీ ప్రకారం వేతనాలు వచ్చేలా చూడాలని ఔట్ నర్సింగ్ ఉపాధ్యాయ వ్యవస్థకు కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ అని పేరు మార్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీలోనే డ్రాయింగ్ క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయుల నియామకం కూడా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నిరుద్యోగ ఉపాధ్యాయుల సంఘం కోరింది.


గ్రామీణాభివృద్ధికి మనం ప్రాధాన్యతను ఇస్తున్నామంటే, ఎక్కడెక్కడ ఏ అవసరత ఉందో ముందుగానే మనకు కచ్చితమైన సమాచారం ఉండాలన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి లేదనేమాట రాకూడదన్నారు.ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ఉపాధిహామీ పథకంతో అనుసంధానం చేయాలన్నారు. పనిదినాల హెచ్చింపు, గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా సవాల్‌గా స్వీకరించి పరిష్కరించాలన్నారు.ఉపాధి హామీ నిధుల సద్వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారస్తానని పవన్ వెల్లడించారు.జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు మంచినీరు అందించేందుకు కృషిచేస్తానన్నారు. గ్రీన్‌ఎనర్జీని ఉపయోగించుకునేలా పరిశ్ర >>2



## కొత్త ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ,జూన్ 30:** భారత ఆర్మీస్టాఫ్ చీఫ్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 2022 మేలో జనరల్ మనోజ్ పాండే ఆర్మీచీఫ్‌గా బాధ్యతలుచేపట్టగా ఆయన ఇటీవలే రిటైర్ అయ్యారు. ద్వివేది ఇదివరకూ ఆర్మీ స్టాఫ్‌చీఫ్‌గా పనిచేసారు. పరమవిశిష్ట, అతివిశిష్ట సేవా పతకాలు మూడు జనరల్ ఆఫీసర్‌కమాండింగ్ ఇన్‌ఛార్జ్ కమెండేషన్ కార్డులు ఆయనను వరించాయి. ద్వివేది మధ్య ప్రదేశ్ నివాసి. ఆయన రేవా సైనిక్‌స్కూలులో చదువుకున్నారు. 1981 జనవరిలో నేషనల్ డిఫెన్స్ అకాడమీలోచేరారు. 1984 డిసెంబరులో జమ్ముకాశ్మీర్ రైఫిల్స్ 18వ బెటాలియన్‌లో నియమితులయ్యారు. తర్వాత కాశ్మీర్‌లోయలో కమాండర్‌గా >>2

## కొత్త నేరచట్టాలు నేటినుంచి అమలు





### జీరో ఎఫ్ఐఆర్ అమలుకు ప్రాధాన్యం

### ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదులు, ఎలక్ట్రానిక్ వ్యవస్థలోనే సమన్లు

### నేరం జరిగిన ప్రాంతం విడియో చిత్రీకరణ

### ఆధునిక టెక్నాలజీ ఆధారిత మార్పులతో కొత్త చట్టాలు

**న్యూఢిల్లీ,జూన్ 30:** సామ్రాజ్యవాదుల కాలంనాటి బూజుపట్టిన చట్టాలస్థానంలో కొత్తచట్టాలను తెస్తామని చెపుతున్న నరేంద్రమోడీప్రభుత్వం వాడుకలో ఉన్న పలు చట్టాలకు సవరణలు, మార్పులుచేర్పులు చేసిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగానే సాక్ష్యం చట్టం, సిఆర్‌పిసి, ఐపిసి చట్టాలకు పదునుపెట్టి అనేక సవరణలు తెచ్చింది. ఉభయసభల్లో వాటినిఆమోదింపచేసుకున్న ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రపతి కూడా ఆమోద ముద్రవేయడంతో చట్టరూపంలోకి వచ్చాయి. బ్రిటిష్ వలసపాలననాటి చట్టాల స్థానంలో ఇటీవల కొత్తగా తీసుకొచ్చిన ఈ నేర న్యాయచట్టాలు జులై ఒకటినుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తున్నాయి. జీరో ఎఫ్ఐఆర్, ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదు ఎలక్ట్రానిక్ రూపంలోనే సమన్లు, దారుణమైన నేరాలకు సంబంధించి నేరం జరిగినప్రదేశాన్ని తప్పనిసరిగా విడియో చిత్రీకరించడం వంటివి కీలక అంశాలు ఇందులో ఉండనున్నాయి.

ఈ కొత్త చట్టాలప్రకారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లనవసరంలేకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేసే వీలు కలుగుతుంది. దీనివల్ల తేలికగా వేగంగా సమస్యను తెలియజేయడంతోపాటు పోలీసుల స్పందనను సులభతరంచేస్తుంది. ఏదైనా ఘటనకు సంబంధించిన సమాచారం ఏ పోలీస్‌స్టేషన్‌కైనా ఆన్‌లైన్‌లో చేరవేయవచ్చు. జీరో ఎఫ్ఐఆర్ ప్రకారం ఏ వ్యక్తి అయినా పోలీస్ స్టేషన్ >>2



2016లో ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహాన్ అరకు కాఫీ సేవిస్తున్న దృశ్యం(ఫైల్)

# అరకు కాఫీ..భేష్

### ప్రధానికి నచ్చిన ఈ కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి తెస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి లభించే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రధాని నరేంద్రమోడీని ఈ కాఫీ ఆకట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు.ప్రధాని నరేంద్రమోడీ మరో సారి అరకు కాఫీ ఆస్వాదించేందుకు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు.గిరిజనులు పండించే అరకు గొప్పతనం గుర్తు చేసుకుంటూ ప్రధాని నరేంద్రమోడీ సామాజిక మాధ్యమం ఎక్స్(ట్విటరు) పోస్టు పెట్టారు.2016లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి విశాఖలో అరకు కాఫీ రుచి చూసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు.మోడీ ట్వీట్‌పై స్పందించిన చంద్రబాబు అరకు కాఫీని గిరిజన సోదరీమణులు ప్రేమ,భక్తితో పండిస్తారని పేర్కొన్నారు. ఇది గిరిజన సాధికారత, ఆవిష్కరణలు సమ్మేళాని సూచిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అపరమితమైన సామర్థ్యానికి ప్రతిబింబమని స్పష్టం చేసారు.దీన్ని గుర్తించి మేడ్ ఇన్ ఆంధ్ర ఉత్పత్తిని ఆమోదించి నందుకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు.

సిఎం చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో అరకు కాఫీకి అంతర్జాతీయ బ్రాండ్ కల్పించే దిశలో చర్యలు చేపట్టారు.ఇటీవల ఎన్నికల ప్రచార సందర్భంలో అరకు కాఫీకి అత్యంత గుర్తింపు లభించే దిశలో చర్యలు తీసుకుంటామన్నారు, ఈ దశలో ఎప్పుడో 8 ఏళ్లనాటి అంశాన్ని గుర్తించుకుని మోడీ అరకు కాఫీపై ట్వీట్ చేయడం పట్ల చంద్రబాబు ఎంతో ఉత్సాహన్ని,ఆనందాన్ని వ్యక్తం చేసారు. >>2

# రాజధాని పనుల్లో వేగం



### భూములిచ్చిన రైతుల్లో ఆనందం

### సంస్థలు నెలకొల్పాలంటూ ఆహ్వానాలు

### రాజధానిలో మౌలిక వసతులు, నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

**సచివాలయం. జూన్ 30, ప్రభాతవార్త:** రాజధాని అమరావతి పనుల్లో వేగం పుంజుకోవటంతో రాజధాని కోసం భూములిచ్చిన రైతుల్లో ఆనందంతో పాటు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారంచేసిన రోజునుండే రాజధాని అమరావతిలో వెలుగులు మొదలైయ్యాయి. 2014 నుండి 2019 వరకు సీఎంగా ఉన్న చంద్రబాబు రాజధాని నిర్మాణంలో భాగంగా అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థల నిర్మాణాల కోసం భూ కేటాయింపులు చేశారు. అయితే వాటిలో కొన్ని సంస్థలు అప్పుడే పనులు ప్రారంభించగా మరి కొన్ని సంస్థలు నిర్మాణాలను ప్రారంభించటానికి ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు. 2014 నుండి 2019 వరకు సిఎంగా ఉన్న చంద్రబాబు రాజధాని నిర్మాణం కోసం రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, జడ్జీల క్వార్టర్ నిర్మాణాలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రులు, ఐఎఎస్, ఐపిఎస్, ఉద్యోగుల క్వార్టర్ నిర్మాణాలతో పాటు అనేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణాలను ప్రారంభించారు.

ఈ నిర్మాణాలు దాదాపు 70 నుండి 80 శాతంకు పైగా 2019 లోపే పూర్తయిన్నట్లు అధికారులు తెలిపారు. వీటితో పాటు అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థలు, జాతీయ బ్యాంకులకు, విద్యా సంస్థలకు కూడా భూకేటాయింపులు చేశారు. అలాగే విజయవాడ నుండి రాజధానికి, గుంటూరు నుండి రాజధానికి రావటానికి కావల్సిన పెద్దపెద్ద నాలుగు లైన్ల రహదారుల నిర్మాణాలు కూడా ప్రారంభించారు. అలాగే రాజధానిలో ఒక సంస్థ నుండి మరొక సంస్థకు వెళ్లే అనుబంధ రోడ్ల నిర్మాణాలు కూడా ప్రారంభించారు. అయితే వీటిలో రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు వంటి కొన్ని సంస్థల నిర్మాణాలతో పాటు మరి కొన్ని సంస్థల కార్యాలయాలు పూర్తి కావటంతో వాటి కార్యకలాపాలు 2019కి ముందు నుంచే కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. 2019లో ఎన్నికల రావటం సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకిరావటం, మూడు రాజధాను >>2

# నేడు మెగా డిఎస్సీ నోటిఫికేషన్?

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సీఎం జగన్ ప్రభుత్వం ఇచ్చిన డిఎస్సీ ప్రకటన రద్దయింది.ఆ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అధికారంలోకి రావడంతోనే చంద్రబాబు ప్రభుత్వం మెగా డిఎస్సీతో పాటు ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)ను నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించిన వెంటనే మెగా డిఎస్సీ నిర్ణయంపై చంద్రబాబు తొలి సంతకం చేసారు.ఇందుకు మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది.ఈ క్రమంలో జూలై1న మెగా డిఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తోంది. దీంతో గత ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్ రద్దు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం ఇచ్చిన డిఎస్సీ >>2

## టెట్ నోటిఫికేషన్ నేడు విడుదల

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఎపీటెట్ 2024) విడుదలకు రంగం సిద్ధమైంది. జూలై1న టెట్ నోటిషికేషన్ విడుదల చేసి, 2వతేది నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. నోటిఫికేషన్, ఇన్ఫర్మేషన్ బులెటిన్, షెడ్యూల్, సిలబస్‌తో పాటు ఆన్‌లైన్‌లో జరిగే ఈ పరీక్షపై అభ్యర్థులకు తగిన సూచనలు, విధి, విధానాలను ఎడ్యూకేషన్ ఆఫీషియల్స్ ఖరారు చేసారు.

ఈ సమాచారాన్ని జూలై2 నుంచి సంబంధిత వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు సమాచారం కోసంకమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు >>2

## సిఎం అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రా



**విజయవాడ, జూన్30, ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రాను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. ప్రస్తుతం కార్తికేయ మిశ్రా కేంద్రం ఆర్థిక శాఖలో డైరెక్టర్‌గా ఉన్నారు. దీంతో ఆయన్ను ఎపి సర్వీసుకు పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖరాసారు. లేఖపై డిపిఒటి స్పందించింది.కార్తికేయ మిశ్రాను ఎపి క్యాడర్‌కు పంపుతూ నిర్ణయం తీసుకుంది.గత ప్రభుత్వంలో సిఎంఒలో పనిచేసిన ఉన్నత అధికార యంత్రాం గాన్ని కూటమి ప్రభుత్వం బదిలీ చేయడం,జీఏడీకి అప్పగించడం చేసింది.ఆయా స్థానాల్లో నూతన అధికారులను నియమిస్తుంది.



ఆదివారం సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని

# పెనాల్టీకాదు..శిక్ష

## కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలు అమ్మేవారిపై కొరడా

### విజిలెన్స్‌తోపాటు శాఖాపరంగానూ చర్యలు

### ఫిర్యాదులకు ప్రత్యేక టోల్‌ఫ్రీ సెంటర్

### గుంటూరు జిల్లా కలెక్టర్, విజిలెన్స్ ఎస్పీకి కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని ఆదేశం

**అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతుల బలహీనతలే ఆధారంగా చేసుకుని ధరలు పెంచేస్తున్నారని, విత్తనాల శాంపిల్స్ పరీక్షలు సకాలంలో జరగటం లేదని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, పురుగుమందులు అమ్మేవారిపై కఠిన చర్యలు అమలు చేయాలన్నారు. రైతు సంబంధిత సమస్యలకు ప్రత్యేక టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ సంబంధిత సమస్యలు, రైతుల ఇక్కట్లు తదితర అంశాలపై కలెక్టరేట్‌లో ఆదివారం కేంద్ర మంత్రి పెమ్మసాని వీడియో సమావేశంలో జిల్లాల సమీక్ష చేశారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో రైతాంగం నేడు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన సమీక్ష నిర్వహించారు. నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, పురుగుమందుల కారణంగా రైతులు ఆరుగాలం కష్టపడ్డ పంటను కోల్పోతున్నారని చెప్పారు. ఆ రైతుల కష్టాన్ని దోచుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి పెమ్మసాని ఈసందర్భంగా అధికారులను ఆదేశాలు జారీ చేశారు.

**డిస్‌ప్లే బోర్డుల జాడ ఏదీ?:** విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే షాపుల ముందు ధరకు సంబంధించిన పట్టికల బోర్డు ఎందుకు ఉంచటం లేదని మంత్రి నాదెండ్ల ప్రశ్నించారు. ప్రతి షాపులో ఎంత స్టాకున్నారు? ఎంత స్టాక్ నిల్వ ఉంది.. ఏ స్థాయిలో అమ్మకాలు జరిగాయి? అన్న వివరాలు కూడా ఆ డిస్‌ప్లే బోర్డులో నమోదు చేయాలనానరు. కానీ అలా జరగటం లేదన్నారు.



## ఉప ముఖ్యమంత్రి పవన్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

### జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 30, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లాలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మూడు రోజుల పర్యటన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఉప్పాడ తీర ప్రాంతంలో కోతకు గురవుతున్న ప్రదేశాలను సందర్శించారు. సూరాడపేట గ్రామంలో ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగి తెల్సుకున్నారు. అదేవిధంగా గొల్లప్రోలు హైవే వద్దన ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, సభా ప్రాంగాన్ని పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెల్సుకున్నారు. పిఠాపురం శాసన సభ్యులుగా ఎన్నికైన కొణిదెల పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో జరుగుతున్న తొలి పర్యటన నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. సభా వేదిక వద్ద ఎటువంటి తోపులాటలు జరగకుండా సజావుగా జరిగేందుకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీఆర్వో పి.వి. కె.శ్రీరమణి, రోడ్లు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (క్రాంతి), జిల్లా మత్స్యశాఖ అధికారి కరుణాకర్, కాకినాడ ఆర్డీఓ కిషోర్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిటిడిలో పంతం నెగ్గించుకోని ధర్మారెడ్డి!

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రరక్షణ శాఖలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌కేడర్ చెందిన ఐడిఇఎస్ అధికారి ఏవి ధర్మారెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఇఒగా పదవీవిరమణ సమయంలో తన పంతం నెగ్గించుకోలేకపోయారు. ఆయన తన పూర్తిస్థాయి పదవీకాలం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పాదాలచెంత నిర్వహించాలని ఆశించినా అది చివరకు కొన్ని కారణాలతో నెరవేరలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారడం, ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు రావడంతో టిటిడి ఇఒగా కొనసాగిన ధర్మారెడ్డిని జూన్ 10వతేదీ నుండి వారంరోజులపాటు సెలవుపై వెళ్ళేందుకు అనుమతించారు. ఆ తరువాత ఆయన సెలవును పొడిగించుకుని తన మకాం తిరుమలలోగాక హైదరాబాద్‌లోనే ఉన్నట్లు తెలిసింది. సాధారణంగా టిటిడి ఇఒ పోస్టుకు ఎంతో అనుభవం, సీనియర్ హోదా ఐఎఎస్ అధికారులను నియమించడం ప్రభుత్వం నిబంధనలు, అయితే గతంలో 2004లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో



కేంద్ర రక్షణశాఖ నుండి ధర్మారెడ్డిని తిరుమలకు ప్రత్యేక అధికారిగా పోస్టింగ్ ఇచ్చారు. ఆయన అప్పట్లో మూడు సంవత్సరాలుపాటు ప్రత్యేక అధికారి పాలనలో విధులు నిర్వహించినా ఆ సమయంలో టిటిడి డాలర్ల కుంభకోణం వెలుగుచూడటంతో ధర్మారెడ్డిని తప్పించారు. మళ్ళీ ఆయన టిటిడికి రావాలని ప్రయత్నాలు ఫలించలేదు. ఆ తరువాత తిరిగి 2019లో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కావడంతో ఆయన ఏకంగా ఏరికోరి ధర్మారెడ్డిని

### పదవీ విరమణ సమయంలో కొండకు రాలేకపోయిన వైనం

కేంద్ర సర్వీసుల నుండి మళ్ళీ రాష్ట్రానికి తెప్పించుకున్నారు. ఏకంగా టిటిడిలో తన ప్రాబల్యం పెంచుకునేలా అదనపు ఇఒ పేరుతో కొత్తపోస్టును సృష్టింపజేసి ఆ పోస్టులో ధర్మారెడ్డి నియమితులయ్యారు. రెండేళ్ళు ఇదే పదవిలో కొనసాగిన ఆయన టిటిడిలో తను చెప్పిందే వేదంగా,చేసిందే శాసనంగా పాలన సాగించారనేది ఉద్యోగుల్లో చర్చ. అయితే వైసిపి ప్రభుత్వంలో, జగన్ కుటుంబానికి మరింత సన్నిహితంగా మారారు. అప్పట్లో ఈ విషయాలపై ప్రతిపక్షాలు పెద్ద దుమారంరేపాయి. అయినా ఇఒగా బేఖాతర్ చేశారు. 2022లో టిటిడిఇఒ పోస్టులో ధర్మారెడ్డిని ఎఫ్ఎసిగా నియమించారు. గత రెండేళ్ళుగా ఆయన ఇఒగా కొనసాగుతూ వచ్చారు. ఆయన కొంతవరకు భక్తులకు సంతృప్తికర దర్శనమ్ అమలుచేయాలని భావించినా తన సన్నిహితులు, అనుచరులకు పెద్ద అందలం వేశారని ఆరోపణలు లేకపోలేదు. ఏకంగా దళారీ వ్యవస్థను నిర్మూలించే ప్రయత్నంలో కొంతవరకు దళారులను తిరుమలకొండ క్రిందకు దింపేసినా ఆయన వద్ద పనిచేసే వారిలో ఒకరిద్దరు తమ ఇష్టారాజ్యంగా వ్యాపారం చేసుకున్నారనేది బలమైన ఆరోపణలు. గత ఏడాది ఆగస్టులో టిటిడిలో ఆయన డిప్యూటేషన్ పదవీకాలం ముగిసినా ముఖ్యమంత్రి జగన్ ద్వారా మళ్ళీ కేంద్ర హోంశాఖ నుండి కొనసాగింపు తెచ్చుకున్నారు. తన చివరి సర్వీసు దేవుని పాదాలచెంత ముగించాలని తపన పడినా అది సాధ్యం కాలేకపోయింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ధర్మారెడ్డి గత ఇరవైరెండు రోజులుగా తిరుమలకు దూరంగానే ఉండటం కొసమెరుపు. చివరకు ఆయన శనివారమే పదవీవిరమణ చేయాల్సి ఉండగా ఆదివారం కూడా తిరుమలకు రాలేదు. ఇప్పటికే టిటిడి ఇఒగా జె.శ్యామలరావును రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నియమించి టిటిడిలో పాలన ప్రక్షాళన దిశగా పనిచేయిస్తున్న విషయం విదితమే.



ఆదివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ప్రసంగిస్తున్న డా కొండారెడ్డి నరహరి వరప్రసాద్

# అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి

### సిఎం చంద్రబాబుకు సచివాలయ ఉద్యోగుల వినతి

**విజయవాడ, జూన్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సచివాలయ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగుల సంఘం కోరింది. ఆదివారం గ్రామ వార్డు సచివాలయ ఉద్యో గుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎస్‌సి, ఎస్‌టి కమీషనర్ మాజీ సభ్యులు డా కొండారెడ్డి నరహరి వరప్రసాద్ పాల్గొనగా, సభాధ్యక్షుడుగా పాల్గొన్న గునిపే రాజేష్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో 423 జిఒ జారీ చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిం దన్నారు. విఆర్‌వో గ్రేడ్ 2 లకు పదోన్నతినిచ్చి గ్రేడ్ 1 విఆర్‌ఓలుగా జీవో ఇచ్చినా అమలు చేయలేదన్నారు. యూనిఫాం ఏర్పాటు చేసి ప్రభుత్వఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు వేరువేరని భావన కల్పించింది. విధి నిర్వహణలో మరణించిన ఎనర్జీ అసిస్టెంట్లు కుటుంబాలకు న్యాయం చేయలేదన్నారు. వారికు టుంబీకులను మహిళా సంరక్షణ కార్యదర్శిగా విధుల్లోకి తీసుకున్నారని, వీరిని పోలీస్ డిపార్ట్ మెంట్లో విలీనం చేస్తున్నామనిచెప్పారు కానీ వీరిలో చాలామంది వయసురీత్యా హోం డిపార్ట్‌మెంట్లో చేయలేమని వేడుకున్నప్పటికి ఇచ్చిన విధులు నిర్వహించాల్సిందేనని గత ప్రభుత్వం చెప్పిందన్నారు. పెన్షన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా విజయవంతం చేయాలని సచివాలయ ఉద్యోగులను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ అజయ్ కుమార్ కోరారు. తమ అపరిష్కృత సమస్యలన్నింటిని నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిష్కరిస్తారనే ఆశాభావంతో వున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

# కుప్పం రెస్కోలో పేరుకున్న బకాయిలు 150కోట్లు

### ప్రభుత్వశాఖల నుంచే 100 కోట్లు

### వినియోగదారులు..రైతులు ఇతర బకాయిలు 50 కోట్లు!

### వన్‌టైమ్ సెటిల్మెంట్ విధానంతో అంతో..ఇంతో వసూళ్లు వచ్చే ఛాన్స్

**కుప్పం, జూన్ 30 ప్రభాతవార్త:** కుప్పం ప్రాంత రైతులు, ప్రజలకు విద్యుత్ సేవలు అందిస్తున్న కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రెస్కో) పరిధిలో మొండిబకాయిలుపేరుకు పోయాయి.సంస్థ పరిధిలో మొత్తం పేరుకుపోయిన బకాయిలు దాదాపు 150.5కోట్ల రూపాయల మేర ఉంది. ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల నుంచే దాదాపు 100 కోట్ల దాకా విద్యుత్ బకాయిలు రెస్కోకు రావాల్సి ఉంది. అదేవిధంగా వినియోగదారులు, రైతులు, దేవాలయాలు, మసీదులు ఇతరత్రా వాటి బకాయిలు దాదాపు యాభై కోట్ల దాకా ఉందని సమాచారం. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీల వీధి దీపాలు, నీటి ట్యాంకులు, నీటి సరఫరా తదితరాలకు సంబంధించి గత కొన్నేళ్లుగా బకాయిలు పేరుకుపోయాయి.2022లో అప్పటి ప్రభుత్వం పంచాయతీలకు మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులలో విద్యుత్ బకాయిలు చెల్లించాలని పేర్కొంది. అప్పట్లో అంతో ఇంతో ఆదాయం వచ్చిన పంచాయతీలు కొంతమేర విద్యుత్ బకాయిలు చెల్లించాయని సమాచారం. తదనంతరం మరలా రెండేళ్లుగా పంచాయతీల్లో బకాయిలు చెల్లించలేని పరిస్థితి కొనసాగుతూ వస్తోంది. పంచాయతీల నిధులు దారి మళ్లడంతో పంచాయతీలు అప్పులపాలయ్యాయని సర్పంచులే ఆవేదన వ్యక్తం చేశారు. 2022లోనే ఒక్క కుప్పం మండలంలోని పంచాయతీలనుంచే రెస్కోకు 14 కోట్ల మేర బకాయిలు ఉండేవి. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో బకాయిల మొత్తం అంచెలంచెలుగా పేరుకుపోయింది. ఇక రెస్కో పరిధిలో సుమారు 34వేలమంది రైతులు విద్యుత్ సర్వీసులు కలిగి ఉన్నారు. వీటితో పాటు డొమెస్టిక్ సర్వీసులు, పరిశ్రమలకు సర్వీసులు ఉన్నాయి. వీరి ద్వారా సైతం కుప్పం రెస్కోకు దాదాపు 50 కోట్ల మేర బకాయిలు వసూలు కావాల్సి ఉంది. ఇలా రెస్కో సంస్థకు 150 కోట్ల ఆదాయం రావాల్సి ఉన్న నేపథ్యంలో సంస్థకు రావాల్సిన బకాయిలపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే కొంత పరిస్థితులు మెరుగుపడే అవకాశం ఉంది.

**వన్‌టైంసెటిల్మెంట్ విధానంతో వసూళ్లు అయ్యే అవకాశం :** కుప్పం రెస్కో పరిధిలో పేరుకుపోయిన బకాయిలు దాదాపు 150 కోట్ల మేర ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బకాయిలు, మొండిబకాయిల వసూళ్లకు సంబంధించి 'వన్‌టైం సెటిల్మెంట్' విధానం అమలు చేస్తే సంస్థకు రావాల్సిన అప్పులు అంతో ఇంతో వసూలయ్యే అవకాశాలు ఉన్నాయి. వన్‌టైం సెటిల్మెంట్ విధానంలో ఒక్కో దశలో ఉన్న అప్పులకు 'రాయితీ' సౌకర్యం కల్పిస్తే అటు వినియోగదారులు, ఇటు కొన్ని ప్రభుత్వ శాఖలు సైతం బకాయిలు చెల్లించే అవకాశాలు ఉంటాయి.

వెయ్యిరూపాయలు అంతకుపైబడి ఉన్న బకాయిలకు ఒక్కో దశలో ఒక్కో రాయితీ ఇస్తే మొండిబకాయిలు కొంత వసూలు కావడంతో పాటు సంస్థ ఆర్థికకష్టాలనుంచి కొంత కోలుకునే అవకాశం ఉంటుంది. మరి ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

## జిఎంసిలో ఉద్యోగుల విరమణ సత్కారం

**అమరావతి, జూన్ 30, ప్రభావార్త ప్రతినిధి:** నగర పాలక సంస్థ నందుసుదీర్ఘకాలం పాటు వివిధ హోదాల్లో ఉత్తమ సేవలు అందించి, పదవీ విరమణ అయిన ఉద్యోగులను విజయవాడ మునిసిపల్ కార్పిరేషన్ మినిస్టీరియల్ స్టాఫ్ అండ్ ఆల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధనయంలో పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని అసోసియేషన్ హాలులో జరిపారు. ముఖ్యఅతి థులుగా నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమి షనర్-2, మేనేజర్ బి.శ్రీనివాసరావు, అసోసి యేషన్ లీగల్ అడ్వయిజర్ రమణరెడ్డిలతో పాటుగా అసోసియేషన్ అధ్యక్షుడు దార రాంబాబు, సెక్రటరీ చలం తదితరుల పాల్గొని సేవలు గుర్తుచేశారు. కాగా నేడు పదవీ విరమణ పొందిన వారిలో చైన్‌మెన్ రామారావు, పగిడమ్మ, టైం స్కేల్ ఎస్.యం.ఆర్‌లను అతిథులుగా శాలువా కప్పి సత్కరించారు.

## పిఆర్సీ వ్యవహారంలో ఉద్యోగుల పక్షాన డి.శ్రీనివాస్ మద్దతు

### ఎన్నటికీ మర్చిపోలేను: టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు

**అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి, ఉమ్మడి ఎపి రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ మరణం పట్ల సంతాపం తెలియజేస్తున్నామని టిడిపి ఎమ్మెల్సీ,మాజీ ఎపి ఎన్జీఓస్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.అశోక్ బాబు పేర్కొన్నారు. డి. శ్రీనివాస్‌ఉద్యోగుల పక్షపాతి అని పేర్కొన్నారు. 2010 అక్టోబర్‌లో తాను ఎపి ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్షునిగా ఉన్నపుడు 9వ పిఆర్సీ వ్యవహారంలో ఉద్యోగుల పక్షాన నిలబబి డి.శ్రీనివాస్ మద్దతు తెలపటం ఎన్నటికీ మర్చిపోలేనని తెలిపారు. నాటి రోశయ్య ప్రభుత్వం 38శాతం ఫిట్మెంట్ ప్రతిపాదించగా, ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా 39 శాతం ఇవ్వాలని డి.శ్రీనివాస్ ఉద్యోగుల తరపున గట్టిగా వాదించారని అన్నారు. నాడు డి. శ్రీనివాస్ రోశయ్యతో మాట్లాడుతూ, నేనే గాని, ముఖ్యమంత్రి పదవిలో ఉంటే ఒక్క శాతం కోసం ఉద్యోగులు ప్రభుత్వాన్ని ఈ విధంగా బ్రతిమాలుకునే చేసేవాడినే కాదని ఆయన రోశయ్యతో చెప్పారని అన్నారు. దీంతో రోశయ్య నువ్వే ఈ కుర్చీలోన కూర్చొని ఆ 29 శాతం ఫిట్మెంట్ నువ్వే వారికి ఇవ్వు అని వ్యంగ్యంగా మాట్లాడారని అన్నారు.

# థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ: ఇలాంటివి నేనెప్పుడూ చూడలేదు

### ఓ పార్టీ కార్యాలయంలోకి మరో పార్టీ వాళ్లు వెళ్లడం సమంజసం కాదు

### విసిల వ్యవస్థపై ఆరోపణలు సరికాదు

### మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయనగరం, జూన్ 30 ప్రభాతవార్త ప్రతినిధి :** నాది థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ నా రాజకీయ చరిత్రలో ప్రజాప్రతినిధగా ఉన్నవాళ్లు రాజకీయ పార్టీల కార్యాలయాలంలోకి వెళ్ళడం, అక్రమ నిర్మాణం అని పరిశీలించి నిర్ధారించడం సరికాదు ఈ మాటలు అన్నది ఈ సుద్దులు చెప్పిందే ఎవరో కాదు. ఇంకెవరో కాదు సాక్షాత్తూ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అశోక్‌గజపతిరాజు చాలా సీనియర్ నాయకులని కొనియాడారు. అలాంటి ఆయనే ఎప్పుడూ ఇతర పార్టీ కార్యాలయాల్లోకి అడుగు పెట్టలేదని పొగిడారన్నారు. అలాగే తాము కూడా వ్యవహరించాం మంటూ ఆత్మ స్తుతి చేసుకొచ్చారు. ప్రభుత్వం తమదేనని అధికారం ఉందని ఏది పడితే అదే చేకూడదని బొత్స సూక్తి ముక్తావళి వల్లించారు. వైసీపీ కార్యాలయాల నిర్మాణం అక్రమమైతే విచారణ చేయించే చర్యలు తీసుకోవచ్చు గాని ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి వందల మందిని వెంటబెట్టుకుని కార్యాలయాలను పరిశీలించే సంప్రదాయం మంచిది కాదని ఇటువంటిది మానుకోవాలని వాఖ్యానించారు. ఈ మధ్య కాలంలో రెండు మూడు ఘటనలు బాధ కలిగించాయన్నారు. అధికారంలోకి వచ్చిన టీడీపీ నాయకులు అత్యుత్సహంతో పార్టీ కార్యాలయాలను పరిశీలించడం వైస్ చాన్సలర్లపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. వైసీపీ కార్యాలయాలకు కొన్ని అనుమతు లేవని దీనిపై వారం రోజు ల్లోగా సమాధానం ఇవ్వాలని నోటీసులు ఇచ్చారని బొత్స చెప్పుకొచ్చారు. వారం రోజుల్లో దానికి సమాధానం చెప్పిన తరువాత దానిపై అధికారులు నిర్ణయం తీసుకోవాలి గానీ, ఈలోపే ఎమ్మెల్యేలు, ఇతరులు వైసిపి కార్యాలయం చూసేందుకు వెళ్ళడం సరికాదన్నారు. వైస్ చాన్సలర్ల వ్యవస్థపై విమర్శలు తగదని విచారణ చేయించి చర్యలు తీసుకోవచ్చని సూచించారు. తాము ఇప్పటికీ మూడు రాజధానులకే కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

# 6 నుండి ఆషాఢం సారె సమర్పణలు

### 19 నుండి శాకంబరి ఉత్సవాలు

### 6 నుండి వారాహి నవరాత్రోత్సవాలు

### హైదరాబాద్ పాతబస్తీ బోనాలజాతరలో అమ్మవారికి దుర్గమ్మ పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, జూన్ 30, ప్రభాతవార్త :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో జూలై 6 నుండి ఆగస్టు 4 వ తేదీవరకు ఆషాఢమాసం సందర్భంగా ఆషాఢమాస పూజలు నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆషాఢ మాసం సారె సమర్పించే కార్యక్రమాన్ని పలువురు భక్తులు, భక్తబృందాలు పాల్గొంటారన్నారు. దుర్గమ్మకు ఏటా నిర్వహించే శాకంబరి ఉత్సవాలను జూలై 19 నుండి 21 వరకు నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. 19వ తేదీ ఉదయం విఘ్నేశ్వర పూజతో శాకంబరి ఉత్సవాలుప్రారంభించి, 21న పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు. దుర్గమ్మకు గత 15 ఏళ్ళుగా బోనాలుసమర్పిస్తున్న భాగ్యనగర్




ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఇఓ కెఎస్ రామారావు

మహంకాళి దేవాలయం వారు ఈ సంవత్సరం జూలై 14వ తేదీన బోనాలు సమర్పిస్తారని ఇఓ తెలిపారు. హైదరాబాద్‌లోని పాతబస్తీలో నెలవైయున్న అమ్మవారికి బోనాల సందర్భంగా జరిగే జాతర ఉత్సవాల్లో పట్టువస్త్రాలను సమర్పిస్తున్నామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పిస్తామన్నారు. దుర్గమ్మ ఆలయంలో జూన్ 6 నుండి 15 వరకు నవరాత్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ అమ్మవారికి వారాహి మంత్రములు, బృహద్ వారాహి, లఘు వారాహి, స్వప్న వారాహి, ధూమ్ర వారాహి, కిరాత వారాహి మరియు చండీ పారాయణలు, రుద్రపారాయణ, మంత్ర హోమములు, ఉదయం, సాయంత్రం మండపపూజలు, మంత్రపుష్పములు, నివేదనలు నిర్వహిస్తామన్నారు. 15న జరిగే పూర్ణాహుతితో కార్యక్రమం ముగిస్తామన్నారు.

**దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లాశ్రీనివాస్:** దుర్గమ్మను ఆదివారం ఎమ్మెల్యే పల్లాశ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మదర్శనం ఏర్పాటుచేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**భక్తులకు మ్యాంగోజ్యూస్ పంపిణీ:** దుర్గమ్మను దర్శించుకున్న భక్తులకు ఆదివారం మ్యాంగోజ్యూస్‌ను ఇఓ కెఎస్ రామారావు పంపిణీ చేశారు. విజయకృష్ణ ఆగ్రోఫుడ్ ప్రాసెసింగ్ ప్రై.లి.కు చెందిన ఆర్ లలితకుమారి ఈ మామిడి రసాన్ని భక్తులకు ఉచితంగా అందించారు.



ఆదివారం వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన అంత్యక్రియలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు విహెచ్ తదితరులతోపాటు బిజెపి ఎంపి ఈటల రాజేందర్

# డిఎస్‌కు కన్నీటి వీడ్కోలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 30:** మాజీమంత్రి డి.శ్రీనివాస్ అంత్యక్రియలు ఆదివారం నిజామాబాద్ బైపాస్‌రోడ్డు సమీపంలోని ఫామ్‌హౌజ్‌లో జరిగాయి. ఆయన అంత్యక్రియలకు ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు నిజామాబాద్‌లోని ప్రగతినగర్ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు డిఎస్ నివాసం నుంచి ప్రారంభమైన అంతిమ యాత్ర, కంఠేశ్వర్, బైపాస్ రోడ్డుమీదుగా ఆయన వ్యవ సాయ క్షేత్రం వరకు సాగింది. అక్కడ అంత్యక్రియలకు అన్ని ఏర్పాట్లను ముందేచేసి ఉంచారు. ఈ అంతిమ యాత్రలో రాజకీయ పార్టీల నేతలు, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు. అంతకుముందు నిజామాబాద్‌లోని నివాసంలో శ్రీనివాస్ పార్థివ దేహానికి సిఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం డిఎస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పిసిసి చీఫ్‌గా, మంత్రిగా డిఎస్ సేవలు అందించారని తెలిపారు. పిసిసి అధ్యక్షుడుగా 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి డిఎస్ ఎంతో కృషి చేశారని తెలిపారు. 2009లోనూ డిఎస్ సారథ్యంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చిందన్నారు. విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకున్నారని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొంతకాలం పార్టీకి దూరమైనా పార్లమెంట్‌లో డిఎస్‌ను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించేవారని తెలిపారు. పదవులపై తనకు ఎప్పుడూ ఆశలేదని డిఎస్ అనేవారన్నారు. నిజామాబాద్ నుంచి బలహీన వర్గాల వారికి అవకాశం కల్పించిన డిఎస్సే అని కొనియాడారు. డిఎస్ చనిపోయినప్పుడు కాంగ్రెస్ జెండా తనపై కప్పాలని ఆయన కోరికను నెరవేర్చడానికే కాంగ్రెస్ జెండాను ఆయనపై కప్పామని తెలిపారు. ఇలా ఆయన చివరి కోరికను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే కాలనీలో ఆయన నివాసానికి పంపించి నెరవేర్చామన్నారు. కుటుంబ సభ్యులతో చర్చించి జ్ఞాపకార్థం ఏం చేయాలో డిఎస్‌ను గుర్తుపెట్టుకునే విధంగా నిర్ణయం తీసుకుంటామన్నారు.బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసంలో డిఎస్ శనివారం తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తెల్లవారుజామున తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయనను సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, రాజకీయ పార్టీ నాయకులు, అభిమానుల సందర్శనార్థం ఆయన పార్థివ దేహాన్ని నివాసంలో ఉంచారు. అనంతరం భౌతిక కాయాన్ని అంబులెన్స్‌లో నిజామాబాద్‌లోని నివాసానికి తరలించారు.

**SMFG IndiaCredit**
**SMFG INDIA CREDIT COMPANY LIMITED**
**(formerly Fullerton India Credit Company Limited)**
కార్పొరేట్ కార్యాలయం: 10వ అంతస్తు, కార్యాలయం నం.101, 102 & 103, 2 నార్త్ ఎవెన్యూ, మేకర్ మేక్సిటీ, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బంద్రా (E), ముంబై-400051.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8(1) క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (2002 యొక్క 54) క్రింద దిగువ సంతకందారుడు **SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)** దాని నమోదిత కార్యాలయం మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నం.307, న్యూ నం.165, PH రోడ్, మదురవోయల్, చెన్నై, తమిళనాడు-600095 మరియు కార్పొరేట్ కార్యాలయం, 10వ అంతస్తు, కార్యాలయం నం.101, 102 & 103, 2 నార్త్ ఎవెన్యూ, మేకర్ మేక్సిటీ, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బంద్రా (E), ముంబై 400051 వద్ద కలిగివున్నదాని అధీకృత అధికారి అయినందున సెక్షన్ 13(12) నిబంధన 3 క్రింద సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 19.04.2024న డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. రుణగ్రహీత(లు): **1) గంగా భవానీ ట్రేడర్స్ 2) కదారి సుబ్రహ్మణ్యం 3) కదారి రామలక్ష్మి 4) కదారి నాగేశ్వరరావు రుణ ఖాతా నం. 215220911037782,** నోటీస్‌లో పేర్కొనబడిన మొత్తం **రూ.22,96,095/- (రూపాయలు ఇరవై రెండు లక్షల తొంభై ఆరు వేల మరియు తొంభై ఐదు మాత్రమే)** సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తం తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీత(లు)కు పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.
రుణగ్రహీత(లు) బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యొక్క నిబంధనలు 2002 నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపవిభాగం (4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ క్రింద పేర్కొనబడిన ఆస్తిని ఈ **27వ రోజు జూన్ 2024** సంవత్సరంలో స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.
రుణగ్రహీతను ప్రత్యేకంగాను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరిపినా SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్) బకాయి మొత్తం **రూ.22,96,095/- (రూపాయలు ఇరవై రెండు లక్షల తొంభై ఆరు వేల మరియు తొంభై ఐదు మాత్రమే)** మరియు ఆపైన వడ్డీతో.
చట్టపు విభాగం 13 యొక్క ఉపవిభాగం (8) యొక్క ఏర్పాటు ప్రకారం రుణగ్రహీత తనఖాపెట్టబడిన ఆస్తి తిరిగి పొందే కాలానికి సంబంధించిన ఏర్పాటును రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి యొక్క యజమాని-శ్రీ కదారి నాగేశ్వరరావు S/O సుబ్బారావు**
AP తూర్పుగోదావరి జిల్లా, ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 243 చ.గజాల కొలతల OD విస్తీర్ణం, సర్వే నం.71/6, ఇ.నం.7-76 మొత్తం అదంతా. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ సిసి రోడ్, 48.6 అడుగులు, దక్షిణం: అగ్రహారపు రాఘవకు వెళ్లే సందు-41 అడుగులు, పడమర: గోపి కుమారి యొక్క ఇంటి స్థలం-49 అడుగులు, ఉత్తరం: తాటిపర్తి వెంకట రమణ ఇల్లు మరియు స్థలం-48.9 అడుగులు.

ప్రదేశం: ప్రత్తిపాడు (తూర్పుగోదావరి) తేదీ: 01.07.2024 సం/- అధీకృత అధికారి
SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)

# బెంగాల్‌లో జెసిబి న్యాయం!

## నడివీధిలో మహిళ, పురుషుడిని ఈడ్చికొట్టిన ఎమ్మెల్యే అనుచరుడు



**చోప్రా(బెంగాల్), జూన్ 30:** పశ్చిమబెంగాల్‌గ్రామీణప్రాంతంలో ఆటవికరాజ్యం ఇంకా నడుస్తోంది. తప్పులుచేసినా, దాడులు ఘర్షణలకు దిగినా ఎమ్మెల్యే అనుచరులు వచ్చేస్తారు. చట్టాలు పోలీసులు అవసరం లేదు. నడివీధిలోపెట్టి ఆటవికంగా తప్పులుచేసిన వారిని చితక బాదేస్తారు. ప్రస్తుతం ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని చోప్రాలో ఇదే జరిగింది. ఎమ్మెల్యే అనుచరుడిగా చెపుతున్న తాజేముల్ అనే నేత ఒకమహిళ, ఒక పురుషుడిని పట్టుకుని వచ్చి వీధిలో పడేసారు. ఆమహిళను రోడ్డుపై పడేసి సన్నగా ఉన్న జూకలాంటి కర్రలతో పదేపదే కొట్టాడు. ఆ తర్వాత ఆ యువకుడిపైకి వెళ్లి అతడిని కూడా కిందపడేసి పదేపదే కొట్టారు. ఆక్రమంలోనే ఒక మహిళ వచ్చి ఆతడిని అడ్డుకుని ఇక చాలు అని చెప్పడం మళ్లీ ఆ యువతిపైకి వెళ్లి కాలుతో తన్నడం, జుట్టుపట్టి ఈడ్చి కిందపడేసి మళ్లీ కొడుతున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఇదంతా చుట్టు మూగిన గుంపు ప్రజలు చూస్తున్నారే కానీ ఎవ్వరూ నిలువరించకపోవడం విచిత్రం. ఎక్కడికక్కడ తక్షణ న్యాయం అమలుపేరిట ఆటవిక న్యాయం అమలుచేస్తున్నారని బిజెపినేత అమిత్ మాలవీయ ఆరోపించారు. టిఎంసి ఆధ్వర్యంలోని బెంగాల్‌లో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో ఈ విడియో చెపుతోందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపి మహ్మద్ సలీమ్ మాట్లాడుతూ ఇది కంగారూ కోర్టు అని వెనువెంటనే విచారించడం శిక్షలు కూడా అమలయిపోతాయని ఈ తాజేముల్‌ను ఆప్రాంతంలో జెసిబి అని కూడా పిలుస్తారని పేర్కొన్నారు. అంటే బుల్‌డోజర్ న్యాయం అని అక్కడి ప్రజలు ఈతడిని విశ్వసిస్తారని సిపిఎం ఎంపి పేర్కొన్నారు.ఈ విడియో తీసిన వ్యక్తిని ఇంటినుంచి గెంటేసారని, ఇపుడు బెంగాల్‌లో నడుస్తున్న రాజ్యం ఇదేనని అన్నారు. తాజేముల్ స్థానిక వామపక్ష నేత హత్యకేసులో నిందితుడని ఎంపి అన్నారు. బెంగాల్‌లో తృణమూల్, బిజెపి రెండూ దొందూ దొందేనని బెంగాల్‌లో సువేందు మోడల్ నడుస్తోందన్నారు. హత్యలు భారీస్థాయిలో ఉన్నాయని, ఆటవిక న్యాయం నడుస్తోందని ఆయన విమర్శించారు.

# నీట్ లీకేజిపై పట్టుబడుతున్న ప్రతిపక్షాలు

## నేటి నుంచి మళ్లీ పార్లమెంటు సమావేశాలు



**న్యూఢిల్లీ,జూన్ 30:** పార్లమెంటు స్వల్పకాల సమావేశాలు సోమవారం నుంచి మళ్లీప్రారంభం అవుతున్నాయి.సభలో బలమైన ప్రతిపక్షం ఉండటం ఎన్డీయే సర్కారుకు తలనొప్పిగా మారనున్నది. నీట్‌పేపర్ లీకేజి, అగ్నిపథ్‌లో మార్పులు, నిరుద్యోగం తదితర అంశాలపై సభల్లో చర్చలు జరపాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. సభ ప్రారంభం కాగానే తొలుత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్ చర్చను ప్రారంభిస్తారు.తర్వాత మరో సభ్యురాలు బాన్సూరి స్వరాజ్ తీర్మానాన్ని బలపరుస్తారు. రాజ్యసభలో ఇదే అంశంపై చర్చకు 21 గంటలు కేటాయించారు. లోక్‌సభలో చర్చకు 16 గంటల సమయం కేటాయించగా మంగళవారం ప్రధాని మోడీ రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై ప్రసంగిస్తారు. ఇదిలా ఉంటే నీట్‌పేపర్ లీకేజిలపై పార్లమెంటు ఉభయసభల్లో చర్చ జరిగే అవకాశం ఉంది. మే 5న ఎన్టీయే నిర్వహించిన నీట్ యుజి పరీక్షకు దాదాపు 24 లక్షలమంది అభ్యర్థులు హాజరయ్యారు. ఫలితాలు జూన్4న ప్రకటించారు. అయితే ఈ పరీక్షల్లో 60కిపైగా అభ్యర్థులకు ఫస్ట్‌ర్యాంక్‌రావడంతో పేపర్ లీకేజి జరిగిందని అనుమానాలు వచ్చాయి. బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో పేపర్ లీకేజి జరిగినట్లు నిర్ధారణ అయింది. నీట్ అంశంపై ధన్యవాద తీర్మానంలో భాగంగా సభలో చర్చ జరగాల్సి ఉంది. నీట్‌పై చర్చకు ప్రతిపక్షాలు పిలుపునివ్వడంతో రాజ్యసభలో కూడా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే తోటి సభ్యులతో కలిసి వెల్ ఆఫ్ హౌస్‌లో నిరసన తెలిపారు. కాంగ్రెస్ ఎంపి ఫూలోదేవి నేతమ్ రాజ్యసభలో నినాదాలు చేస్తూ స్పృహ తప్పి పడిపోయారు.ఆమెనురామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించారు. ఈసారి ఇండియా కూటమి అభ్యర్థులు మెజార్టీ సంఖ్యలో సభలోకి వస్తుండటంతో ఈసారి ఉభయ సభల్లోను విస్తృత చర్చలకు తావిచ్చే అవకాశం ఉంది.



# నైజీరియాలో ఆత్మాహుతి దాడులు

**కనో, జూన్ 30:** నైజీరియాలో వరుస ఆత్మాహుతి దాడులు చోటుచేసుకుంటున్నాయి. మూడు చోట్ల జరిగిన ఈ దాడుల్లో 18 మంది మృతిచెందగా 19 మంది తీవ్రంగా గాయపడినట్లు అంతర్జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఈశాన్య నైజీరియాలోని గ్వోజా పట్టణంలో ఒక వివాహ వేడుకలో గుర్తు తెలియని మహిళ ఆత్మాహుతి దాడికి పాల్పడింది. అదే పట్టణంలో మరో మహిళ ఓ ఆసుపత్రిలో ఆత్మాహుతి దాడి చేసింది. వివాహ వేడుకలో మృతిచెందినవారి అంత్యక్రియల కార్యక్రమంలో మరో దాడిచోటు చేసుకుంది. ఈ మూడు ఆత్మాహుతి దాడుల్లో ఇప్పటివరకూ 18 మంది మృతిచెందగా 42 మంది గాయపడినట్లు బోర్నో రాష్ట్ర ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ అధికారులు తెలిపారు. మృతిచెందిన 18 మందిలో చిన్నారులు, మహిళలు, గర్భిణీలు కూడా ఉన్నట్లు తెలిపారు. 2014లో ఉత్తర బోర్నో ప్రాంతంలో ఉన్న గ్వోజా పట్టణాన్ని బోకోహరామ్ తీవ్రవాదులు స్వాధీనంచేసుకున్నారు. కెనడియన్ ఆర్మీసాయంతో నైజీరియన్ సైన్యం ఆపట్టణాన్ని తిరిగి 2015లో స్వాధీనంచేసుకుంది. అప్పటినుంచి ఆ పట్టణానికి సమీపంలోని కొండలనుంచి హరామ్ మిలిటెంట్లు దాడులకు తెగబడు తున్నారు. ఇప్పటివరకూ దాడుల్లో 40 వేల మంది చనిపోగా 20 లక్షలమంది వరకూ నిరాశ్రయులయ్యారు.



# అలనాటి క్లాస్‌మేట్స్ నేడు ఆర్మీ, నేవీ చీఫ్‌లు!

**న్యూఢిల్లీ,జూన్ 30:** బాల్య స్నేహితులిద్దరు దేశ రక్షణ దళాల అత్యున్నత కమాండర్లుగా మారారు. దేశంలోని ఆర్మీ, నేవీ అధిపతులే ఈ బాల్యస్నేహితులు. అడ్మిరల్ దినేష్ త్రిపాఠి భారత నౌకాదల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా లెఫ్టినెంట్‌జనరల్ ద్వివేది ఆర్మీచీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. దినేష్ త్రిపాఠి, ఉపేంద్ర ద్వివేది 1970లో మధ్యప్రదేశ్ రేవాలోని సైనిక్‌స్కూలులో కలిసి చదువుకున్నారు. నాటినుంచే వారిద్దరి మధ్య బలమైన స్నేహబంధం ఉంది. ప్రస్తుతం వారు వేరువేరు దళాలకు నాయకత్వం వహిస్తున్నప్పటికీ పరస్పరం సలహా సంప్రదింపులు జరుపుతుంటారు. రక్షణ మంత్రిత్వ శాఖ అధికారప్రతినిధి భరత్‌భూషణ్‌బాబు సోషల్‌మీడియాలో ఈ అంశంపోస్టు చేసారు. ఇద్దరుఅద్భుతమైన విద్యార్థులను మిలిటరీలో అత్యున్నత సేవలు అందించే అధికారులుగా తీర్చిదిద్దిన అరుదైన గౌరవం రేవాలోని సైనిక్ స్కూలుకు దక్కుతుందని అభినందించారు. 1964జులై 1న జన్మించిన లెఫ్టినెంట్ జనరల్ ద్వివేది 1984 డిసెంబరు 15న సైన్యంలో చేరారు. అనంతరం వివిధ కీలకపోస్టుల్లో పనిచేసారు. నార్తర్న్ ఆర్మీ కమాండర్‌గా సుదీర్ఘకాలం సేవలు అందించారు. రేవా సైనిక్ స్కూలులో వారిరోల్ నంబర్లు 931, 938 అని సంస్థ ప్రకటించింది.

# ఇరాన్ అధ్యక్ష ఎన్నికల్లో మిశ్రమ ఓటింగ్!


## ఏ ఒక్కరికీ రాని మెజార్టీ



**టెహ్రాన్,జూన్ 30:** ఇరాన్ అధ్యక్ష పదవికి జరిగిన పోలింగ్‌లోప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వలేదు. దేశచరిత్రలోనే అతితక్కువ ఓటింగ్ నమోదయిన క్రమంలో ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న సంస్కరణవాది మసూద్ పెజెష్కియాన్‌కు గానీ ఛాందసవాది సయీద్ జలీలీకి గానీ మెజార్టీ దక్కలేదు. దేశ రాజ్యాంగంప్రకారం పోల్ అయిన ఓట్లలో 50శాతంపైగా సాధించినవారే అధ్యక్షుడవుతారు. కాగా ఫైనల్‌గా జరిగినపోలింగ్‌లో అతి తక్కువగా 39.9శాతం మందే ఓటేసారు. 60శాతం మందికి పైగా ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయారు. మొత్తం 2.45 కోట్లమంది ఓటు హక్కు వినియోగించుకోగా తర్వాతరోజు వెలువడిన ఫలితాల్లో పెజెష్కియాన్‌కు 1.04 కోట్లమంది జలీలీకి 90.4లక్షలమంది ఓటు వేసినట్లు అధికారులు ప్రకటించారు. వీరితోపాటే బరిలో నిలిచిన పార్లమెంటు స్పీకర్ వమ్మద్ బాఘెర్ ఖలిబాఫ్‌కు 30.3 లక్షలోట్లు, షియా మతపెద్దమొస్తాఫాకు 2.06లక్షలోట్లు వచ్చాయి. ఫలితాలు వెలువడిన తర్వాత అధ్యక్షబరినుంచి వైదొలుగుతున్నట్లుప్రకటించిన ఖలిబాఫ్ రెండో విడతపోలింగ్‌లో తన మద్దతు జలీలీకే ఉంటుందని చెప్పారు. ఈపరిస్థితుల్లో జులై 5వ తేదీ రెండోదశ పోలింగ్ జరగనుంది. ఈపోలింగ్‌లో క్కువ మందిని తనవైపు తిప్పుకోగలిగితేనే పెజెష్కియాన్‌కు గెలిచే అవకాశాలుంటాయి. లేకుంటే సుప్రీం లీడర్ అయొతొల్లా ఖొమైనా మద్దతున్న జలీలీదే పైచేయి అవుతుందని అంచనా. ఇరాన్‌లో మరోసారి ఛాందసవాదులే అధికారంలోకి వస్తారని అంటున్నారు. నిరసన తెలపడం అనేది ప్రజల హక్కు. ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండటం ద్వారా ఇరాన్ ప్రజలు నిరసన వ్యక్తం చేసారు. అధ్యక్ష అభ్యర్థులతోపాటుప్రస్తుత వ్యవస్థను సైతం వారు తిరస్కరించారని పరిశీలకులు చెపుతున్నారు. అక్కడ వ్యవస్థల పట్ల ప్రజల్లో ఏమేరకు ఉదాసీనత నిరాశ గూడుకట్టుకునే ఉన్నాయనేందుకు ఇదే ఉదాహరణ అని వారు అంచనావేసారు.

# హిందూ ఓటుబ్యాంకుపై బ్రిటన్ పార్టీల గురి

## స్వామినారాయణ్ మందిరాల్లో కన్సర్వేటివ్స్, లేబర్‌పార్టీ నేతలు



**లండన్, జూన్ 30:** బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. పోలింగ్‌కు ముందు చివరి వీకెండ్‌కావడంతో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు విస్తృత ప్రచారంలో మునిగిపోయారు. ఈ క్రమంలో అక్కడ హిందూ ఓటర్లపై ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి పెట్టాయి. ఇందులోభాగంగా కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడు ప్రధాని రిషిసునక్, లేబర్‌పార్టీనేత కీర్ స్టార్మర్‌లు అక్కడ హిందూ దేవాలయాలు సందర్శించి తమ విధానాలతో ఆ వర్గం ఆకర్షించే ప్రయత్నంచేస్తున్నారు. జులై4న బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో లండన్‌లో ఉన్న శ్రీ స్వామి నారాయణ్ ఆలయాన్ని సందర్శించిన సునాక్ దంపతులు ప్రత్యేక పూజలు చేసారు. సునాక్ మాట్లాడుతూ టి20లో ప్రపంచకప్‌లో భారత్ విజయం మొదలు హిందూమతంపై విశ్వాసం వరకూ అనేక విషయాలు ప్రస్తావించారు. తానూ హిందువునేనని ఆ మతంనుంచి ఎంతో స్ఫూర్తి పొందానని అన్నారు. బ్రిటన్ పార్లమెంటు సభ్యుడిగా భగవద్గీతపై ప్రమాణంచేయడం ఎంతో గర్వంగా ఉంటుందన్నారు. హిందువులు గర్వించేలా విధానాలను కొనసాగిస్తానని ప్రవాసభారతీయులకు హామీ ఇచ్చేందుకు యత్నించారు. మరోవైపు లేబర్‌పార్టీ నాయకుడు కీర్ స్టార్మర్ కూడా కింగ్స్‌బరిలో ఉన్న మరో స్వామినారాయణ్ ఆలయం సందర్శించారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూనే హిందూ ఆలయాల రక్షణ ఈ వర్గంపై దాడులను ధీటుగా ఎదుర్కొనే చర్యలు తమ మేనిఫెస్టోలో ఉన్నాయన్నారు. 2021 గణాంకాలప్రకారం బ్రిటన్‌లో సుమారు 10లక్షలమంది హిందువులున్నారు.వీరిలో ఓటర్ల సంఖ్యకూడా ఎక్కువే. దీనితో ఈ వర్గం ఓట్లు ఆకర్షించేందుకు హిందూ మేనిఫెస్టో పేరుతో ప్రధానపార్టీలుముందుకు పోతన్నాయి. మరోవైపు తాజా ఎన్నికల్లో రిషిసునక్ కాస్త వెన కబడినట్లు పలు సర్వేలు చెపుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రవాస భారతీయుల ఓట్లవైపు ఇరువర్గాలు భారీస్థాయిలో ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి.

# మాజీ గవర్నర్ తమిళిసైకి జాతీయ పదవి!



**చెన్నై,జూన్ 30:** బిజెపి అధిష్టానం ఆదేశాలను శిరసావహించి రెండురాష్ట్రాల గవర్నర్‌పదవిని వదలుకుని లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసిన మాజీ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌కు జాతీయస్థాయి పదవి రానుంది. ప్రస్తుతం కేంద్రంలో మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మునుపటిలా స్వీయ మెజార్టీతో కాకుండా మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వం నడపాల్సి వచ్చినందుకుగల కారణాలపై బిజెపి హైకమాండ్ ఇప్పటికే సమీక్ష మొదలుపెట్టింది. ముఖ్యంగా తమిళనాట పార్టీ ఘోర పరాజయానికి గల కారణాలపై కూడా చర్చలు జరుపుతోంది. ఈ నేపథ్యంలో బిజెపి తక్కువ సీట్లలో గెలిచినరాష్ట్రాలు, ఘోరపరాజయం చూసిన రాష్ట్రాలకు సంబంధించి పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జిలను మార్చేందుకు వ్యూహరచనలు చేస్తున్నారు. ఈక్రమంలో రెండురోజులకుముందు తమిళిసై ఢిల్లీ వెళ్లి కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మర్యాదపూర్వకంగా కలవడం కలకలం సృష్టించింది. తమిళిసైకి జాతీయ స్థాయి పదవినిచ్చే విషయంగా అమిత్‌షా ఆమెతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీ వ్యవహారాల్లో ముమ్మరంగా పాల్గొంటున్న తమిళిసై జాతీయస్థాయి పార్టీ పదవికోసం పావులు కదుపుతున్నట్లు చెపుతున్నారు. అయితే అధిష్టానం తమిళిసైకి పార్టీపరంగా జాతీయ స్థాయి పదవిని ఇస్తుందా కేంద్ర ప్రభుత్వ అధికారంలోని నామినేటెడ్ పోస్టుఏదైనా ఇస్తుందా అనేదే ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది.

# పూరీ జగన్నాథుడి రథయాత్రకు 315 ప్రత్యేక రైళ్లు



**న్యూఢిల్లీ, జూన్ 30:** పూరీ జగన్నాథుడి విశ్వప్రసిద్ధ రథయాత్ర మహోత్సవాలు జూలై 6 నుంచి 19 వరకు జరగనున్నాయి. లక్షలాది మంది ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 315 ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి, డిప్యూటీ సిఎంలు కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడలకు రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ సమాచారమిచ్చారు. ఒడిశాలో అన్ని ప్రధాన పట్టణాల మీదుగా రైళ్లు నడిచేలా అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. బాదం పహాడ్, రూర్కెలా, బాలేశ్వర్, సోనేపూర్, దస్‌పల్లా, జునాగఢ్‌రోడ్, సంబల్‌పుర్, కేందుజుహార్‌గఢ్, పారాదీప్, భద్రక్, అనుగుల్, గుణుపుర్ నుంచి ప్రత్యేక రైళ్లు ప్రారంభమవుతాయని ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. సంధ్యా దర్శన్, బహుదాయాత్రకు వచ్చే భక్తుల కోసం కూడా ప్రత్యేక రైళ్లను నడిపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొంది.

దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి కూడా కొన్ని ప్రత్యేక రైళ్లను నడిపే అవకాశం ఉంది. అయితే, ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. వేడుకలు కొనసాగినన్నాళ్లు భక్తులతో పూరీ రైల్వేస్టేషన్ రద్దీగా మారే అవకాశమున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ ఫకువాల్ తెలిపారు. రైల్వే శాఖ తరఫున సుమారు 15 వేల మంది భక్తులకు ఆశ్రయం కల్పించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆనవాయితీ ప్రకారం జగన్నాథుడు సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి గుండిచా మందిరానికి మూడు వేర్వేరు రథాల్లో చేరుకుంటారు. ఆషాఢ శుక్ల పక్షమి హరిశయన ఏకాదశి రోజున నిర్వహించే అపురూప ఘట్టం కోసం లక్షలాది మంది ఎదురు చూస్తుంటారు. ఆ రోజుల పెద్ద మొత్తంలో రైళ్లు నడపాలని అధికారులు భావిస్తున్నారు.

# నా మరణానంతరం 'గేట్స్'కు విరాళాలు ఉండవు

## ప్రపంచ కుబేరుడు వారెన్ బఫెట్



**వాషింగ్టన్, జూన్ 30:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన వారెన్ బఫెట్ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌కు పెద్ద మొత్తంలో విరాళాలు ఇస్తూ వస్తున్నారు. ఇటీవల కూడా రూ. కోట్ల విలువైన షేర్లను కేటాయించారు. అయితే, తాను చనిపోయిన తర్వాత ఆ విరాళాలు ఉండవని చెప్పారు. వాటిని తన ముగ్గురు కుమారులు నిర్వహిస్తారని, ఇందుకు సంబంధించి వీలునామాలో మార్పులు చేసినట్లు తాజా నివేదిక వెల్లడించింది. 'నా మరణం తర్వాత బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌కు డబ్బులు రావు. నా పిల్లలకు వీటిని నిర్వహించగల సామర్థ్యం ఉందని విశ్వసిస్తున్నా' అని వారెన్ బఫెట్ తన వీలునామాలో పేర్కొన్నారు. ఇప్పటికే వారు వేర్వేరు దాతృత్వ సంస్థలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తన మరణానంతరం ఆ వారసత్వాన్ని కొనసాగిస్తారని అన్నారు.

సంపదలో 99శాతం తన కుటుంబానికి చెందిన నాలుగు దాతృత్వ సంస్థలతోపాటు బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌కు కేటాయించినట్లు బఫెట్ గతంలో వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను వీలునామాలో పేర్కొన్నారు. అయితే, వీలునామాను ఇప్పటికే పలుమార్లు సవరించిన ఆయన.. తన మరణానంతరం గేట్స్ ఫౌండేషన్‌కు వాటిని నిలిపివేయనున్న విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో బఫెట్ పేర్కొన్నారు. ప్రస్తుతానికి మాత్రం బిల్‌గేట్స్ సంస్థకు విరాళాలు కొనసాగుతాయన్నారు. బెర్క్‌షైర్ హాత్‌వే అధినేత వారెన్ బఫెట్ సంపద విలువ సుమారు 130 బిలియన్ డాలర్లుగా ఉంది.

# అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎంవిఎ కూటమి సంయుక్తపోటీ!




**పూణె, జూన్ 30:** మహారాష్ట్ర అసెంబ్లీకి వచ్చే అక్టోబరులో ఎన్నికలు జరగనున్నందున అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఎంవిఎ కూటమిగా ఏర్పడి పోటీచేస్తుందని నేతలుప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ, శివసేనథాకరేపార్టీ, ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీలు సంయుక్తంగా కలిసి పోటీచేస్తామని ప్రకటించారు. పవార్ కూడా అదే రీతిలో స్పందిస్తూ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో చిన్నపార్టీల శ్రేయస్సును పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతో ఉందని, 2024 లోక్‌సభ ఎన్నికల్లోప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారని అసెంబ్లీలోకూడా ప్రజా ప్రయోజనాలు పరిరక్షించేందుకు ఎంవిఎ కూటమి మళ్లీ పోటీచేస్తుందని ప్రకటించారు. గతంలో 2019 నవంబరునుంచి 2022 జూన్ వరకూ ఎంవిఎ కూటమి పార్టీప్రభుత్వం ఏర్పాటుచేసింది. తదనంతరం ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోజరిగిన తిరుగుబాటుతో బిజెపి షిండే వర్గం కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. రాష్ట్రంలో మార్పు అనివార్యం అని అందుకు ప్రతిపక్షాలు ఆబాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని పవార్ అన్నారు. మహాభారతంలో అర్జునుడు ఒకచేపను ఎలా గురిపెట్టాడో ఇపుడు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపైనే మాకళ్లన్నీ గురిపెట్టి ఉన్నాయని అన్నారు. థాకరే మాట్లాడుతూ సీట్ల వాటాలు ఇవన్నీ కూడా సమీపించేకొద్దీచర్చలు జరుగుతాయన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్సీపీ ఎస్‌పీ, శివసేన యుబిటి, కాంగ్రెస్ పార్టీలపట్ల ఆదరణ పెరిగిందని ఈ ఊడు పార్టీల తరహాలోనే వామపక్ష పార్టీలు, రైతులు, కార్మికుల పార్టీ కూడా మాతోనే ఉన్నాయని, వాటికి మేం లోక్‌సభలో సీట్లు ఇవ్వలేకపోయామని, ఇపుడు ఈ పార్టీలను కూడా తమలో భాగంచేసు కోవాలని, అందుకే వారినిసైతం కూటమిలోకి ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈచిన్నపార్టీలతోకూడా కలిసి వెళతామన్నారు. రాష్ట్రబడ్జెట్‌పై స్పందించిన శరద్‌పవార్ ఖాళీ జేబుతో మార్కెట్‌లోకి వెళితే ప్రయోజనం ఏముంటుందని, ఇది కేవలం కొద్దిరోజులకేనని వాస్తవాలు మీకే తెలుస్తాయని అన్నారు. మహిళలకు నెలసరి 1500 రూపాయలు భృతితో పాటు మూడు ఉచిత ఎల్పీజీ సిలిండర్లు, నిరుద్యోగ యువతకు పదివేల రూపాయల భృతి ఇచ్చి వృత్తినైపుణ్యంలో తర్ఫీదు వంటివాటితో ఏక్‌నాథ్ షిండేప్రభుత్వం 2024-25 బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది.


# అయోధ్యలో రామ్‌పథ్ రోడ్డుకు భారీ గుంతలు



**లక్నో,జూన్ 30:** అయోధ్యలో రూ.311 కోట్ల ఖర్చుతో నిర్మించిన రామ్‌పథ్ ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు ఎక్కడికక్కడ కుంగిపోతోంది. రామమందిరానికి దారితీసే 14 కిలోమీటర్ల ఈ వలయాకార రహదారిపై ఆలయ గేటుకు అరకిలోమీటరు దూరంలోనే ఒక మీటరు వ్యాసార్థం కలిగిన గొయ్యితోపాటు ఆలయానికి 1.5 కిలోమీటర్ల దూరంలో ఆరుమీటర్ల వ్యాసార్థంతో మరో రెండు భారీ గోతులు ఏర్పడ్డాయి. ఇక అయోధ్యధామ్ రైల్వేస్టేషన్‌లో నిర్మించిన 40 మీటర్ల పొడవైన ప్రహరీ సైతం కుప్పకూలింది. పలు ఇళ్లతోపాటు ప్రభుత్వ కార్యాలయాలను వాననీరు ముంచెత్తింది. పట్టణంలో కొత్తగా ఏర్పాటుచేసిన డ్రైనేజి వ్యవస్థ ధ్వంసం అయిందని, ఆలయ నిర్మాణానికి ముందు ఇలాంటి సమస్యలు ఎప్పుడూ లేవని స్థానికులు చెపుతున్నారు. రాజకీయ లబ్దికోసం ప్రభుత్వం హడావిడిగా నిర్మాణాలు పూర్తిచేయడమే దీనికి కారణమని ఆరోపిస్తున్నారు. కాగా పలు ప్రాంతాల్లో రోడ్డు కుంగిపోయిననేపథ్యంలో నగరపాలక సంస్థ అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఈ పనుల కోసం రోడ్లను దిగ్బంధించడంతో యాత్రీకులు అవస్థలు పడుతున్నారు. రోడ్లనిర్మాణంపరంగా విదినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరుగురు మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేసింది. మరోవైపు భారీ వర్షాలతో రామమందిరం గర్భగుడిపైకప్పు లీకయిందని ఆలయ ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్రదాస్ ఇటీవలే ఆరోపించిన సంగతి తెలిసిందే. అయోధ్య రామమందిరం నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు బిజెపిపై విరుచుకుపడ్డారు.ప్రార్థనా స్థలాలు కూడా బిజెపికి దోపిడీ వనరులుగా మారాయని యుపి కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్ ఆగ్రహం వ్యక్తం చేసారు కూడా.

# డిప్యూటీ స్పీకర్‌పదవి ఆయనకే ఇవ్వండి..!

## ఫైజాబాద్ ఎంపి అవధేశ్‌కు టిఎంసి అధినేత్రి సిఫారసు



**న్యూఢిల్లీ, జూన్ 30:** 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఓంబిర్లా మరోసారి ఎన్నికైనసంగతి తెలిసిందే. ఈనరకమంలోనే డిప్యూటీ స్పీకర్ పదవిపై అన్ని వర్గాల్లోను ఉత్కంఠ నెలకొంది. ఆపదవిని తమ కూటమి ఎంపికే ఇవ్వాలనికేంద్రంలోని బిజెపి యోచిస్తోంది. మరోవైపు విపక్ష కూటమిలోని భాగమైన తృణమూల్‌కాంగ్రెస్ మాత్రం సమాజ్‌వాదీపార్టీ ఎంపికే ఆ సీటు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు తెలుస్తోంది. సమాజ్‌వాదిపార్టీకి చెందిన అవధేశ్‌ప్రసాద్ సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్యలోని ఫైజాబాద్ నుంచి ఎంపిగా గెలుపొందారు. ఆయన మాత్రమే డిప్యూటీ స్పీకర్ పదవికి అర్హుడని భావించిన తృణమూల కాంగ్రెస్ ఆస్థానాన్ని ఆయనకు కేటాయించాలని కేంద్రాన్ని ఆదివారం కోరినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. డిప్యూటి స్పీకర్‌పదవిపై అధికార విపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో 48 ఏళ్ల తర్వాత ఈపదవికి ఎన్నిక జరిగిన సంగతి తెలిసిందే. ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై విజయం సాధించి మరోసారి ఈపదవికి ఓంబిర్లా ఎన్నికయ్యారు. ప్రస్తుతం డిప్యూటీ స్పీకర్ పదవిలో తమ కూటమిలోని లోక్‌సభ సభ్యుడికి ఇవ్వాలని ఎన్డీయే ఆలోచిస్తుండగా టిఎంసి మాత్రం ఆ పదవిపై భిన్నరీతిన స్పందించింది.

# ఆరోగ్యరీత్యా నువ్వు పోటీచేయకపోవడమే మంచిది

## జో బైడెన్‌కు బాల్యస్నేహితుడు జేపారిని లేఖ



**వాషింగ్టన్,జూన్ 30:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆరోగ్యరీత్యా బైడెన్ పోటీచేయకపోవడమే మంచిదని ఆయన బాల్యస్నేహితుడు ప్రముఖ రచయిత జెపారిని స్పందించారు. ఆయన రాసిన బహిరంగ లేఖ సిఎన్ఎన్ ఒపినియన్ పేజిలో ప్రచురించారు. అమెరికాలో చాలా కొద్దిమంది నాయకులు విశాల హృదయాన్ని మితవాద భావాలనుకలిగి ఉన్నారని వారిలో బైడెన్ కూడా ఉంటారన్నారు. కానీ ఇపుడు నువ్వుకూడా నాలాగా చాలా ముసలాడివి అయి పోయావు. రోజంతా పనిచేసేందుకు బలవంతంగాశక్తిని కూడదీసుకోవాల్సి రావడం ఎలా ఉంటుందో నాకు తెలుసు అని మనకు వయసు పైబడిపోయింది. ఒకప్పుడు సహకరించినట్టుగా శరీరాలు ఇపుడు సహకరించవని ఒక్కోసారి ఉదయం లేవడానికి కూడా ఇబ్బంది పడిపోతామని అన్నారు. అట్లాంటాలో గురువారం హాజరయిన డిబేట్ చూసాకా నాకు ఏడుపొచ్చినంత పనైందని వేదికపైకి రావడానికే నువ్వు ఇబ్బంది పడడటం కనిపించిందన్నారు. వేదికపై నువ్వు తడబడడం అయోమయంగా చూడటం నాకు స్పష్టంగా అర్థమైందని, నువ్వు ఎప్పటివాడివో నీలో గట్టిదనంలేదు. పెళుసు బారిపోయావు. నీ పరిస్థితి చూసాక నాకు తెలియకుండానే ఏడ్చేశానని అన్నారు. నీకోసం దేశం కోసం కన్నీరుపెట్టాను అని జేపారిని తన బహిరంగ లేఖలో వెల్లడించారు.

## ప్యారంఫస్ ప్లస్‌ను విడుదల చేసిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్

అల్లిపురం, జూన్ 30, ప్రభాతవార్త

భారతదేశపు సుప్రసిద్ద వ్యవసాయ ఉత్పత్తుల సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ బెంగళూరులో నూతన మెగ్నీషియం ఫోర్టిఫైడ్ కాంప్లెక్స్ (గ్రేడ్ ఎరువు) ప్యారంఫస్ ప్లస్‌ను విడుదల చేసింది కర్నాటక తమిళనాడులలోని కంపెనీ ఉన్నతాధికారులు కీలక డీలర్ సమక్షంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ న్యూట్రియంట్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ శంకరసుబ్రమణియన్ ఈ ఉత్పత్తిని విడు దల చేశారు. ఇది వైవిధ్యమైన వరి పత్తి, మొక్కజొన్న చెరుకు పప్పుధాన్యాలు రాగులు, వేరుశెనగ నూనెగిం జలు కూరగాయలతో సహా అనేక రకాల పంటలకు నేల ద్వారా పిచికారీ చేయటం ద్వారా నూతన అందించ వచ్చు అదనంగా ఇది తృణధాన్యాలు చిక్కుళ్ల గడ్డ దినుసుల పంటలు పండ్లను అందించే మొక్కలు వివిధ ఉద్యానవన పంటలపై ఉపయోగించడానికి కూడా అనుకూలంగా ఉంటుంది. కొత్త ఉత్పత్తి మెగ్నీషియం పోషకం యొక్క ప్రయోజనాలతో ప్యారంఫస్ బలాన్ని సమగ్రం చేస్తుంది. ఈ కార్య క్రమంలో ప్యారంఫస్ ప్లస్‌ను ఆవిష్కరించిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ న్యూట్రియంట్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ శంకరసుబ్రమణియన్ వివరాలు వెల్లడించారు. విభిన్న వ్యవసాయ పద్ధ తులలో సమగ్ర పోషక మద్దతును అందిస్తుంది. ఆరు దశాబ్దాల వారసత్వంతో అత్యంత విశ్వసనీ యమైన ఎరువుల బ్రాండ్‌లలో ఒకటిగా ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో నమ్మకమైన బ్రాండ్‌గా ఫ్యారంఫస్ ఆవిర్భవించింది.

## ప్రత్యేక అధికారుల పాలనలో సహకార సంఘాలు



-ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

ఆనందపురం, జూన్ 30, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రత్యే క అధికారులను నియమిస్తూ ప్రభుత్వ అధికారులను నియమిస్తూ ప్రభు త్వ ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గత కొంతకాలంగా ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు సహకార సంఘాలకు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం మారడంతో కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా తప్పుకోవడంతో కూటమి ప్రభుత్వం ఆ మేరకు ఏర్పాట్లు చేసింది భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం మండలం వేములవలస సహకార సంఘానికి పి రేఖా జ్యోతిర్మయి (అసిస్టెంట్ రిజిస్ట్రార్) ఆనందపురానికి ఆర్ శ్రీనివాస్ (సీనియర్ ఇన్‌స్పెక్టర్) సొంట్యాం వి సతీష్‌బాబు (సీనియర్ ఇన్‌స్పెక్టర్) తర్లువాడకు వివి శారదారావు (అసిస్టెంట్ రిజిస్ట్రార్) పొద్దంకికి జి ఉమామహేశ్వరరావు (సీనియర్ ఇన్‌స్పెక్టర్) బాండేవపురానికి బి శ్రీనివాస్ (అసిస్టెంట్ రిజిస్ట్రార్) రెడ్డిపల్లికి కె ఎస్ వి జి ప్రసాద్ (అసిస్టెంట్ రిజిస్ట్రార్) అలాగే పెందుర్తి సహకార సంఘానికి సిహెచ్ సూర్యనారాయణను నియమించారు. వీరు ఆరు నెలలపాటు పదవుల్లో కొనసాగుతారని ఆ ఉత్తర్వులలో ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు.

## రోగుల దాహం కేకలు...

ప్రభుత్వ ఆసుపత్రిలో కరువైన వసతులు - గుక్కెడు నీళ్ళులేక రోగుల అవస్థలు

ఆరిలోవ, జూలై 30, ప్రభాతవార్త



పేదప్రజలకు మెరుగైన వైద్యం అం దించాలనే ఆలోచనతో గత ప్రభుత్వం వేల కోట్ల ఖర్చు పెట్టి ముఖ్య ప్రాంతాల్లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లు ఏర్పా టు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందు బాటులోకి తీసుకువచ్చారు. కానీ నేడు ఆ ఆసుపత్రుల్లో సేవలు అందు బాటులో ఉన్న వసతులు మాత్రం కరు వయ్యాయని ఆసుప త్రికి వచ్చిన రోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే జోన్ 2, స్థానిక 11వ వార్డు బాలాజీనగర్‌లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో గుటికెడు నీళ్లులేక రోగులు నానా అవస్థలు పడుతున్నారు. ఓ వైపు రోగులకే కాక ఆసుపత్రి సిబ్బంది కూడా ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు గుటిక్కెడు నీరులేక దాహం కేకలు వేస్తున్నారు. వైద్యం కోసం వచ్చిన రోగులను డాక్టర్లు పరీక్షించి చనంతరం ఇచ్చిన మాత్రలు గొంతులో వేసుకోవాలన్న బయటకు వెళ్ళి బాటిల్ వాటల్ కొనుక్కొని మాత్రలు వేసుకునే స్థితి ఈ ఆసుపత్రిలో కనిపిస్తుంది. ఆసుపత్రికి ఆకతాయిలు బెడద... అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఆకతాయిల ఆగడాలు రోజురోజుకు తారస్థాయికి చేరుతుంది. మద్యం సేవించి అసుపత్రిలో ఉన్న కిటికీ గ్లాసులను రాళ్లతో పగలగొట్టి విధ్వంసం సృష్టిస్తున్నారు. మద్యంమత్తులో అడిగిన వారిపై తిరగబడుతూ హెల్త్ సెంటర్‌లో పని చేస్తున్న సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేసి వారి పనికి ఆటంకం కలిగిస్తున్నారని సిబ్బంది ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ఆసుపత్రిలో రోగులకు మంచినీటి సదుపాయం అందించి, ఆకతాయిల అగడాలు నుండి కాపాడాలని ఆసుపత్రి సిబ్బంది కోరుతున్నారు.

## గ్రాండ్ షాప్సీ మేళాకి విశేష ఆదరణ

జగదాంబ, జూన్30, ప్రభాతవార్త

ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన, భారతదేశంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న హైపర్-వేల్యూ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ షాప్సీ, అందరూ ఎదురుచూస్తున్న షాపింగ్ వేడుక గ్రాండ్ షాప్సీ మేళాలో ఐదో ఎడిషన్‌ను ఇటీవలే పూర్తిచేసింది. జూన్ 11నుంచి 16 తేదీల్లో జరిగిన ఈ ఆరురోజుల ఈవెంట్‌లో, షాప్సీలో కస్టమర్ల వృద్ధి 50శాతం నమోదైంది, ఇందులో 43 శాతం మంది ఈ కామర్స్‌లో తొలిసారి షాపింగ్ చేస్తున్నవారుకావడం గమనార్హం.

## స్థానిక ప్రజాప్రతినిధులతోనే పెన్షన్స్ పంపిణీ

కొయ్యూరు, జూన్30, ప్రభాతవార్త



పెన్షన్‌ల పంపిణీలో కూటమిశ్రేణులంతా విధిగా పాల్గొని ప్రభుత్వం ప్రాబల్యాన్ని చాటిచెప్పాలంటూ ఒకవైపు అధికార కూటమినేతలు ప్రకటించిన నేపథ్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం స్థానిక ప్రజాప్రతినిధుల చేతులమీదుగానే నిర్వహించాలంటూ వైసిపి ఎంపిపి బడుగురమేష్ ప్రకటించడం స్థానికంగా చర్చనీయాం శమైంది. మండలంలో జూలై1 నుండి సచివాలయ ఉద్యోగులచే పెన్షన్‌ల పంపిణీకి ఇప్పటికే ఎంపిడిఒ లాలంసీతయ్య నేతృత్వంలో ఏర్పాట్లుచేసారు. అయితే రాష్ట్రంలో కూటమిప్రభుత్వం ఏర్పడినందున మండలంలో కూడా కూటమినేతలు ఈ పంపిణీకార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ఇదే సమయంలో మండలంలో వైసిపికి చెందిన ఎంపిటిసిలు, సర్పంచులు, ఎంపిపి, జెడ్పీటిసిలు మాత్రమే అధికంగా ఉన్న నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులతోనే పెన్షన్‌ల పంపిణీ నిర్వహించాలని ఎంపిపి రమేష్ కోరడంతోపాటు ఈ పంపిణీలో సర్పంచులు, ఎంపిటిసిలు విధిగా పాల్గొనాలని పిలుపునివ్వడం ఆసక్తిగా మారింది. కాగా కూటమి, వైసిపినేతల ఉనికికై సాగుతున్న ఈ పోరు ఒకింత అధికారులకు తలనొప్పిగా మారనుందని పలువురు చర్చించుకుంటున్నారు.

## ఆద్యంతం అలరించిన ఘంటసాల సినీ సంగీత విభావరి

జగదాంబ, జూన్ 30, ప్రభాతవార్త



భువనేశ్వరి సినీ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో 'అహో ఆంధ్రభోజ' శీర్షికన నిర్వహించిన ఘంటసాల సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. బొట్టా నాగేశ్వరరావుతో కె.రాద, గుణశ్రీ, పూర్ణిమలు వివిధ చిత్రగీతాలు పాడి ప్రేక్షకుల్నిఆకట్టుకున్నారు. కె.వీరేంద్రయాదవ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ బొట్టా నాగేశ్వరరావును సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎడిసిపి మహ్మద్‌కాన్, సకల కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు, వివిధ కళా సంస్థల ప్రతినిధులు కొణతాలరాజు, మెలోడి సత్యనారాయణ,ఫణిస్వామి, వైజాగ్‌రామకృష్ణ, చింతాప్రభాకర్,ఫోటోగ్రాఫర్ బుర్రాశ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు తల్లిదండ్రుల ఫోటో బహూకరణ

జగదాంబ, జూన్ 30, ప్రభాతవార్త



విశాఖ టిడిపిపార్లమెంట్‌పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, జివిఎంసి 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజికవర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమలదేవిచక్రవర్తి తెలుగుదేశంపార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జివిఎంసి పరిధిలో గల 33వ వార్డు పరిధిలో 2002 సంవత్సరం నుంచి పార్టీ తరుపున నేను పోరాడుతున్న వెంకటేశ్వర్‌మెట్ట దేవాదాయ ధర్మా దాయ శాఖ 1450 సర్వేనెంబర్‌లో దీర్ఘకాలికంగా కొన సాగుతున్న భూ సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయంచేయాలని చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందచేసారు.అనంతరం బాబుగారి తల్లి అమ్మ నమ్మ, తండ్రి ఖర్జూరపు నాయుడు గల ఆర్ట్ ఫోటోను ముఖ్యమంత్రి చంద్రబాబుకు బహుకరించారు.

## శ్రావ్యంగా నామ సంకీర్తనా గానం

జగదాంబ, జూన్30, ప్రభాతవార్త



విశాఖ నగర పరిధిలో గల శ్రీకుసుమహరనాథ ఆశ్రమ ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీకుసుమహరనాథ దివ్యమూర్తుల సన్నిధిలో ఆశ్రమ కమిటి వారి ఆధ్వర్యంలో నామసంకీర్తన గానం శ్రావ్యంగా జరిగింది. వివిధప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు శ్రీకుసుమహరనాథ సంకీర్తనలు శ్రావ్యంగా గానంచేసారు. అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ భక్తులనుద్దేశించి నిరంతరం ఎవరైతే భగవన్నామ సంకీర్తన చేస్తారో వారికి మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. అంతేకాకుండా ఆధ్యాత్మిక చైతన్యం కలుగుందన్నారు. అనంతరం ఆశ్రమంలో భక్తుల సమక్షంలో పర్యావరణ పరిరక్షణ కోరుతు మొక్కలను నాటారు. బి.శివసీతారాం, సాయిరాం, హరి, హరగోపాల్ పాల్గొన్నారు.

## కూటమితోనే స్టీల్‌ప్లాంట్‌కు రక్షణ ...

జ్ఞానాపురం , జూన్ 30 , ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయడం ద్వారా స్టీల్‌ప్లాంట్‌కు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉప్పిలి రామకృష్ణ అన్నారు. ఆదివారం ఉదయం జీవియంసి గాంధీ విగ్రహం వద్ద స్టీల్‌ప్లాంట్ పోరాట ఉద్యమంలో భాగంగా విశాఖ జిల్లా టియన్‌టియుసి నాయకత్వంలో ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ కార్మికులు నిరసనలు చేశారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమిని భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా స్టీల్‌ప్లాంట్‌కు పూర్వ స్థితి రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం టియన్ టియుసి అధ్యక్షులు నమ్మి రాజగోపాల్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఉద్యమం జీవియంసి వద్ద 1191 రోజులుగా నిర్వహిస్తున్నామన్నారు. గాజువాక ఎంఎల్ఎ పల్లా శ్రీనివాసరావు భారీ మెజారిటీ వెనుక స్టీల్‌ప్లాంట్ అంశం ముడిపడి ఉందన్నారు. ఈ నేపద్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పల్లా శ్రీనివాసరావు ఈ అంశంపై చర్చించి మేరకు స్టీల్‌ప్లాంట్ పూర్వస్థితి తీసుకు వస్తామని హామీ ఇవ్వడం ప్లాంట్‌కు శుభసూచకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దక్షిణ నియోజకవర్గం ఉపాధ్యక్షులు పెద్దాడ పైడిరాజు, ఉపాధ్యక్షులు ముప్పాళ్ళ శ్రీకృష్ణ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను కూటమి పరిరక్షిస్తుందన్నారు. సెయిల్‌లో విలీనం చేయడం ద్వారా ప్లాంట్‌కు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రబోయిన చినప్పారావు, పీల వెంకటరమణ, కొప్పాక సత్యనారాయణ, ఒమ్మి కనకరావుజ పిండి కృష్ణ, మధు తదితర టియన్‌టియుసి నాయకులు పాల్గొన్నారు.

## పౌరాణిక నాటకాలకు చేయూతనివ్వాలి

-కళాభారతి అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు

జగదాంబ, జూన్ 30, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు పౌరాణిక నాటకాలకు చేయూత నివ్వాలని కళాభారతి అధ్యక్షులు, ఎఫ్ఆర్‌కె ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ చైర్మన్ ఎంఎస్ఎన్ రాజు పిలుపు నిచ్చారు. శ్రీభానోదయ నాట్యమండలి (సురభి) 140వ వార్షి కోత్సవం సందర్భంగా మద్దిలపాలెంలో గల కళాభారతి పద్మశ్రీ సురభి బ్జా కళాప్రాంగణంలో భక్తప్ర హ్లాద నాటకం ప్రదర్శించారు. రంగసాయి నాటక సంఘం బాదంగీరుసాయి కళాభారతి యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేసిన రెండోరోజు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ రేపటి తరానికి మన సంస్కృతిని అందివ్వాలన్నారు. బాదంగీరుసాయి అందిస్తున్న కళాదీప్తిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాదంగీరుసాయి మాట్లాడుతూ ప్రేక్షకులు, పోషకులు, ప్రోతా హకులే రాజపోషకులుగా నాటకరంగం మనుగడ సాగించాలన్నారు. ప్రత్యేక అతిధులుగా కళాభారతి కార్యదర్శిరాంబాబు,ట్రస్టీలు మల్లికా మనోజ్, రామోపాల్, ఆంధ్రా బ్యాంక్ రిటైర్డ్ ఎజిఎం డి.నాగ రాజారావు,ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ ఎంవి.సుబ్రహ్మణ్యం, సినీ దర్శకులు అకిరిసురేష్, రంగస్థల నటులు వర్రేనాంచారయ్య, సినీ రచయిత రవిబ్రహ్మ పాల్గొన్నారు.

## ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా 76వ వార్షికోత్సవం

విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త



భారతదేశం ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు సంస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సంస్థ చైర్మన్ సిఏ అనిర్బన్పాల్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్‌లో భాగంగా ఆదివారం ఆర్‌కె బీచ్ నందు ఛార్టర్డ్ అకౌంటెంట్స్ పూర్వ అధ్య క్షులు, సిఏ అభ్యసిస్తున్న విద్యార్థులు 2కె రన్ నుందు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వివరించారు.76వ వార్షికతోసవ సిఏడే సంద ర్భంగా ఛార్టర్ అకౌంటెంట్స్ కుటుంబ సభ్యులుకు కారమ్స్ చదరంగం క్రికెట్ షటిల్ బ్యాట్మింటన్ వివిధ వినోదాత్మక ఆటల పోటీలను సీఏ ఉజ్వల సీఏస్మృతి సిఏ పావని సిఏ శశికళ మధుమిత ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులు సిఏ అనిర్బన్పాల్ వైస్ చైర్మన్ సీఏ అంధవరపు శ్రీధర్ సెక్రటరీ విద్యార్థుల సమాఖ్య బ్రాంచ్ అధ్యక్షులు సిఏ పి లోకేష్ కోశాధికారి సీఏ పి స్వరూప్ సంపాదకులు సీఏ గ్రంధి వాసుదేవమూర్తి మెంబెర్ సిఏ ప్రశాంత్ కుమార్, పండా మహిళా మెంబెర్స్ సీఏ విద్యార్థులు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమ వారం 76వ వార్సికోత్సవం ఛార్టర్డ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు ఐసిఏఐ పతకా ఆవిష్కరణ తదుపరి రక్తదాన శిబిరం, మొక్కలు నాటే కార్యక్రమం పేద విద్యార్థులకు పుస్తక పంపిణీ సాయంకాలం పలు వినోద కార్యక్రమాలు నిర్వహించబడతాయని వివరించారు. ఈకార్యక్రమంకు విశాఖ రీజియన్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం పార్వతీపురం మన్యం విశాఖ అనకాపల్లి జిల్లాల సభ్యులు పాల్గొంటారని వివరించారు.

## కలెక్టర్ దినేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

పాడేరు,జూన్30,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్‌ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధానకార్యదర్శి రవికుమార్ పెనుమాక,బిజెపి అరకు పార్లమెంట్‌జిల్లా ప్రధానకార్యదర్శి సల్లారామకృష్ణమర్యాధపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కలెక్టర్‌కు పూలబొకెలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అల్లూరి జిల్లాలో నెలకొని ఉన్న గిరిజన సమస్యలను కలెక్టర్ దినేష్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు.

## మోదకొండమ్మ ఆలయ నూతన చైర్మన్‌గా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు



నేడు బాధ్యతల స్వీకరణ

పాడేరు,జూన్30,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయం నూతన చైర్మన్‌గా పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు జూలై1వ తేదీ(సోమవారం) బాధ్యతలు చేపట్టనున్నారు.నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయించడానికి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి అందరూ హాజరుకావాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసారు.ఆలయ కమిటీ చైర్మన్‌గా సోమవారం ఉదయం 10గంటలకు పాడేరు ఎమ్మెల్యేమత్స్యరాస విశ్వేశ్వరరాజు బాధ్యతలు చేపట్టనున్నారు.

## రిటైర్డ్ జిసిసి ఉద్యోగికి ఘన సన్మానం!

కొయ్యూరు, జూన్30, ప్రభాతవార్త



ప్రతిఉద్యోగి జీవితంలో పదవీవిరమణ అనివార్యమనీ దీనికి చింతించాల్సిన అవసరంలేదని, అయితే పదవీవిరమణానంతరం ప్రతీఉద్యోగి అనందంగా గడిపితే, ఒక్క జిసిసి ఉద్యోగులు మాత్రం దయనీయమైన జీవితం గడపాల్సి ఉంటుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. జూన్30తో ఉద్యోగవిరమణ పొందిన కొయ్యూరు జిపిసిఎంసొసైటి జూనియర్‌అసిస్టెంటు మోకా రామకృష్ణను ఆదివారం జిసిసిమేనేజర్ ఎస్.విజయ్‌కుమార్, అకౌంటెంట్ జి.మల్లేశ్వర్రావు, సీనియర్‌అసిస్టెంటు సుగునాధం, కార్యాలసిబ్బంది, పలువురు సేల్సుమేన్‌లు, డీలర్లు దుశ్శాలువాలు కప్పి ఘనంగా సన్మా నించారు. సన్మానగ్రహీత రామకృష్ణ కుటుంబసభ్యులు కూడా పాల్గొని, జ్ఞాపికలు అందించారు.

## టిడిపి మండల కార్యదర్శి బైక్ మాయం!



కొయ్యూరు, జూన్30, ప్రభాతవార్త

మండల టిడిపిప్రధాన కార్యదర్శి తోటదొరబాబుకు చెందిన ఎపి39 ఎన్‌పి 0101 నెంబరుగల బజాజ్‌పల్సర్ బ్లాక్‌అండ్‌రెడ్‌కలర్ బైక్ శనివారం రాత్రి మాయమైంది. రాత్రి తొమ్మిదిగంటల సమయంలో కొయ్యూరు గ్రామంలో బయటపనిమీద వెళ్లి తిరిగిఇంటికి వచ్చి, ఇంటి ఆవరణలో పార్క్‌చేసి, ఇంట్లోకివెళ్లి మరలా గంట తరువాత వచ్చిచూసేసరికి బైక్ కనిపించలేదని దొరబాబు తెలిపారు. చుట్టుప్రక్కల వెతికినా కానరాలేదని విచారం వ్యక్తంచేస్తున్నారు. దీనిపై ఆదివారం కొయ్యూరు పోలీసులకు ఫిర్యాదుచేసినట్టు వివరించాడు. ఇదిలా ఉండగా గతంలో రెండుసంవత్సరాల క్రితం దొరబాబుకు చెందిన బైక్‌ను గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధంచేసారు. అప్పట్లో పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. అయితే ఆ నిందితులు ఇంకా పట్టుపబడకముందే మరలా అదే దొరబాబుకు చెందిన బైక్ మాయమవడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

## కొయ్యూరు రెజ్లింగ్ అకాడమీకి మూడు పతకాలు

కొయ్యూరు, జూన్30, ప్రభాతవార్త



రెజ్లింగ్‌లో పాడేరు ఐటిడిఎపరిధిలోని కొయ్యూరు రెజ్లింగ్ అకాడమిని మూడు పతకాలు వరించాయి. పిడి అంబటినూకరాజు తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. జూన్ 28,29తేదీల్లో తమిళనాడు లోని మిట్టూరులో నిర్వహించిన అండర్23 సౌత్‌జోన్ నేషనల్‌లెవెల్ రెజ్లింగ్‌పోటీల్లో కొయ్యూరు అకాడమికి చెందిన పాలిక బుజ్జిబాబు 55కిలోల ఫ్రీస్టైల్ విభాగంలోనూ, మద్దూరి రమణ 55కిలోల విభాగంలోనూ, గంధంఅశోక్ 63కిలోల విభాగంలోనూ ఉత్తమప్రతిభ కనబర్చి బ్రాంజ్ పతకాలను సాధించారు. కాగా విజేతలను, శిక్షకుడు అంబటినూకరాజును కొయ్యూరు గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమపాఠశాల-1 హెచ్‌ఎం ఎస్‌బివిమూర్తి, పలువురు ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు.

## పది నామినేటెడ్ ఫినాయిల్స్‌ను ఓడించిన లైజాల్

జగదాంబ, జూన్ 30, ప్రభాతవార్త

తమ టెస్ట్ వాట్ యు ట్రస్ట్ సవాలు విజయవంతంగా ముగిసిందని లైజాల్, భారతదేశపు నెంబర్‌వన్ ఫ్లోర్‌క్లీనర్ ప్రకటించింది. శాస్త్రీయమైన పరీక్షకోసం ఇళ్ళను శుభ్రం చేయడానికి వారు విశ్వసించే ఫినాయిల్‌బ్రాండ్స్‌ను నామినేట్ చేయాల్సిందిగా మార్చిలో ప్రారంభించబడిన కాంపెయిన్ వినియోగ దారులను ఆహ్వానించింది.లైజాల్‌కు వ్యతిరేకం ఈ ఫినైల్ బ్రాండ్స్ యొక్క క్రిములను చంపడం పరిశుభ్రపరిచే సామర్థ్యాలను పోల్చడమే ఈ సవాలు లక్ష్యం.దేశవ్యాప్తంగా రెండు లక్షల మంది వినియోగదారుల నుండి అనూహ్యమైన ప్రతిస్పందన వచ్చింది.





వార్త న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

మాడుగుల, చోడవరం, కోటపాడు, స్టీల్‌ప్లాంట్, అక్కిరెడ్డిపాలెం, ఎంవిపి, వన్‌టౌన్, ఎన్ఎడి, పాయకరావుపేట, పెందుర్తి, అచ్యుతాపురం, కోటవురట్ల, ఎస్.రాయవరం, రావికమతం, రోలుగుంట, దేవరపల్లి,

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 01-07-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016 ఫోన్ నెం : 9848306312


## నిస్వార్థసేవలు అందించిన వారికే సమాజంలో గుర్తింపు

ఆనందపురం, జూన్ 30, ప్రభాతవార్త



నిస్వార్థంగా సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులకు సమాజంలో తప్పకుండా గుర్తింపు ఉంటుందని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి రఘువర్మ చెప్పారు. మండలంలోని గొట్టిపల్లి ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ చేసిన హెచ్‌ఎం రుత్తుల సన్యాసిరావు దంపతులను ఆధివారం గ్రామ పౌరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన ఎమ్మెల్సీ రఘువర మాట్లాడుతూ పిల్లలు మంచి మార్గంలో పయనించడానికి ఉపాధ్యాయులు వారికి దిక్సూచిగా ఉండాలన్నారు. ఉపాధ్యాయుడే పిల్లలకు ఆది గురువు అని వారిని సన్మార్గంలో నడిపించే బాద్యతను తీసుకోవాలన్నారు.ఇలాంటి లక్షణాలు అనిన సన్యాసిరావు మాస్టారుకు ఉండబట్టే ఉత్తమ ఉపాధ్యాయుడిగా మన్ననలు అందుకుంటున్నారని కొనియాడారు. ఆయన ఉద్యోగ నిబద్ధతను అందరూ అనుసరించాలని ఈ సందర్భంగా కోరారు. గొట్టిపల్లి గ్రామ ప్రజల తరపున హెచ్‌ఎం సన్యాసిరావు దంపతులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బుంటుపల్లి మణిశంకర్ నాయుడు సర్పంచ్ గంటా జగదీశ్వరరావు పాఠశాల చైర్మన్ వెన్ని నారాయణరావు మాజీ సర్పంచ్ కోరాడ నాయుడు బాబు మాజీ ఎంపీటీసీ సభ్యుడు గంటా అప్పలరాజు, వైస్ ఎంపీటీసీ పాండ్రంగి శ్రీను, సర్వశిక్ష అభియాన్ ఏపీడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కరణం సత్యారావు ఉద్యోగ విరమణ మహోత్సవం

అగనంపూడి, జూన్ 30, ప్రభాతవార్త



అగనంపూడి సీడబ్ల్యూసిలో టిఎన్టియుసి ఆధ్వర్యంలో ఉక్కు టిఎన్టియుసి నాయకులు కరణం సత్యారావు ఉద్యోగ విరమణ సంద ర్భంగా ముఖ్య అతిధిగా రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు విళ్ళ రామ్మోహన్‌రావు ఘనంగా సన్మానం చేసి అనంతరం ఆయన చే కేక్ కటింగ్ చేసి అందరికీ పంపిణీచేశారు. విశాఖ పార్లమెంటరీ టిఎన్టి యుసిప్రధాన కార్యదర్శి కొర్రయ్య నాగార్జున మాట్లా డుతూ సత్యారావు అగనంపూడి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్గా విశిష్ట సేవలు అందించారు. శేషజీవితములో టిడిపి టి ఎన్‌టియుసి అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. సనా్మన గ్రహీత కరణం సత్యారావు ప్రసంగిస్తూ స్టీల్‌ప్లాంట్ లో 36సంవత్సరాల సర్వీసులో నాకు సంపూర్ణ సహాయ సహ కారాలు అందజేసిన నా సహచర ఉద్యోగులకు అధికారులకు కార్మిక నాయకులుకు కాంట్రాక్ట్ కార్మికులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో 85వ వార్డు టిడిపి ఇంచార్జి గంతకోరు అప్పారావు, టిఎన్టీయుసి నాయకులు డొక్కా రమేష్ శీరంశెట్టి బాబ్జిపల్లా పెంటరావు, పివిరమణ ఏ రమణరావు భాస్కారరావు, తెలుగు యువత నాయకులు అమరపిని కొండలరావు, శీరంశెట్టి జగదాష్ విళ్ళ ప్రదీప్ సి డబ్ల్యూ సి కార్యదర్శి కరణం పైడ్రాజు, టిఎన్టీయుసి కార్యకర్తలు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **SAIFY BUXA** S/O KURBAN HUSSAIN BUXA R/O FNO. 201, SAI KAILASH APTS., MUBARAK COLONY, YENDADA, VIZAG, changing my name from SAIFY BUXA to SAIFEE KURBAN HUSSAIN BUXA S/O KURBAN HUSSAIN BUXA henceforth being called as **SAIFEE KURBAN HUSSAIN BUXA** for all purposes.
(Ro.No.13347)

★ I, **Sathi Venkata Annapurna Kumari** D/O Venkateswarulu Vajarapu R/O 10-7-20, Ramnagar, Vizag, changing my name from Sathi Venkata Annapurna Kumari to Padmanadhan Venkata Annapurna Kumari D/O Venkateswarulu Vajarapu henceforth being called as **Padmanadhan Venkata Annapurna Kumari** for all purposes.
(Ro.No.13358)

★ I, **Kollamatra Kiran Nair** S/O Kollamathara Mohan R/O D.No.1-98, Purushothapuram, Pendurthi, Vizag, changing my name from Kollamatra Kiran Nair to Kollamathara Kiran Nair S/O Kollamathara Mohan henceforth being called as **Kollamathara Kiran Nair** for all purposes.
(Ro.No.13366)

★ I, **MARIYYAMMA** W/O SHAIK CHINNA FEROZ, R/O D.NO.4-1-23/3, RAGHAVENDRA STREET, KAKINADA, changing my name from MARIYYAMMA to SHAIK MARIYAMMA W/O SHAIK CHINNA FEROZ henceforth being called as **SHAIK MARIYAMMA** for all purposes.
(Ro.No.13376)

★ I, **Jeevan Kumar Jain** S/O Babulal Jain R/O Flat No.6, Appaji Towers, Lakshmi Nagar, Gopalapatnam, Vizag, changing my name from Jeevan Kumar Jain to Jeevan Jain S/O Babulal Jain henceforth being called as **Jeevan Jain** for all purposes.
(Ro.No.13380)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 1 జూలై, 2024


## విశాఖ నుంచే ఉచిత బస్సు పథకం



- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తున్నాం

9లో



## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

-జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ

9లో

## రెడ్ బుక్ అయ్యన్న వద్ద ఉంటే బాగుండేది



- జగన్‌ను ఉద్దేశించి హోంమంత్రి అనిత ఆసక్తికర వ్యాఖ్యలు
- స్పీకర్‌కు భిక్ష అడిగితే గానీ ప్రతిపక్ష హోదా రాని పరిస్థితి తెచ్చుకున్నారు
- ఆరడుగుల స్థలం కోసం 100 మంది పోలీసుల్ని గోడలు దూకించారంటూ ఆగ్రహం

9లో

## అరకు కాఫీకి ప్రశంసలు



- మన్ కీ బాత్‌లో మాట్లాడిన ప్రధాని
- ప్రతిఒక్కరూ రుచిని ఆస్వాదించాలని కోరిన మోదీ
- మన దేశ ఉత్పత్తులు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణం

9లో

## బీచ్‌రోడ్డులో రన్‌ఫర్ వికసిత్ భారత్

ఐసిఏఐ 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 2 కె రన్





9లో

## పించన్ల పండుగలో భాగస్వాములు కావాలి

- టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ



9లో

## ముగిసిన బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు

- విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



9లో

## మంత్రి మండపల్లికి ఘన స్వాగతం

- జిల్లాలో రెండురోజుల పర్యటన నిమిత్తం రాక



9లో

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ఆర్‌కే బీచ్‌లో ఉచిత శిక్షణలో యోగా గురువు ప్రసాదరావు



9లో

## రహదారి ప్రమాద బాధితులను కాపాడండి

- రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి



9లో

## నేడు నూతన సిపి శంకబ్రత బాగ్చి బాధ్యతల స్వీకరణ




- విధి నిర్వహణలో ముక్కుసూటితనం
- పలు కీలక కేసులు ఛేదించే అధికారిగా గుర్తింపు
- ఢిల్లీ, కోల్‌కతా, ఉమ్మడి ఏపిలో పలు కీలక హోదాలో ఉద్యోగ బాధ్యతలు

9లో

## విషం సేవించిన ఇద్దరు బాలికలు

- కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ ఒకరి మృతి



9లో

## కూటమితోనే స్టీల్‌ప్లాంట్‌కు రక్షణ

- టియన్‌టియుసి నాయకులు - 1191వ రోజుకు చేరిన ఉక్కు దీక్ష



6లో

## అట్టహాసంగా ఏపిఎల్ క్రికెట్ లీగ్ ప్రారంభం

- ప్రారంభోత్సవంలో మంత్రి మండిపల్లి, ఎంపి శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి, మేయర్, తదితరులు





9లో

## గంటా శారద హెల్పింగ్ హేండ్స్ ఆధ్వర్యాన వంద మందికి కళ్ల అద్దాలు పంపిణీ



భీమునిపట్నం ప్రభాతవార్త

భీమిలి సిటీ వెల్ఫేర్ అసోసియేషన్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యాన మే 18న సాయి రవీంద్ర స్కూల్లో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా సుమారు 60 మందికి శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో కంటి ఆపరేషన్ చేశారు. అవసరమైన వారికి రూ. 30వేలు విలువ చేసే కంటి అద్దాలను గంటా శారదమ్మ ఆర్థిసాయంతో ఉచితంగా అందజేశారు. ఈ కంటి అద్దాలను గంటా శారద హెల్పింగ్ హేండ్స్ సభ్యులు గంటా శారద సోదరుడు జీవన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వెంపాడ శ్రీనివాస్ రెడ్డి, సాయి రవీంద్ర స్కూల్ ప్రిన్సిపాల్ సతీష్, సిరాపు శంకరెడ్డి, M. A.సత్యనారాయణ, సాయి, జి.చిన్న, ఎన్జనాగేశ్వరరావు, ఎన్.శేషు, ఎం.నర్సింగ్, ఆర్.రాజు పాల్గొన్నారు.

## వార్డు నాయకులతో అత్యవసర సమావేశం



భీమునిపట్నం ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆదివారం జీవీఎంసి 1వ వార్డు టీడీపీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు ఆధ్వర్యాన వార్డు నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా భీమిలి మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ కొప్పల ప్రభాతి రమేష్ విచ్చేశారు. సోమవారం జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, యువ నాయకులు యూనిట్, బూత్ ఇంఛార్జులు కార్యకర్తలు అభిమానులందరూ పాల్గొని ఎన్నికల హామీల అమలయ్యేలా చూడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో భీమిలి నియోజకవర్గం టిఎన్టియుసి అధ్యక్షులు మద్దెల దేవుళ్ళు, విశాఖ జిల్లా టీడీపీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చిలక నర్సింగరావు భీమిలి నియోజకవర్గం ఎస్సీసెల్ నాయకులు నరవరామారావు, జీవీఎంసి ఫస్ట్ డివిజన్ ఉపాధ్యక్షులు దొంతల పైడ్రాజు, సీనియర్ నాయకులు సరగడ నరసింహారావు, ఎర్కింటి వెంకటరమణ తాటిపూడి అప్పలరాజు ఎర్కింటి సత్తిబాబు ఫస్ట్ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బారావు బీసీ సెల్ అధ్యక్షులు దొంతల సూర్య యూత్ ప్రధాన కార్యదర్శి దండి వెంకటేష్ యూత్ నాయకులు తమ్మిన శ్రీను బీమిలి పార్లమెంటరీ తెలుగు యువత సెక్రెటరీ పిల్ల రాజేష్, సీనియర్ నాయకులు కోసూరి రాంబాబు యువ నాయకుడు పండిరి తారకేష్ నామాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయ 2వ వార్షికోత్సవానికి 'గంటా'ను ఆహ్వానించిన గ్రామ నాయకులు



భీమిని పట్నం ప్రభాతవార్త

టి.నగరపాలెం గ్రామపంచాయితీ గొల్లపాలెం గ్రామంలో శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయ 2వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ గౌరవనీయులు మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు కి ఆహ్వానం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు

## చిట్టివలస జూట్ మిల్లు కార్మికులతో ఎమ్మెల్యే సమీక్ష



భీమునిపట్నం ప్రభాతవార్త

విశాఖపట్నం ఎంపిపి కాలనీలో తన నివాసంలో భీమిలి నియోజకవర్గం చిట్టివలస జూట్ మిల్లు కార్మిక నాయకులతో భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జూట్ మిల్లులో సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. త్వరలోనే జూట్ మిల్లు యజమాని కె కె.బజోరియాను పిలిపించి సమస్య పరిష్కారానికి కార్మిక, ఉద్యోగ సంఘాలతో చర్చిస్తామని తెలిపారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కె. ఈశ్వరరావు, అల్లు బాబూరావు, చిల్లా అప్పలస్వామి మరియు టీఎన్టియుసి నాయకులు త్రిమూర్తులు, సాది అచ్చారావు, నరవ రామారావు మరియు కార్మిక కాంగ్రెస్ సంఘము నాయకులు ఆదినారాయణ, దల్లి అప్పల రెడ్డి, ఎస్ ఈశ్వరరావు, జీరు కనకరాజు మరియు జూట్ మిల్లు ఉద్యోగుల సంఘం నాయకులు చిలక నర్సింగరావు మరియు భగీరథపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు మరియు కొప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామారావు కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ



భీమిని పట్నం ప్రభాతవార్త

జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ పరిధిలో గల సంతపేట ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న టిడిపి కార్యకర్త బోటో నర రామారావు కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో ఇంటికే పరిమితం అయిపోయారు కుటుంబ పోషణ కూడా చాలా ఇబ్బందికరంగా ఉందని తెలుసుకున్న జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు సీనియర్ నాయకులు తమ్మిన శివ గారు ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు అందజేశారు. ఏ ఆపదొచ్చినా ట్రస్ట్ తరఫున సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## సేవా కార్యక్రమాల్లో యువత ముందుకు రావాలి : ప్రగడ నాగేశ్వరరావు...

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీ తెలుగుదేశం సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు...



ఎలమంచిలి, ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలో సంకల్పం స్వచ్ఛంద సేవా సంస్థ బుజ్జి వెటటబుల్స్ ఆధ్వర్యాన ఆదివారం అఖిల పారిత సంకల్పం ద్వారా రక్తదాన శిబిరం, మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపీ సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు, టీడీపీ నియోజకవర్గ ఇన్ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో యువత ఉత్సాహంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రక్త దానం చేయడం వల్ల ఎందరికో ఆపదలో ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి శిబిరాలను ఏర్పాటు చేయడం ద్వారా యువత ముందు ఉంటున్నారని ఈ సందర్భంగా నిర్వాహకులు గొలుసు పూర్ణ శ్రీనివాస్ ను అభినందించారు. .అనంతరం మొక్కలు పంపిణీ చేశారు . ఈ రక్త దాన శిబిరంలో 50 మంది యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో .టిడిపి పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల నానాజీ జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీను, టిడిపి నాయకులు కొటారు సాంబ కరణం రవి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్తమ్మ తల్లి అమ్మవారి పండగ ...



ఎలమంచిలి, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెంలో వెలసిన శ్రీ పసలపూరి సత్తమ్మ తల్లి పండగ ఆదివారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలో నుండి పాలిమేర్ లో ఉన్న అమ్మవారి గుడికి పసుపు, కుంకుమ, రవిక ,పళ్ళు పట్టుకొని సంబరాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పసుపు,కుంకుమ సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ కమిటీ వారు వచ్చిన భక్తుల సౌకర్యార్థం దర్శన క్యూలైన్లు ఏర్పాటు చేసి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. దేవాలయ కమిటీ చైర్మన్ ఆదారి భాస్కర్, కార్యదర్శి పిల్ల శ్రీను, కౌన్సిలర్ రాపేటి సంతోష్, గ్రామ పెద్దలు దాడి కృష్ణ, అప్పారావు తదితరులు పర్యవేక్షించారు.

## ఆదివాసి డిఎస్సి అభ్యర్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించాలని వినతి



పాడేరు, జూన్ 30, ప్రభాతవార్త

జీవో నెంబర్ మూడు చట్టబద్ధత కల్పించి ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని జనరల్ డిఎస్సి సిద్ధమవుతున్న ఆదివాసి నిరుద్యోగులకు కోచింగ్ సెంటర్ ప్రారంభించి ఉచిత మెటీరియల్ పంపిణీ చేయాలని ఏకలవ్య గురుకుల పాఠశాల, కళాశాలలో సీట్లు పెంచాలని ఆదివాసి గిరిజన సంఘం ప్రతినిధి బృందం లోత రామారావు, కిల్లో సురేంద్ర ,ఎస్. ధర్మన్న పడాల్ పి బాలదేవ్ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ లో ఆదివాసులకు నూరు శాతం ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వాలని ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదివాసి ప్రాంతంలో ఏకలవ్య గురుకుల పాఠశాల కళాశాల సీట్లు కోసం 2500 మంది విద్యార్థుల దరఖాస్తు చేసుకున్నారని సరిపడా సీట్లు పెంచాలని ,గురుకుల పాఠశాల మరియు కళాశాలలు కొత్తవి ఏర్పాటు చేయాలని పి టి జి లకు పాఠశాల మరియు కళాశాల కొత్తవి మంజూరు చేయాలని అన్నారు. జనరల్ డీఎస్సీ ప్రిపేర్ అవుతున్న ఆదివాసి నిరుద్యోగులకు అరుకు, పాడేరు చింతపల్లి కేంద్రాల్లో ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఉచిత మెటీరియల్ అందించాలన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ వర్కర్లను నియమించాలని ఆదివాసి గిరిజన సంఘం ప్రతినిధి బృందం కలెక్టర్ కు విజ్ఞప్తి చేసారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని సీట్లు పెంపడం ప్రతిపాదన పంపామని నూతన గురుకుల పాఠశాలలు కళాశాలలు ఏర్పాటుకు అనుమతి కోరామని వచ్చిన వెంటనే చేస్తామని హామీ ఇచ్చారని ఆదివాసి గిరిజన సంఘం ప్రతినిధి బృందం లోత రామారావు, కిల్లో సురేంద్ర ,ఎస్. ధర్మన్న పడాల్ పి బాలదేవ్ తెలిపారు.

## శ్రీరామగిరి సీతారాముల ఆలయంలో చోరీపై సమగ్ర విచారణ జరిపించాలి

### ప్రభుత్వానికి సిపిఎం నేతల డిమాండ్



వి.ఆర్.పురం, జూన్30, , ప్రభాతవార్త

శ్రీరామగిరి గ్రామంలోని శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో వరస చోరీల పై సిపిఎం నేతలు స్పందించారు. ఆదివారం ఎంపిపి కారం లక్ష్మి, స్థానిక సర్పంచ్ పులి సంతోష్ కుమార్ ల ఆధ్వర్యంలో సిపిఎం నాయకుల బృందం, స్వామివారి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుశోత్తమాచార్యులు, దేవాదాయ, ధర్మాదాయ ఇఒ సాయిబాబులతో వారు మాట్లాడారు. జరిగిన ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**వరస చోరీలతో ఆలయ ప్రతిష్టకు భంగం ఎంపిపి లక్ష్మి ఆవేదన........**

రెండవ భద్రాద్రి రామునిగా, భక్తుల పూజలందుకుంటున్న, శ్రీ రామగిరి శ్రీ సుందర సీతారామ స్వామి వారి దేవాలయంలో చోటు చేసుకుంటున్న, వరస చోరీ ఘటనలతో,ఆలయ ప్రతిష్టకు భంగం వాటిల్లుతుందని ఎంపిపి కారం లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణలు మాట్లాడారు. గతంలోను తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు మొదటి దొంగతనం జరిగిందని, ఆ నాడు ఎంతో విలువైన పంచలోహ విగ్రహాలు మాయమయ్యాయన్నారు. మరల రాష్ట్రంలో తెలుగుదేశం అధికారం లోకి వచ్చిన వెంటనే దొంగతనం జరగడం ఆశ్చర్యంగా ఉందని ఆరోపించారు.

**చోరీ ఘటనపై టిడిపి నేతలు స్పందించి, తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి : సిపిఎం.......**

శ్రీ రామగిరి శ్రీ సుందర సీతారామ స్వామి వారి దేవాలయంలో జరుగుతున్న వరస చోరీ ఘటనల పై అధికార పార్టీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. చోరీ ఘటనను చాలెంజ్‌గా తీసుకొని తక్షణమే విచారణ జరిపించి, నిజా నిజాలను బయటకు తీసి, తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గుండిపూడి లక్ష్మణరావు, ఆత్మకూరి కాంతారావు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రేపు బాలరాజు, కారం సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమమే ప్రధాన లక్ష్యం



గాజువాక, జూన్30, , ప్రభాతవార్త

కార్మిక సంక్షేమం,అభివృద్ధి ప్రధాన లక్ష్యం అని విశాఖ స్టీల్ ప్లాంట్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ఆదివారం స్టీల్ ఇంటక్ కార్యాలయంలో మంత్రి రాజశేఖర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సర్వమత పూజలు చేసిన అనంతరం కార్యకర్తలు, నాయకులు, ఉక్కు అధికారులు, అభిమానులు గజమాల వేశారు. అనంతరం రాజశేఖర్ పుట్టినరోజు కేక్ కట్ చేశారు. స్టీల్‌ప్లాంట్ నుంచే కాకుండా వివిధ పరిశ్రమల నాయకులు, కా ర్యకర్తలు, స్టీల్‌ప్లాంట్లు చెందిన వివిధ కార్మిక సంఘ నాయకులు హాజరై శుభా కాంక్షలు తెలిపారు. కార్మిక సంక్షేమంపై నిరంతరం పోరాడే మంత్రి రాజశేఖర్ మరిన్ని పుట్టినరోజు వేడుకలు చేసుకోవాలని పలువురు ఆకాంక్షించారు. అనంతరం మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ కార్మికుల ఐక్యత తోనే ఉక్కు పరిరక్షణ సాధ్యమని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఉక్కు గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు కెఎస్ఎన్.రావు, విశ్రాంత అధికా రుల సంఘం అధ్యక్షుడు మాటూరి శ్రీనివాసరావు, నాయకులు కారు రమణ, బీవీఎన్.రాజు, డి.సత్యారావు, బి.మురళీరాజు, మంత్రి శంకర్నారాయణ, మంత్రి గోపినారాయణ, బొట్ల అప్పలస్వామి, ప్రగడ వేణుబాబు, గొందేశ మహేశ్వర రావు, జి.సుబ్బయ్య, సంపూర్ణం, గొపిశెట్టి వెంకటరావు, మింది దేముడు, డి.య ల్లాజీ, ఆర్.జగదీష్కుమార్, ఎంఎస్ఆర్.ప్రసాద్, కొమ్ము ప్రసాద్, గంట్యాడ గురు మూర్తి, గొందేశి రాము, వివిధ అసోసియేషన్లు, సంఘాలు, కార్మిక సంఘ నాయ కులు పాల్గొన్నారు.

## సౌత్ కొరియాలో ఎలక్ట్రానిక్స్ పరిశోధనలో రాణిస్తున్న వేంపాడు యువకుడు : కూరాకుల ఆనంద్




మాధవధార, జూన్30, , ప్రభాతవార్త

సౌత్ కొరియాలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ పరిశోధన విభాగంలో రాణిస్తున్న కూరాకుల ఆనంద్, అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం, వేంపాడు గ్రామానికి చెందిన యువకుడు. హైబ్రిడ్ ఎనర్జీ హార్వెస్టర్, ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ స్టోరేజ్ సర్క్యూట్/డిటెక్షన్ సిస్టమ్ వంటి ప్రాజెక్టులపై విజయం సాధిస్తున్నారు. Kyung Hee University లో ప్రొఫెసర్ జేసూ యూ నేతృత్వంలోని పరిశోధనా బృందంలో భాగంగా వేంపాడు యువకుడు కూరాకుల ఆనంద్ సౌకర్యవంతమైన పిజిఏ (పాలీ-గ్లూకోసమైన్) మిశ్రమాన్ని అభివృద్ధి చేసి, ఫిల్మ్/PDMS (పాలిడిమెథైల్‌సిలోక్సేన్)-ఆధారిత హైబ్రిడ్ ఎనర్జీ హార్వెస్టర్‌ను రూపొందించారు. ఇది సింథసైజ్డ్ అల్యూమినియం టైటనేట్ సూక్ష్మకణాలతో లోడ్ చేయబడింది, అధిక పనితీరును అందిస్తుంది. అదనంగా, పైజోఎలక్ట్రిక్/ఫ్లెరోఎలక్ట్రిక్ Nb-డోప్డ్ బిస్మత్ టైటనేట్ ఫ్లేట్ PVDF-HFP (పాలీ(వినైలిడిన్ ఫ్లోరైడ్-కో-హెక్సాఫ్లోరోప్రోపైలిన్)) తో కూడిన పాలిమర్ మిశ్రమ ఫిల్మ్ పరికరాన్ని కూడా రూపొందించారు. ఈ సాంకేతికత సరళమైనదిగా, తక్కువ ఖర్చుతో కూడుకున్నదిగా ప్రొఫెసర్ జేసూ యూ అభివర్ణించారు, ఇది సాంకేతికంగా అభివృద్ధి చెందిన పరిశోధనగా నిలిచింది. ఈ పరిశోధన ఫలితాలు, ప్రముఖ అకడమిక్ జర్నల్ అడ్వాన్స్డ్ ఫంక్షనల్ మెటీరియల్స్ (IF:19) లో ప్రచురించబడ్డాయి. ఆనంద్ కూరాకుల అభివృద్ధిపరుస్తున్న ఈ శక్తి హార్వెస్టింగ్ ప్లాట్‌ఫామ్ టెక్నాలజీ, పరిశోధన రంగంలో మైలురాయిగా నిలిచింది. ఈ ఘనతతో ఆనంద్ తన గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు, భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగంలో మరిన్ని సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ పరిశోధన విజయం గురించి ఆనంద్ తండ్రి కూరాకుల చిరంజీవి గారిని అడిగితే, ఆనంద్ తనకు నచ్చిన పరిశోధన విభాగంలో విసూత్న ఆలోచనలతో మరియు విజ్ఞాన ప్రదర్శన తో పీహెచ్డీ పూర్తి చేసి, కుటుంబానికి ఇంకా మంచి పేరు తెస్తాడని అన్నారు. కూరాకుల ఆనంద్ పదవ తరగతి వరకు జడ్పీ హైస్కూల్, వేంపాడులో చదివి, ఇంటర్ మరియు డిగ్రీ శ్రీ ప్రకాష్ కళాశాలలో పూర్తి చేసి, పట్టుదలతో ప్రఖ్యాత NIT వరంగల్ లో M.Sc Tech (Physics, Electronics Specialization%) పూర్తి చేసి, ఇప్పుడు సౌత్ కొరియాలో Kyung Hee Universityలో తన పీహెచ్‌డీ పరిశోధనలు కొనసాగిస్తున్నాడు.

## 2024 నీట్ ప్రవేశ పరీక్ష పత్రం లీకేజీపై చంద్రబాబు,పవన్,జగన్ మౌనం వీడాలి

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు



మాధవధార, జూన్30, , ప్రభాతవార్త

2024 నీట్ ప్రవేశ పరీక్ష పత్రం లీకేజీ పై చంద్రబాబు,పవన్,జగన్ మౌనం వీడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు.రాష్ట్రంలో 39,000 మంది నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని అన్నారు.రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తు పట్ల చంద్రబాబు,పవన్,జగన్ మౌనం అంగీకారం కాదని అన్నారు.ఈ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం యొక్క వన్ నేషన్ - వన్ ఎగ్జామ్ విధుల ప్రయోగంగా మారింది.భారత దేశం వంటి అతి పెద్ద విశాల దేశంలో ఈ విధానం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు.వచ్చే విద్య సంవత్సరం నుంచి నీట్ ను ఎత్తివేయాలి .దేశంలో మా నేత రాహుల్ గాంధీ,రాష్ట్రంలో మా పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి మాత్రమే పరీక్ష పత్రం లీకేజీ పై ఆందోళన చేస్తున్నారు.కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,మాజీ ముఖ్యమంత్రి స్పందించి రాష్ట్ర విద్యార్థులకు ధైర్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుతున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు.



నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లి చిన్న దొడ్డిగల్లు జాతీయ రహదారులపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. నక్కపల్లి పట్టణానికి చెందిన లోడ సూర్యారావు, భార్య అచ్చయ్యమ్మ లు కలిసి కాకినాడ జిల్లా తుని లో ఉన్న మనవరాలు చూసేందుకు ఆదివారం ఉదయం వెళ్లారు. తిరిగి నక్కపల్లి వస్తుండగా ఉపమాక జంక్షన్ వద్ద మలుపు తిప్పే ప్రయత్నంలో నక్కపల్లి నుంచి విశాఖపట్నం వెళ్తున్న కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలిద్దరూ గాయపడడంతో నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఇదిలా ఉండగా చిన్నదొడ్డి గల్లు కు చెందిన దాడిశెట్టి శివాజీ, కుమారుడు దుర్గబాబు, మామిడికాయలలోడుతో కాకినాడ వెళ్లేందుకు జాతీయ రహదారిపై రావడంతో నక్కపల్లి నుంచి తుని వైపు వస్తున్న లారీ వెనుక నుంచి ఈనెల 27న ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తండ్రి కొడుకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని విశాఖపట్నం కెజిహెచ్ కి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై సన్నీ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదిత్య హృదయం,సూర్య నమస్కారాలపై శిక్షణ



నక్కపల్లి, జూన్30, , ప్రభాతవార్త

మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన పలువురు బాలబాలికలకు ఆదివారం ఉదయం ఆదిత్య హృదయం పఠనం, సూర్య నమస్కారాలపై శిక్షణ ఇచ్చారు. వేంపాడు ఆయుర్వేద డిస్పెన్సరీ యోగా ట్రైనర్ దవరసింగి రాంబాబు మంత్ర సహిత, మంత్ర రహిత సూర్య నమస్కార ఆసనాలపై పిల్లలకు శిక్షణ ఇచ్చారు. అనంతరం పిల్లలు ఆరోగ్యంగా వుండేందుకు, విజయసాధనకు ఆదిత్య హృదయం పఠనంపై కూడా ఆయన శిక్షణ ఇచ్చారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారు

## అరకు కాఫీని రుచి చూడమని ప్రధాని మోడీ ఆహ్వానించారు...



పాడేరు, జూన్ 30, ప్రభాతవార్త

ప్రపంచం లోని ఏ ప్రాంతంలోని కాఫీ ప్రియులైన ఒక సారి అరకు కాఫీ ని రుచి చూడాలని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కాఫీ ప్రియులను ఆహ్వానించారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు తెలిపారు , ప్రతి నెల నాలుగో ఆదివారం జరిగే మన్ కి బాత్ (మనసులో మాట ) కార్యక్రమం లో భాగంగా ఎన్నికల అనంతరం ఈ ఆదివారం జరిగిన మొదటి మన్ కి బాత్ కార్యక్రమం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అరకు కాఫీ గురించి ప్రస్తావించడం విశేషమన్నారు..2016 లో అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి విశాఖపట్నం లో అరకు కాఫీ నీ రుచి చూసినట్టు నరేంద్ర మోదీ తెలిపారన్నారు, స్థానికంగా ఉన్న ఐటీడీఏ ఆధ్వర్యంలో లోని గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో కాఫీ గింజలు కొనుగోలు చెయ్యడం ద్వారా గిరిజన ప్రజలకు ఆర్థిక చేయూత అందిస్తున్నామని ,అరకు కాఫీ అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన లో ఉన్నట్లు మోదీ జీ తెలపడం హర్షించదగ్గ విషయమని , ముఖ్యం గా అల్లూరి జిల్లా గిరిజన ప్రజల సేంద్రియ కాఫీ సాగుపై మోదీ జీ ప్రశంసలు కురిపించడం ఆనందించదగ్గ అంశమన్నారు,ఇదే విషయాన్ని ప్రధాన మంత్రి మోదీ జీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ట్విట్టర్ వేదిక గా ప్రజలతో పంచుకున్నారని మత్స్య కొండ బాబు తెలిపారు

## పింఛన్ల పంపిణీలో కూటమి నాయకులు పాల్గొనాలి : ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్...



ఎలమంచిలి, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక అచ్యుతాపురం రాంబిల్లి ఎలమంచిలి మండలం మున్సిపల్ కౌన్సిలర్లు వార్డు అధ్యక్షులు వార్డు స్థాయి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మండల స్థాయి నాయకులు జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు గ్రామస్థాయి నాయకులు అన్ని పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయాలు సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎలమంచిలి శాసనసభ్యులు సుందర్ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెన్షన్లను పెంచి 4000 తో పాటు పాతవి మూడు నెలలు కలిపి 7000 రూపాయలు లబ్ధిదారులకు అందిస్తామని వాగ్దానం చేశారని దానికి అనుగుణంగా నేడు లబ్ధిదారులందరికి ఏడు వేల రూపాయలు పెన్షన్ అందజేసినట్లు సుందర్ విజయకుమార్ తెలియజేశారు.

## సచివాలయాలకు చేరిన ముఖ్యమంత్రి సందేశం...



నక్కపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెంచిన వెయ్యి రూపాయలు పెంపుదలతోపాటు ఏప్రిల్ నుంచి జూన్ నెల వరకు ముందుగానే పెంచిన 3000 రూపాయలు కలిపి 7000 రూపాయలు పింఛన్ అందించేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో అందించేందుకు సచివాలయ సిబ్బంది సిద్ధమయ్యారు. ఇదే కాకుండా దివ్యాంగులకు అందించే పింఛను వారి కేటగిరీ ప్రకారం పెంచిన పింఛన్ తో పాటు అందజేయనున్నారు ఎందుకు సంబంధించి ప్రతిష్టాత్మకంగా పింఛనుదారులకు ఏ పరిస్థితుల్లో ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాటను ఏ విధంగా నెరవేర్చాము అనేది పూర్తిస్థాయిలో తెలియజేసేందుకు పంపించిన ముఖ్యమంత్రి సందేశ పత్రాన్ని ఎండిఒ వి. శ్రీనివాసరావు చేతుల మీదుగా కరపత్రాలను సచివాలయ సిబ్బందికి ఆదివారం అందజేశారు. ప్రతి ఒకరికి ఈ సందేశపత్రాన అందజేస్తూ సచివాలయ పరిధిలో చదివి వినిపిస్తూ పింఛన్ పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని ప్రజా ప్రతినిధుల సమక్షంలో జరగాలని సచివాలయ సిబ్బందికి ఈ సందర్భంగా సూచించారు. ఏవో దెందుకూరు సీతారామరాజు, జూనియర్ అసిస్టెంట్ మూర్తి తదితరులు ఉన్నారు.

## చెర్లోపాలెం పాల సంఘం అధ్యక్షులుగా అప్పికొండ మాణిక్యం



మునగపాక జూన్ 30, ప్రభాతవార్త

మండల ప్రాంతం చెర్లోపాలెం పాల సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి.జనసేన పార్టీకి చెందిన అప్పికొండ మాణిక్యమును ప్రెసిడెంట్‌గా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా అప్పికొండ వరలక్ష్మి,కాయల చిన్నమ్ములు, పి అప్పలకొండ, డి అప్పలరాజు, కే చిన్న రమణ, కాంగ్రెస్‌గుల చిన్న వెంకటి, అప్పికొండ అప్పలరాజు, డి.రమణమ్మ,, బోండా నూకరాజు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ రెడ్డి నూతనంగా ఎన్నికైన పాల సంఘం అధ్యక్షులు అప్పికొండ మాణిక్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు సహకారం ఎన లేదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాయల ప్రకాష్,కాయల శ్రీనివాసరావు,డి వెంకటరమణ,కోలి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం చప్ట వద్ద వరద ఉధృతిని పరిశీలించిన తహసీల్దార్



వి.ఆర్.పురం, జూన్30, , ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని,వి.ఆర్.పురం, చింతూరు ఆర్ అండ్ బి ప్రధాన రహదారి వెంబడి గల అన్నవరం లెవల్ చప్ట ను తహసీల్దార్ మొలాగా ఫాజిల్ పరిశీలించారు. ఆదివారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి, సంబంధిత చప్ట వద్ద వరద ఉప్పొంగి ప్రవహించింది. దీంతో తెల్లవారుజామున ఆ మార్గంలో రాకపోకలు కొద్ది సేపు స్తంభించాయి. విషయం తెలుసుకున్న తహసీల్దార్ సంఘటనా ప్రదేశాన్ని సందర్శించి,పరిస్థితిని సమీక్షించారు. వరద ఉధృతి తగ్గటంతో,కొంత సేపటి తరువాత రాకపోకలు యధా విధిగా కొనసాగాయి. ఇదిలా ఉంటే సంబంధిత లోలెవల్ చప్ట వద్ద గత 40.ఏళ్ల క్రితం నిర్మించిన పాత చప్ట ,ప్రస్తుతం ఉన్న చప్ట కన్న మూడు అడుగుల ఎత్తుగా ఉండేది. గత నాలుగేళ్ల క్రితం పాత చప్ట గోదావరి వరదలకు కూలిపోయింది. గత ప్రభుత్వ హయాంలో అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి రూ.కోటి రూపాయల వేయంతో వంతెన మంజూరు చేసింది, ఏదాదిలో వంతెన పనులు పూర్తి చేస్తామని మండల ప్రజలకు హామీ ఇవ్వటం జరిగింది. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే, ఎం.ఎల్.సి ఇద్దరు ఇచ్చిన వంతెన హామీ నీటి మూట చందంగా మిగిలిపోగా, కొద్ది రోజులపాటు ఉపయోగించుకునేలాగా చిప్ప, నిర్మించిన ప్రస్తుతం ఉన్న లో లెవల్ చప్టనే మండల ప్రజలకు దిక్కైంది. ఇక ఈ ఏడాది వచ్చే గోదావరి వరదలకు, గత మాదిరి ప్రభుత్వంలో నిర్మించిన తాత్కాలిక లో లెవల్ చప్ట ఉంటుందో, కొట్టుకొని పోతుందో వేచి చూడాల్సిందే.

## అరకు కాఫీని ప్రశంసించిన ప్రధాని నరేంద్ర మోడీ:

పాడేరు, జూన్ 30, ప్రభాతవార్త

అరకు కాఫీని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రశంసించారు. ఆదివారం జరిగిన మన్ కి బాత్ 111వ ఎపిసోడ్ కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని మోడీ అరకు కాఫీ గురించి మాట్లాడారు. దేశంలోని అనేక ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉందని, అందులో అరకు కాఫీకి మరింత డిమాండ్ తో పాటు మంచి ఆదరణ, గుర్తింపు ఉన్నాయని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో లక్షన్నర మందికి పైగా గిరిజనులు కాఫీ పంట పండిస్తున్నారని తెలిపిన ప్రధాన మంత్రి అరకు కాఫీకి మంచి సువాసన, రుచి ఉన్నాయని, గతంలో విశాఖపట్నం పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి అరకు కాఫీ రుచి చూసిన విషయం గుర్తు చేశారు. ఎన్నో గ్లోబల్ అవార్డులు పొందిన అరకు కాఫీ ఢిల్లీ జీ 20 సమ్మిట్ లోనూ ప్రాచుర్యం పొందిందన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి కి అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## ధారమఠంలో మొక్కలు నాటిన సర్పంచ్ ఆదిలక్ష్మి



గొలుగొండ జూన్30, , ప్రభాతవార్త

మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధారమఠంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటిన పాత మల్లంపేట సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి, పర్యావరణ పరిరక్షణ తోపాటు ఆలయ పరిసరాలు రోడ్డు మార్గం పచ్చదనం పెంపొందించాలని కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. అటవీ శాఖ సహాయ సహకారాలతో వారు పంపిణీ చేసిన మొక్కలను నాటడం జరిగిందని అన్నారు. అలాగే పంచాయతీలో కూడా అన్ని గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం జరుగుతుందని ఇందుకు సహాయం అందిస్తున్న సోషల్ ఫారెస్ట్ అటవీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది మండల టిడిపి యూత్ ఉపాధ్యక్షుడు ఆనంద్ తోపాటు సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోచమ్మ గండి వద్ద బోటు పాయింట్ టూరిజం పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్



దేవీపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

దేవీపట్నం మండలం గండి పోచమ్మ ఆలయం వద్ద ఉన్నటువంటి పాపికొండలు టూరిస్ట్ బోర్డ్ ప్రాంతాన్ని, బోట్లను పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పర్యాటకులతో మంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మంత్రి పర్యాటకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ కలెక్టర్, రంపచోడవరం డిఎఫ్ఓ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రెడ్‌బుక్ అయ్యన్న వద్ద ఉంటే బాగుండేది

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త**

రెడ్‌బుక్ నాకన్నా ... అయ్యన్న వద్ద ఉంటేనే బావుండేదని హోంమంత్రి అనిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు స్పీకర్ అనేసరికి నాకు మొదట గుర్తొచ్చిది జగనేనని వ్యాఖ్యానించారు. ఆయనకు అయ్యన్న అంటే భయమో...? ఏమో..? తెలియదు.. కానీ స్పీకర్‌గా ప్రకటించినప్పటి నుంచి జగన్ శాసనసభకు రాలేదని ఎద్దేవా చేశారు. ఇక స్పీకర్‌గా ఉన్న అయ్యన్నపాత్రుడును భిక్ష అడిగితే గానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా రాని పరిస్థితి వచ్చిందన్నారు. ఇదే దేవుడు రాసిన స్క్రిప్టుగా ఆమె అభివర్ణించారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ళు అయ్యన్నకు ఏదో విధంగా ఇబ్బంది పెట్టాలని చూశారన్నారు. ఆరడుగుల స్థలం కోసం వందల మంది పోలీసుల్ని గోడలు దూకించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మంత్రికి ఘన స్వాగతం పలికిన అధికారులు

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త**

జిల్లాలో రెండురోజుల పర్యటనలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం విశాఖ విమానాశ్రయానికి రాష్ట్ర రవాణా, క్రీడలు , యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు రెవిన్యూ డివిజనల్ అధికారి డి.హుస్సేన్ సాహెబ్ జిల్లా చీఫ్ కోచ్‌జూన్ గేలియేట్ రవాణా శాఖాధికారులు, తదితరులు పుష్పగుచ్చాలు అందజేస్తూ ఘన స్వాగతం పలికారు.

## అరకు కాఫీని ప్రశంసించిన ప్రధాని మోదీ

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త**

అరుకు వ్యాలీ కాఫీ స్థాయిని ప్రపంచస్థాయిలో విస్తృతం చేయడంలో గిరిజన సహకార సంస్థ (జీసిసి) కీలక పాత్ర పోషిస్తున్నదని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఆదివారం నాడు మన్‌కి బాత్ కార్యక్రమంలో దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అల్లూరి జిల్లా మన్యం ప్రాంతంలో గిరిజన సహకార సంస్థ ఎపి ప్రభుత్వ సహకారంతో గిరిజనులు సాగు చేస్తున్న అరుకువ్యాలీ కాఫీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. మన దేశంలో స్థానిక ఉత్పత్తులు ప్రపంచ స్థాయి గుర్తింపును సాధిస్తుండడం భారతీయలంతా గర్వించ దగ్గ విషయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అలాంటి ఉత్పత్తుల్లో అరుకువ్యాలీ కాఫీ ప్రథమ శ్రేణిలో వుంటుంది అన్నాఉ అల్లూరి సీతారామరాజు జిల్లాలో అరుక కాఫీని గిరిజనులు అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని, శ్రేష్టమైన అరోమా రుచి గల ఇక్కడ పండే అరుకు కాఫీ మంచి గుర్తింపు వుందని ప్రధాని అన్నారు. లక్షా 50 వేల మంది ఆదివాసీ కుటుంబాలు అరుకు కాఫీ సాగు, ఉత్పత్తి విక్రయాలతో ఆర్థిక సాధికారత సాధిస్తున్నారని అన్నారు. కాఫీకి గ్లోబల్ గుర్తింపు తీసుకరావడంలో విశేషమైన కృషి చేస్తున్న గిరిజన సహకార సంస్థ ఆదివాసీ రైతు సోదర, సోదరీమనునలను ఒక త్రాటిపైకి తీసుకువచ్చి, కాఫీ సాగుకు ప్రోత్సహిస్తున్నదని ప్రశంసించారు. ఈ ప్రక్రియలో గిరిజనుల ఆదాయం గణనీయంగా పెరగడంతో పాటు గౌరవనీయమైన జీవనాన్ని సాగిస్తున్నారని అన్నారు. చంద్రబాబుతో అరుక కాఫీ ని ఆస్వాదించాను. ప్రధాని మోదీ గతంలో విశాఖపట్నం సందర్శించినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి అరుకు కాఫీని ఆస్వాదించే అవకాశం లభించిందని ప్రధాని మోదీ మన్ కి బాత్‌లో గుర్తు చేసుకున్నారు. అప్పట్లో చంద్రబాబుతో కలిసి కాఫీ తాగుతున్న ఫోటోలను ప్రదర్శించారు అరుకు కాఫీకి ప్రపంచ స్థాయి అవార్డులు ఎన్నో వచ్చాయని అన్నారు. ఢీల్లీలో జరిగిన జి 20 సమ్మిట్ లో కూడా అరకువ్యాలీ కాఫీకి ప్రాచుర్యం లభించిందని అన్నారు. మీకు ఎప్పుడు వీలు దొరికినాఅరకు వ్యాలీ కాఫీ రుచిని ఆస్వాదించండి అని ప్రధాని మోదీ చెప్పారు గిరిజనుల ఆర్థిక సాధికారతకు ఊతమిస్తున్న అరకు కాఫీ, జిసిసి ఉపాధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టర్ జి సురేష్‌కుమార్ అల్లూరి జిల్లాలో అరకు వ్యాలీ సాగు గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం జిసిసి అందిస్తున్న ప్రోత్సహాన్ని ప్రధాని మోదీ మన్‌కి బాత్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించడం గర్వకారణంగా వుందని జిసిసి చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ జి సురేష్‌కుమార్ అన్నారు ప్రధాని స్ఫూర్తివంతమైన వ్యాఖ్యలు ప్రశంస గిరిజన కాఫీ రైతులకు , జిసిసి సిబ్బందికి, కాఫీ సాగుతో ముడిపడి వున్నఅన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది వర్గాల వారికి ఎంతగానో ఉతేజాన్ని ఉత్సాహాన్ని ప్రోత్సాహాన్ని ఇస్తుందని అన్నారు. గిరిజనుల ఆర్థిక సాదికారతకు అరుకు కాఫీ ఎంతగానో ఊతమిస్తున్నదని చెప్పారు.

## రహదారి ప్రమాద బాధితులను కాపాడండి

**మాధవధార, జూన్ 30, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ రహదారి ప్రమాద బాధితులను కాపాడాలని రవాణా, క్రీడల, యువజన శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం ఎయిరోపోర్టు మీటింగ్ హోల్లో ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాద బాధితులను వెంటనే కాపాడాలని తెలియజేశారు గుడ్ సమారిటన్ గైడ్ లైనస కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని , రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు గాయపడిన వ్యక్తులను వెనువెంటనే సమీపంలో ఉన్న ఆసుపత్రికి చేరవేయడం ద్వారా వారి కర్తవ్యం పూర్తవుతుందని సు ప్రీంకోర్టు తాజాగా ఆదేశాలు జారీ చేసిందన్నారు. అలాగే హాస్పిటల్లో ప్రమాద బాధితులను చేర్పిన వారిని, మిగతా వారిని ఎటువంటి ప్రశ్నలతో వేధించడం జరగదని రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టాలను నివారించడానికి గాయాలు తీవ్రత నుంచి బయటపడేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగా ప్రతి ఒక్కరిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం ప్రమాదం జరిగినప్పుడు వారిని ఆసుపత్రికి తీసుకువెళ్లడానికి ముందుకు వచ్చే వారికి 5వేలు పారితోషం అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం గుడ్ సమారిటన్ యొక్క ప్రదర్శన బోర్డులను విడుదల చేశారు. కార్యక్రమంలో రీజనల్ జే టిసిడాక్టర్ వి సుందర్, డిటిసి డాక్టర్ జి సి రాజరత్నం శ్రీకాకుళం డిటిసి ఏ చంద్రశేఖర్ రెడ్డి, విజయనగరం డిటిసి మణికుమార్ డిటిఓ అనకాపల్లి జి మనోహార్ ఆర్ టి ఓ లు ఆర్ సి శ్రీనివాస్, వి జయప్రకాష్ మోటరు వాహన తనిఖీ అధికార్లు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ -24 పోటీలు

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త**

విశాఖలో ఎంవీపీ ఏరినా లో జిల్లా పటేల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వార్షిక జిల్లా ఛాంపియన్ షిప్ ముగింపు వేడుకల్లో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు వంశీ బహుమతులు అందజేశారు. ఈ ఛాంపియన్ షిప్‌లో గెలుపొందిన విజేతలు రాష్ట్ర ఛాంపియన్ షిప్‌లో ఆడేందుకు అర్హత పొందారు. క్రీడాకారులను ప్రోత్సహించేలా జిల్లా స్థాయి ఛాంపియన్ షిప్‌ను నిర్వహిస్తున్న జిల్లా పటేల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నిర్వాహకులను ఈసందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో సీతంరాజు ఏపీటీఏ, పల్లా శ్రీనివాసరావు, కార్పొరేటర్ ఎస్ బి వి డి అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త**

భారత స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఆర్కేబీచ్‌లో ఉదయం 6 గంటల నుండి 7.30 గంటల వరకుపతంజలి యోగ సమితి ఉచిత యోగ శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో విశాఖ జిల్లా భారత స్వాభిమాన్ ట్రస్ట్ అధ్యక్షుడు టి.ఎన్.ప్రసాద్‌రావు మాట్లాడుతూ ఆరోగ్యంగా జీవించాలంటే యోగా ఒకటే సరైన మార్గం అన్నారు. శ్వాసపై ధ్యాన సంబంధిత ప్రాణాయామాలతో ఎన్నో రోగాలకు చెక్‌పెట్టే మార్గం యోగాలోనే సాధ్యమన్నారు. ఒక సంబంధిత వ్యాధి తగ్గాలి అంటే సంబంధిత యోగ సాధనలూ అవసరమన్నారు. ఆరోగ్యానికి ఎక్సర్‌సైజ్, కపాలభాతి, అనులోమ, విలోమ ప్రాణాయామం వంటివాటిని వివరించారు కీలకమన్నారు.ఆదివారం జరిగిన శిబిరంలో కృష్ణశ్రీ యోగిక్ జాగింగ్, శైలజ ప్రాణాయామాలు, వైకె ప్రభాకర్ కుర్చీని చేసేవి ఆసనాలు, నాగేశ్వరరావు సూర్యనమస్కారాలు చేయించారని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో నిత్యం యోగా చేసే సభ్యులు సుమారు 120 మందికి పైగా పాల్గొన్నారు. విశాఖ జిల్లాలో దశలవారీగా కొన్ని ప్రాంతాల్లో యోగా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యోగా గురువులు ఎస్.నాగేశ్వరరావు, వైకె ప్రభాకర్, సోమేశ్వరరావు, గణపతి, కామేశ్వరరావు, రెడ్డి, శైలజ, కృష్ణశ్రీ, కెఎం నాయుడు, తదితర గురువులు పాల్గొన్నారు.

## విశాఖ బీచ్‌లో రన్‌ఫర్ వికసిత్ భారత్

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త**

ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా సంస్థ 75 ఏళ్ళు పూర్తిచేసుకున్న సందర్భంగా చార్టర్డ్ అకౌంటెంట్లు (సిఎ) అంతా విశాఖ బీచ్ రోడ్డులో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. రన్‌ఫర్ వికసిత్ భారత్ పేరిట కాళీమాత గుడి నుంచి నినాదాలు చేసుకుంటూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ రన్ నిర్వహించారు. విశాఖ బ్రాంచి (ఎస్ఐఆర్‌సి) బ్రాంచి చైర్మన్ సిఎ అవిర్నాపాల్, ఎస్ఐసిఎసిఎ చైర్మన్ పి.లోకేష్ ఆధ్వర్యంలో చార్టర్డ్ అకౌంటెంట్లు దేశ గొప్పతనాన్ని చాటిచెప్పారు.స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు దాటుతున్న సందర్భంగా వికసిత్ భారత్‌ను తయారుచేద్దామంటూ ప్రతిన బూనారు. అనంతరం విద్యార్థులకు చెస్‌పోటీలు నిర్వహించారు. పలువురు చార్టర్డ్ అకౌంటెంట్లు పాల్గొన్నారు.

**-ఉత్సాహంగా 2కె రన్..**

అనంతరం సీనియర్లు, విద్యార్థులు 2కె రన్ నిర్వహించారు. సిఏలు, వారి కుటుంబ సభ్యులకు వివిధ పోటీలను సిఏ స్మృతి,పాపం,శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులు సిఏ అవిర్నా పాల్, వైస్‌చైర్మన్ సిఏ అంథవరపు శ్రీధర్ , సెక్రటరీ విద్యార్థుల సమాఖ్య బ్రాంచి అధ్యక్షులు సిఏ వి.లోకేష్, కోశాధికారి సిఏ పి.స్వరూప్, సంపాదకులు సిఏ గ్రంధి వాసుదేవమూర్తి, బెంబర్ సిఏ ప్రశాంత్ కుమార్ పండా, మహిళా మెంబర్స్, సిఏ విద్యార్థులు పాల్గొన్నారు. అవిర్నా పాల్ మాట్లాడుతూ సోమవారం 76వ రక్తదాన శిబిరం, మొక్కల నాటడం, పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ ఉంటుందన్నారు. సాయంకాలం వినోద కార్యక్రమాల్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. విశాఖ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం,పార్వతీపురం మన్యం,విశాఖ, అనకాపల్లి జిల్లాల సభ్యులు పాల్గొంటారన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త**

విశాఖ నగర పాలక సంస్థ కార్యాలయంలో అన్ని జోనల్ కార్యాలయాల్లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జూలై 1వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడునని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. కావున నగరంలో పారిశుద్ధ్యం పట్టణ ప్రణాళిక విభాగం మొక్కల విభాగం రెవెన్యూ యుసిడి, ఇంజనీరింగ్ మొదలగు విభాగాలకు సంబంధించిన సమస్యలను నగర ప్రజలు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరచవచ్చునని నగర ప్రజలకు ప్రత్యేక ప్రకటన తెలిపారు.

## పింఛన్ల పండుగలో భాగస్వాములు కావాలి

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభం కానున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పండుగలో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజలకు ధన్యావాదాలు తెలియజేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐదు అంశాలు పై తొలి సంతకం చేశారు. రేపటి నుంచి పెన్సన్ పండుగ రాష్ట్రంలో మొదలు అవుతుందని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు 98శాతం పథకాలు అందాయి అన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా దోచుకున్నారు.జగన్‌కి ఆఖరి ఎన్నికలు అయ్యిపోయాయి అని వ్యాంగ్యంగా వ్యాఖ్యానించారు. మూడువేల పెన్షన్‌ను నాలుగు వేలు చేసి పండుగ జరుపుకుంటున్నాము అని తెలిపారు. ప్రతి వార్డులో పెన్షన్‌పండుగ వాతావరణం లో కూటమి నేతలు నిర్వహిస్తారు అని చెప్పారు. నూట ఎనబై మూడు అన్న కాంటీన్లు సిద్ధం చేశామని అవి సెప్టెంబర్ నుంచి ప్రారంభిస్తాం అని తెలిపారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అక్రమాలు మీదు దృష్టి పెడతాం అని చెప్పారు. దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ అస్సాం గణపరిషత్‌లా వైసీపీ అయిపోతుంది. ఓడినా జగన కడప నుంచి హెలికాఫ్టర్ లో బెంగళూరు ఎళ్లారు. దర్పం తగ్గించుకోలేదు అని అన్నారు. కూటమి మీద శాపాలు పెడుతున్నారు. ఏయూ వీసీ ప్రసాదరెడ్డి రాజీనామా చేశారు. ఇక ఏసిఏ క్రికెట్ ప్రక్షాళన చెయ్యాలి కార్యదర్శి గోపినాధ్ రెడ్డి క్రికెట్ ను అడ్డు పెట్టుకుని ఆస్తులు అడ గోలుగా సంపాదించారు. పూర్తిగా గోపీనాధ్ రెడ్డి వెలుగు లోకి రాలేదు అని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి ఎర్నాగుల జగదీష్, దొన్ను దొర, పొడుగు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విశాఖ సీపీగా శంకబ్రత బాగ్చి బాధ్యతల స్వీకరణ

**విశాఖక్రైమ్, ప్రభాతవార్త**

విశాఖ నగర పోలీస్ కమిషనర్‌గా శంకబ్రత బాగ్చి ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించనున్నారు 1996వ బ్యాచ్‌కు చెందిన శంకబ్రత బాగ్చి 1997లో ప్రొబేషనరీగా పోలీస్ శాఖలో చేరారు ఢిల్లీ కోల్‌కత్తా, ఉమ్మడి ఏపీలో ఆయన పలు హెూదాల్లో పనిచేశారు. సీబీఐ జేడీ గా అనేక కీలక కేసుల్ని దర్యాప్తు చేపట్టారు గ్రైహౌండ్స్లో అసాల్ట్ కమాండర్ జమ్మలమడుగు ఏఎస్పీగా కడప ఓఎస్ఓ గా కొల్కతాలోని సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ నిజామాబాద్ ఎస్పీగా ఏపీఎస్పీ ఒకటో బెటాలియన్ అదనపు డీజీగా ఇంటెలిజెన్స్ అదనపు డీజీగా విజిలెన్స్ విభాగ డీజీగా పర్సనల్ అడ్మిన్ శాంతిభద్రతల విభాగ అదనపు డీజీగా ఫైర్ డీజీగా ఏపీ ఇన్చార్జి డీజీపీగా బడ్డీ కొన్నాళ్లు పనిచేశారు. ఎక్కడ, ఏ విధులు నిర్వహించినా ఆ విబాగాన్ని బట్టీ పరుగులు పెట్టించేవారు కీలక కేసుల్ని బట్టీ పరుగులు పెట్టించేవారు కీలక కేసుల్ని దర్యాప్తు చేపట్టి ఎన్నో పెండింగ్ కేసుల్ని పరిష్కరించగలిగారనే పేరొందారు బాలిక అనుమానాస్పద మృతి కేసులో ఏడాదిన్నర క్రితం విశాఖనార్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు ఓ బాలిక అనుమానాస్పద మృతి కేసులో ఏడాదిన్నర క్రితం విశాఖఫోర్ట్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఓ బాలిక అనుమానాస్పద మృతి కేసులో ఇక్కడి సిబ్బంది నిర్లక్ష్యాన్ని శాంతిభద్రతల అదనపు డీజీగా బడ్జీ పరుగులు పెట్టించారు. బాలిక మృతిపై ఆమె తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యంపై ఫిర్యాదిస్తే పట్టించుకోకుండా వైద్యులిచ్చిన సర్టిఫికేట్ ఆధారంగా సీఐ, ఎస్ఐలు కేసు మోదు చేసిన విషయం అప్పట్లో సంచలనం కలిగించింది. దీంతో బాలిక తల్లిదండ్రులు తమ కుమార్తె మరణానికి పోలీసుల నిర్లక్ష్యమా ఉందంటూ కోల్‌కత్త పోలీసులకు ఫిర్యాదు చేయగా జీరో ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేసి విశాఖకు కేసును బదలాంయించారు. దీంతో బాలిక తల్లిదండ్రులు తమ కుమార్తె మరణానికి పోలీసుల ఫిర్యాదు చేయగా జీరో ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేసి, విశాఖకు కేసును బదలాయించారు. దీంతో ఏపీ పోలీస్ శాఖ ఉన్నతాధికారులు కూడా అప్రమత్తమై బడ్జీని విశాఖ పంపించారు కళాశాల యాజమాన్యం వద్ద లంచం తీసుకుని పక్కదోవ పట్టించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి కాబట్టి ఇక్కడే మూ్రడోజుల పాటు స్థానిక ఏసీపీ సమక్షంలో కేసును మార్పు చేయించారు. ఐపీసీ 306(హత్యకారణం) సెక్షన్ వేయించి కళాశాల నిర్వాహకుల్లో ఇద్దర్ని విఆర్ కు పంపించారు. విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరిస్తారన్న శంకబ్రత బాగ్చి నగర్ పోలీస్ కమిషనర్‌గా రావడంతో శాంతిభద్రతలు మరింత మెరుగుపడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## విషం సేవించిన ఇద్దరు బాలికలు... చికిత్స పొందుతూ ఒకరు మృతి

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎంవిపి ద్వారకా పోలీస్ స్టేషన్లు పరిధికి చెందిన వరుసకు అక్కాచెల్లెళ్ళు అయిన ఇద్దరు బాలికలు విషం సేవించారు. వీరిలో ఒక బాలిక ఆదివారం ఉదయం మృతి చెందగా, మరో బాలిక కెజిహెచ్‌లో చికిత్స పొందుతోంది కెజిహెచ్ వద్ద వీరి బంధువులు మీడియాకు తెలిపిన సమాచారం ప్రకారం ధూళి పైడితల్లి, ధూళి రాము అన్నదమ్ములు విజనగరం జిల్లా దత్తి రాజేరు మండలం చినకాదకు చెందినవారు ఉపాధి కోసం వీరు నగరానికి వచ్చిగత కొంతకాలంగా ఇక్కడే ఉంటున్నారు ధూళి పైడితల్లి కుమార్తె ధూళి సుశీల (17) ధూళి రాముకుమార్తె, ధూళి కళ్యాణి (14) అను ఇద్దరు బాలికలు వరుసకు అక్కచెల్లెలు వీరిలో సుశీల మద్దిలపాలెం చైతన్యనగర్‌లో నివసిస్తుండగా ఆమె శనివారం రాత్రి 10గంటల ప్రాంతంలో గురుద్వారా సమీపంలోని సిక్కు దేవాలయం ప్రాంతంలో విషం సేవించింది. ప్రాణాపాయంలో ఉనన ఆమెను స్థానికులు గుర్తించి కెజిహెచ్ కు తరలించారు. ఆమె కు వరుసకు సోదరి అయిన కళ్యాణి సీతమ్మధార లోని అక్సిజన్ టవర్ లో నివసిస్తుంది ఆమో కూడా శనివారం రాత్రి 8.30గంల ప్రాంతంలో ఇంటివద్ద ఉండగా విషం సేవించింది బంధువులు గుర్తించి ఆమెను కెజిహెచ్ కు తరలించారు. భవనగర్‌వార్డులో చికిత్స పొందుతున్న వీరిలో అక్కసుశీల ఆదివారం ఉదయం పదిగంటల ప్రాంతంలో మరణించింది. వరుసకు అక్క చెల్లెలు ఆయన ఇద్దరూ విషం సేవించడానికి గలఅసులు కారణాలు తెలియనప్పటికీ బంధువులు చెప్పిన దానిని బట్టి వీరిద్దరికీ ఒక అన్నయ్య ఉన్నారు. ఆయన ఈ ఇద్దరితో గత కొంతకాలంగా మాట్లాడటం మానేశాడు. దీంతో వీరద్ధరూ త్రీవ మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లుగా వారుతెలిపారు. ఈ సంఘటనలో ఒకటైన చైతన్యనగర్ ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండగా మరొక సంఘటన ద్వారక పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంది. దీంతో రెండు స్టేషన్లలో కేసులు నమోదు చేసి పోలీసు దర్యాప్తు చేస్తున్నారు.

## అట్టహాసంగా ఏపిఎల్ క్రికెట్ లీగ్ ప్రారంభం

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త**

గ్రామీణ స్థాయిలో ఎంతో మంది ఆణిముత్యాలు ఉన్నారని అలాంటి వారిని వెలికి తీసేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఒక మంచి వేదికని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. డా.వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) మూడవ సీజన్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది ప్రారంభోత్సవ కార్యక్రమానికి క్రీడల శాఖమంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాది మంది ప్లేయర్లరకు ఏపీఎల్ ఒక సువర్ణావకాశం అన్నారు. ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల నుంచి యువతను ప్రోత్సహించాలనేదే ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అన్నారు. క్రీడాకారలు ను ప్రభుత్వ పరంగా ఆర్థికంగా ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నాం ఏసీఏ కార్యదర్శి ఎస్ ఆర్ గోపినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీఎల్ ద్వారా ఆంధ్ర క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి తీసుకురావడమే ఏసీఏ లక్ష్యం అన్నారు. ప్రతిభ కలిగిగుర్తింపులేని గ్రామీణ ప్రాంత క్రికెటర్లు కోసం రైజింగ్ స్టార్స్ పేరుతో ఒక చక్కటి వేదిక కల్పించి ఏసీఏ విడుదల చేసిన వేలం అర్హత జాబితాలో లేని దాదాపు 3వేల మంది ఆటగాళ్లకు ట్రయిల్స్ నిర్వహించి ప్రతిభ చూపిన 21మందికి ఏపీఎల్ లో స్థానం కల్పించామన్నారు. వీరిలో ఏడుగురిని ఫ్రాంఛైజర్లు వేలం పాటలో కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఏసీఏ ప్రెసిడెంట్ శరత్ చంద్రారెడ్డి, ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మణ మాంఛో ఫెర్రర్, ఇన్‌చార్జి కలెక్టర్ కె మయూర్ అశోక్ మాజీ ఎంపీ బీసీసీఐ మాజీ ఉపాధ్యఉడు గోకరాజు గంగరాజు, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, విశాఖ ఎంపీ ఎం శ్రీభరత్ విజయవాడ ఎంపీ కేశినేని శివనాధ్, జీవీఎంసీ మేయర్ జి హరివెంకటకుమారి, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి విష్ణుకుమార్‌రాజు పాల్గొన్నారు.

## విశాఖ నుంచే ఉచిత బస్సు పథకం

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త**

విశాఖ నుంచే ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తామని రవాణాశాఖ మంత్రి రామప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ పథకం అమలు చేస్తున్న తమిళనాడు, తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించి అధ్యయనం చేస్తామన్నారు. గత వైసీపీ సర్కారు ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిగా వీలనం చేయలేదని మంత్రి విమర్శించారు. సిబ్బంది ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా ఆర్టీసీని ప్రక్షళాన చేస్తామని స్పష్టం చేశారు ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడతామని తెలిపారు.

## త్రైతసిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

**ఆనందపురం, జూన్ 30, ప్రభాతవార్త**

మండలంలోని గొట్టిపల్లి వెంకటాపురం చందక గ్రామాలలో ఆదివారం త్రైతసిద్ధాంత ప్రబోధ సేవా సమితి విజయరాంపురం కమిటీ సభ్యులు ప్రచారం నిర్వహించారు. జీవాత్మ ఆత్మ, పరమాత్మఅనే మూడు ఆధ్యాత్మికలు అతి ముఖ్యమైన అని అన్నారు. మద్యాత్మ ఆలోచనలతో ధర్మములు స్థాపన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హిందూ జ్ఞాన వేదిక కమిటీ అధ్యక్షుడు కె త్రినాధరావు వి శ్రీనివాస్ భవాని అంకమ్మ , తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దంపతులకు ఘన సన్మానం

**రాజవొమ్మంగి, జూన్ 30, ప్రభాతవార్త**



తంటికొండ పంచాయతీలో గల నాలుగు గ్రామాల ప్రజలు, ఉద్యోగులు ఆదివారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త తెలుగు యువత అధ్యక్షులు విజయ్‌బాస్కర్‌లను ఘనంగా సన్మానించారు. తంటికొండ, వట్టిగడ్డ, ఎర్రంపాడు గ్రామాల్లో ఎమ్మెల్యే దంపతులకు శాలువాలను కప్పి పూలమాలలను వేసి సత్కరించారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన గింజర్తి గ్రామంలో సాంప్రదాయ నృత్యాలతో ఎమ్మెల్యే దంపతులకు గ్రామస్థులు, ఉద్యోగులు ఘనస్వాగతం పలుకుతూ పూలవర్షంతో ఆహ్వానించారు. ఎమ్మెల్యే దంపతులకు పూలమాలలు వేసి శాలువాలను కప్పి జ్ఞాపికలను అందించి సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ ప్రజాసంక్షేమానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాకు ఈఅవకాశం కల్పించారన్నారు. విజయానికి కారణమైన చంద్రబాబుకుతో బాటు తనకు మెజార్టీ ఫలితాన్ని అందించిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. గింజర్తి గ్రామంలో రామాలయం, పొలాలకు వెళ్ళే రహదారి, త్రాగునీటి పథక సమస్యలను చెప్పారని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. వర్షాలు తీవ్రంగా కురుస్తున్న నేపద్యంలో విలీన మండలాల్లో ప్రజలు వరదలను ముంపుకు గురయ్యే అవకాశం ఉందని, వారిని మనమందరమూ కలిసికట్టుగా ఆదుకొందామన్నారు. కార్యక్రమంలో నాలుగు గ్రామాలకు చెందిన ప్రజలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోలవరం జాప్యంలో కేంద్రప్రభుత్వ జాప్యం తేల్చండి

**రాజవొమ్మంగి, జూన్ 30, ప్రభాతవార్త**



పోలవరం జాప్యంలో కేంద్ర ప్రభుత్వ జాప్యాన్ని తేల్చాలని, పునరావాసంపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని గిరిజన సంఘంరాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు డిమాండ్ చేసారు. రాజవొమ్మంగి స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో గిరిజన సంఘ రంపచోడవరం జిల్లా అధ్యక్షులు ఈ.సిరి మల్లెరెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు.ఒకేసారి నిర్వాశితులకు పరిహారాన్ని ఇవ్వాలన్నారు. గత పదేళ్ళలో పోలవరం జాప్యంపై స్పష్టత వెల్లడించా లన్నారు. ఆదివారం పోలవరం ప్రాజెక్టుపరిశీలనకు వచ్చిన అంతర్జాతీయ నిపుణులబృందం ప్రాజెక్టు ఎగువ, దిగువ కాపర్‌డ్యామ్‌లు, డయాఫ్రమ్ వాల్, ప్రధాన డ్యామ్ నిర్మాణ ప్రాంతాలను పరిశీలించి జలసంఘ నిపుణులుతో చర్చించి నివేదికను ఇవ్వనున్న నేపద్యంలో ప్రాజెక్టు ఆలస్యంతో బాటు ప్రజాధనం దుర్వినియోగం అవ్వడానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని రామారావు అన్నారు.గిరిజనసంఘ నేతలు ఆవుల ధర్మారెడ్డి, గడుతూరి మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

## అరకు కాఫీకి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చింది చంద్రబాబే

### అరకు కాఫీపై ప్రశంసించిన ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు:

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్:

**పాడేరు, జూన్ 30, ప్రభాతవార్త**



దేశ రాజధాని ఢిల్లీలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 111వ ఎపిసోడ్లో ప్రధాని మోదీ అరకు కాఫీ ప్రస్తావన తెచ్చారు.దేశంలోని అనేక ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉంది. అలాంటి వాటిలో అరకు కాఫీ ఒకటి. ఎ పీ అల్లూరి జిల్లాలో 1.5 లక్షల మంది గిరిజనులు పండిస్తారనీ.దీని రుచి, సువాసన అద్భుతం. గతంలో విశాఖ పర్యటనలో సిఎం చంద్రబాబుతో కలిసి కాఫీ రుచి చూశారని ఎన్నో గ్లోబల్ అవార్డులు పొందిన ఈ కాఫీ ఢిల్లీ %+%20 సమ్మిట్లోనూ ప్రాచుర్యం పొందింది అని చెప్పారు.అరకు కాఫీలో ఉన్న ప్రాముఖ్యతను గడిచిన వైసిపి ప్రభుత్వం లో అరకు కాఫీ కోసం వాటి ఉప్పత్తులు కోసం గాని ఎక్కడా ప్రస్తావన లేదని అన్నారు అరకు కాఫీ ప్రాముఖ్యతను చాటి చెప్పి ప్రశంసించిన ప్రధాన మంత్రి కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని మాజీ మంత్రి టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అరకు కాఫీ ఉత్పత్తికి రైతులకు పూర్తి సహకారం అందిస్తూ అరకు కాఫీని దేశం అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని అనేక సందర్భలో అరకు కాఫీ కోసం నాణ్యతగా ఉన్న కాఫీ దేశంలో ఉన్న కాఫీలో నాణ్యత గల కాఫీ అరకు కాఫీ అని అనేక సందర్భలో ప్రస్థావించిన ఘనత చంద్రబాబుదేనని భవిష్యత్తులో రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాధ్యత తీసుకుంటుందని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆశభావం వ్యక్తం చేశారు

## విధి నిర్వహణలో నిస్వార్ధమైన సేవలకు నిదర్శనం ...

**ముంచంగిపుట్టు మండల గిరిజన సహకార సంస్థ బ్రాంచ్ మేనేజర్ చెట్టి. మోహన్.......... ..**

**పదవీ విరమణ చేసిన జిసిసి మేనేజర్ మోహన్ రావు సేవలను కొనియాడిన పాడేరు గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్... డి సింహాచలం........**





**ముంచంగిపుట్టు, జూన్ 30, ప్రభాతవార్త**

విధి నిర్వహణలో నిస్వార్ధమైన సేవలకు నిదర్శనం ముంచంగిపుట్టు మండల గిరిజన సహకార సంస్థ బ్రాంచ్ మేనేజర్ చెట్టి. మోహన్ రావని పాడేరు గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ డి సింహాచలం ఆదివారం పదవి విరమణ పొందిన ముంచంగిపుట్టు బ్రాంచ్ మేనేజర్ చెట్టి. మోహన్ రావు సేవలను ఆయన కొనియాడారు. మండల కేంద్రంలో ఆదివారం స్థానిక గిరిజన సహకార సంస్థ లో మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన చెట్టి మోహన్, ఆయన సతీమణి సుబ్బలక్ష్మిలకు జిసిసి ఉద్యోగులు కుటుంబ సభ్యులు ఆత్మీయులు ఆత్మీయ వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉద్యోగులు కుటుంబ సభ్యులు వివిధ పార్టీల నేతలు పలువురు అభిమానులు వారికి దుస్సాలు వాళ్ళు కప్పి జ్ఞాపికలు అందించి గజమాలతో ఘనంగా సత్కరించారు జిసిసిలో ఆయన వివిధ స్థాయిల్లో 38 సంవత్సరాల పాటు ఎనలేని సేవ చేసి ఎక్కడ మచ్చ లేకుండా పదవి విరమణ పొందడం ఎంతో సంతోషకరమని డిఎం సింహాచలం అన్నారు. ఆయన 38 సంవత్సరాల పాటు సేల్స్ మాన్ స్థాయి నుండి వివిధ స్థాయిల్లో చేసిన సేవలపై పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా పాడేరు జిసిసి డిఎం డి సింహాచలం మాట్లాడుతూ గత 308 సంవత్సరాలకు పైగా గిరిజన సహకార సంస్థలో అంకితభావంతో పనిచేసే ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని అందరి మన్ననలను పొంది మేనేజర్ మోహన్ ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆయన కోరారు జిసిసికి ఆయన అందించిన సేవలు మరువలేనివని ప్రతి ఒక్క ఉద్యోగి ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని డిఎం సింహాచలం అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ సర్పంచులు సుభాష్ కర్ర త్రినాథ్ బాబురావు మరియు పాండురంగ స్వామి, తో పాటు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు, ముంచిన్పుట్ మండల గిరిజన సహకార సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కొణతాల రామకృష్ణ ను కలసిన జనసేన నాయకులు...

**నక్కపల్లి, జూన్30, , ప్రభాతవార్త**



రాష్ట్ర మాజీ మంత్రి జనసేన పార్టీ అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ను మర్యాదపూర్వకంగా అనకాపల్లి పార్టీ కార్యాలయంలో మండలానికి చెందిన పలువురు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు కలిశారు. రామకృష్ణ లను కలసిన వారిలో నక్కపల్లి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోసూరు నాని బాబు, యాదవ్ సంఘం నాయకులు పంపన బోయిన శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## అమ్మవారి దర్శనానికి భక్త జనం..

**పాడేరు, జూన్ 30, ప్రభాతవార్త**



పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు ఆదివారం ఉదయం నుంచి బారులు తీరారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు.భక్తులు అధిక సంఖ్యలో రావడం తో అమ్మవారి ఆలయం కిటకిట లాడింది.

# మెగా వైద్య శిబిరం

బలిజిపేట, జూన్ 16, ప్రభాతవార్త



బలిజిపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం విశాఖపట్నం అనిల్ నీరుకొండ ఆసుపత్రి బలిజిపేటలోని నాయుడు డాక్టర్ ప్లాజా ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ఎన్డీఏ ఎమ్మెల్యే బోనె విజయచంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించేందుకు తన వంతుకృషి చేస్తానని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. అలాగే మారుమూల ప్రాంతాల్లో ఇటువంటి వైద్య అందే అవకాశం ఉందని అన్నారు మరిన్ని శిబిరాలు నిర్వహించి పలువురు ఆదర్శంగా నిలవాలని శిబిర నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వైద్య నిర్వాహకులు పాల్గొన్నారు.

# పింఛన్లు పండుగకు ఏర్పాట్లు పూర్తి

మక్కువ,జూన్ 16, ప్రభాతవార్త

మండలంలోని కవిరిపల్లి పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ భరోసా చంద్ర పెన్షన్ పండుగ కార్యక్రమం రాష్ట్ర గిరిజనశాఖ మంత్రి స్త్రీ,శిశు శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తన సొంత గ్రామమైన కవిరిపల్లిలో ఇంటింటికి వెళ్ళి పెన్షన్ కారనక్రమం సోమవారం 12 గంటలకు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. మూడు నెలలు బకాయితో పాటు ఏడు వేల రూపాయలను మొత్తం చెల్లించనున్నట్లు ఆమె తెలిపారు. అవ్వాతాతలకు పింఛన్ కానుకలతో ప్రభుతస్వ హామీల అమలుకు శ్రీకారం చుట్టామన్నారు.

# మంత్రి లోకేష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన గొంపకృష్ణ

శృంగవరపుకోట, జూన్ 16, ప్రభాతవార్త



అమరావతిలో ఐటి, విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌బాబు గొంపకృష్ణ మర్యాద పూర్వకంగా కలుస్తున్నారు. రాష్ట్రంలో కూటమి విజయం అలాగే మంగళగిరిలో లోకేష్‌బాబు బారీ మెజారిటీతో విజయం పట్ల లోకేష్‌బాబుకు గొంపకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎస్.కోట నియోజకవర్గంలో కూటమి ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి గెలుపునకు కృషి చేసినందుకు లోకేష్‌బాబు గొంపకృష్ణను అభినందించినట్లు తెలిసింది. గొంపకృష్ణ టీడీపీ పార్టీలో చేరినప్పటి నుంచి లోకేష్‌బాబు అంటే ఆయనుక అపారమైన గౌరవం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఈ కార్యక్రమంలో గొంపకృష్ణ వెంట పలువురు నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రూ.4వేలు పింఛన్ పంపిణీ

## బకాయిలతో సహ ఎన్టీఆర్ భరోసా చెల్లింపు

విజయనగరం, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తొలి సంతకం చేసిన పింఛన్ల పెంపు నేటి నుంచి అమలోశులకి వస్తోంది. సోమవారం ఉదయం 6 గంటల నుంచే పెరిగిన పింఛన్ ఇంటింటికి పంపినీ ప్రారంభమవుతంది. దీనికోసం జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లను చేసింది. సచివాలయ సిబ్బందితో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఇంటింటికి వచ్చి పింఛన్ సొమ్ము పంపిణీ చేయనున్నారు. మొదటిరోజే లబ్దిదారులందరికీ పింఛన్ అందించాలన్న ఉద్దేశ్యంతో దానికి అనుగుణంగా ప్రణాళికను రూపొందించారు. ఎన్టీఆర్ భరోసాగా పేరు మారిన ఈ పథకం కింద చెల్లించే సామాజిక పింఛన్ మొత్తం బారీగా పెరిగింది. రూ.మూడు వేల నుంచి ఒకేసారి రూ. నాలుగు వేలకు పెరిగింది. పింఛన్ పెంపును 2024 ఏప్రిల్ నుంచి వర్తింపజేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో, మూడు నెలల బకాయితో కలిపి ఈ నెల ఒకే విడతగా ఏడు వేలు చెల్లించనున్నారు. ఈ ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా జిల్లాలో 2,81,713 మంది పేదలకు లబ్ది చేకూరుతోంది. పింఛన్ పెంపు వల్ల వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మతస్య కారులు, చర్మకారులు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు, రంగస్థల కళాకారులు, హిజ్రాల్లో సంతోషం వెల్లివిరిస్తోంది. వీరికి మూడు నెలల బకాయిలతో కలిపి ఈ జూలై 1 నుంచి పింఛణ్ అందుతుండటంతో వీరి ఆనందానికి అవధలు లేకుండా పోయింది. దివ్యాంగులకు ఇచ్చే పింఛన్‌ను రూ. మూడు వేలు నుంచి కనీవినీ ఎరుగనీ రీతిలో ఏకంగా ఆరు వేలకు పెంచారు. వీరికి కూడా నేటి నుంచి ఈ పెంపు వర్తిసుతుది.

**పంపిణీకీ ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్**

జిల్లాలో సోమవారం ఉదయం 6 గంటలు నుంచే పింఛన్ పంపిణీ ప్రారంభమవుతుంది. దీనికోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేశాం పింఛన్ సొమ్ము కూడా ఆయా అధికారుల వద్ద ఇప్పటికే పంపిణీకి సిద్దంగా ఉంది. మొదటి రోజు శతశాతం పంపిణీ పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం దీనికోసం జిల్లాస్థాయిలో ఒక మోనటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసి, పింఛన్ పంపిణీని పర్యవేక్షిస్తాం

# ఉత్తరాంధ్ర ఐటీ రంగం విస్తరించడానికి కృషి

భోగాపురం జూన్ 16, ప్రభాతవార్త




ఉత్తరాంధ్ర ఐటి రంగం విస్తరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే లోకం మాధవి అన్నారు. ఆదివారం విశాఖపట్నంలో జరిగిన ఐటిఎఎపి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. తద్వారా ఐటీ రంగలో ఉపాధి అవకాశాలు ఎక్కువ మందికి అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది

రామభద్రపురం జూన్ 16, ప్రభాతవార్త



విద్యార్థులకు క్రమశిక్షణతో పాటుగా విద్యాబుద్దులు చెప్పిన హెచ్ఎం చెల్లూరు పోలయ్య పదవీ విరమణ చేయడంతో సిబ్బంది ఆయనకు దుశ్శాలువ కప్పి ఘన సత్కారం చేశారు. ఆదివారం ఈ కార్యక్రమంలో నెరల్లవలస జిటీడబ్యూఏ స్కూల్ హెచ్ఎం చెల్లూరు పోలయ్యకు పాఠశాల సిబ్బంది వీడ్కోలు పలికారు. ఈ సందరన్బంగా హెచ్.ఎం మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారావు, సోములు, సతీష్ మంజుల, సురేష్ ఇంకా టీచింగ్ స్టాప్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నెం. 20 షాపు అద్దెలో భారీ కుంభకోణం


సాలూరు, జూన్ 16, ప్రభాతవార్త



సాలూరు మున్సిపల్ కాంప్లెక్స్‌లో ఉన్న 20వ నెంబర్ షాప్ అద్దె విషయంలో బారీ కుంభకోణం జరిగిందని దీనిపై సిబిఐకి ఫిర్యాదు చేస్తామని వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మండి పడుతున్నారు. మున్సిపల్ అధికారులు బాధ్యతారహితంగా వ్యహరించడంతో రంగంలోకి దిగిన వైస్ చైఋన్ దీప్తి, అప్పలనాయుడు, కౌన్సిలర్లు రాపాక మాధవరావు, గిరి రఘు వెంకటరమణ, షాపు అద్దె విషయం తెల్చాలని నినన జరిగిన కౌనిసల్ సమావేశంలో ధ్వజమెత్తారు. షాప్ ఇద్దరి తీసుకున్న యజమాని దగ్గర నుంచి ఎందుకు అద్దె డబ్బులు వసూలు చేయడం లేదని అధికారులను నిలదీశారు. దీంతో మున్సిపల్ మేనేజర్ రాఘవచార్యులు, ఆరఆ్ఐ శ్రీనివాసరావు సమాధానం చెపపలేక మిన్నకుండిపోయారు. కొన్ని నెలల కిందట ఈ షాపు అద్దె విషయంపై స్వచయంగా అధికారులతో కౌన్సిలర్లు ప్రతీ పరిశీలనకు వెళ్ళినప్పుడు షాపు ఒక వ్యాపారికి కేటాయించినట్లు 10వేలు రూపాయల చెల్లింపునకు సంబందించి రశీదులు ఉందని తెలిపింది. నిజం చెప్పాలంటే ఆ యజమానికి షాపు అద్దెకి తీసుకున్నప్పటి నుంచి సుమారు 11 లక్షలు అద్దె బకాయి మున్సిపాలిటీ ఖాజానకు చేరాలి. దీనికి సమాధానం మున్సిపల్ అధికారులు చెప్పకపోవడంతో భారీ కుంభకోసం జరిగింది. అర్థమవుతుంది. ఈ విషయం తేల్చకపోతే స్వయంగా వైస్ చైర్మన్ కౌన్సిలర్లు ఏసీబీకీ ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# సీపీఎం పార్టీ పరామర్శ

బలిజిపేట, జూన్ 16, ప్రభాతవార్త



మండలంలోని సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు వంజరాపు సత్యంనాయుడు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసుకుని మన్యం జిల్లా సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు మూడడ్ల కృష్ణమూర్తి, పార్టీ జిలాన కార్యదర్శి రెడ్డి వేణు, సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి యమ్మల మన్మధరావు, సిఐటియు కోశాధికారి గొర్లె వెంకటరమణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్ష్మనాయుడు శ్రామిక మహిళా నాయకులు వి.ఇందిరా, ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవిలు పరామర్శించారు

# యోగా జీవితంలో ఒక భాగం కావాలి...

చీపురుపల్లి, జూన్ 16, ప్రభాతవార్త



చీపురుపల్లి ప్రభుత్వ జీవీర్ కళాశాలలో క్రీడా మైదానం ఆవరణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలో శిక్షణ తీసుకుంటున్న యువతకు ఆదివారం నాడు ఆశయ యూత్ అసోసియేషన్ చైతన్య యోగా సెంటర్ వారి ఆధ్వర్యంలో యువతకు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివారం శ్రీ చైతన్య యోగా సెంటర్ నిర్వహిస్తున్న మహిళా నిపుణులు గవిడి సుజాత హాజరయ్యారు. యువతకు యోగా మేడిటేషన్ ద్వారా అనేక విషయాలు యుతవకు వివరించారు. ఈ విధంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు క్రమ తప్పకుండా యోగా చేయాలని యోగ ద్వారా మానసికంగా ఉంటంతో పాటు మైండ్ పవర్ పెరుగుతుంది. అసనాలు శ్వాస క్రియ మెడిటేషన్ యువతతో నేర్పించారు. ప్రతి రోజు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అద్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని కష్టపడి తత్వం ఉండాలని అనుకున్న లక్ష్యం సాధించాలంటే సాధన చేయాలని ఒక గమ్యం చేరాలంటే ఏన్నో ఎదర్కొంటు మనం అనుకుంది. సాధించాలని అందుకు యోగా చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రంలో కోచ్ బి.నవీననయువత పాల్గొన్నారు.

# రాష్ట్ర నేత్ర వైద్య అధికారుల సంఘం కార్యదర్శిగా జీరు నగేష్ రెడ్డి

పార్వతీపురం, జూన్ 16, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రొగెసివ్ ఆప్తలమిక్ ఆఫీసర్స్ పెడరేషన్ అసోసియేషన్ ఎన్నికలు రాష్ట్ర పరిశీలకులు ప్రసన్నకుమార్, బాల గంగాధరరాజు ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ప్రక్రియలో రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న నేత్ర వైద్య అధికారులు అందరూ ఎన్నికలో పాల్గొని రాష్ట్ర అధ్యక్షుడుగా డాక్టర్ రోణంకి వెంకటరమణ (శ్రీకాకుళం జిల్లా), కార్యదర్శిగా డాక్టరనజీరు నగేష్‌రెడ్డి (పార్వతీపురం మన్యం), ఉపాధ్యక్షుడుగా డాక్టర్ మనీష్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడుగా సత్యనారాయణ,కోశాధికారిగా రామచంద్రరావు, సంయుక్త కార్యదర్శులుగా లక్ష్మినారాయణమూర్తి, సుధాకర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా హెర్ష్, ఇందిరా, రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కార్యదర్శి నగేష్‌రెడ్డి తెలిపారు. ఈ సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగస్తులకు ప్రభుత్వం ద్వారా అనేక నిర్మాణాత్మకమెన ఫలితాలు అందించారు. ఈ ఎన్నికలు, సమావేశం మీడియా కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించినట్లు తెలిపారు.

# నేడు ఎమ్మెల్యే పెన్షన్ల పంపిణీ

కురుపాం, జూన్ 16, ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గంలో కేంద్రంలో కురుపాం ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. కురుపాం పంచాయతీ మంత్రినివలసలో పంపిణీ చేస్తున్నట్లు టీడీపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోళ్ల దృష్టికి విద్యుత్ శాఖ మీటర్ రీడర్స్ సమస్య

లక్కవరపుకోట, జూన్ 16, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని విద్యుత్‌శాఖలో పని చేసే బిల్ రీడర్స్ తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే కోళ్ళ ద/ష్టికి తీసుకొచ్చారు. ఎలనకోట మండల కేంద్రంలో గల ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి నివాసంలో ఆదివారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ శాసనసభ్యురాలుగా గెలుపొందినందుకు శుభాకాంక్షలు తెలియజేసి వారి సమస్యల మీద వినతి పత్రం అందజేశారు. విద్యుత్ మీటర్ రీడర్ కార్మికులుగా గత 10 నుంచి 20 సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలో పని చేస్తున్నామని, 2018లో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు మా సమస్యలను వివరించగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అలాగే అప్పటి ఇందన శాఖ మంత్రిత్వశాఖ మంత్రి కళావెంకటరావు విద్యుత్ సంస్థలో పని చేస్తున్న మీటర్ రిజిష్టర్‌ను రీడింగ్‌తోపాటు బిల్ కలెక్షన్ కూడా చేస్తూ నెల రోజులు పనిని కల్పించి విధంగా జీవో ఇవ్వడం జరిగింది కాని దురద/ష్టవశాత్తూ అప్పటి ప్రభుత్వం మారడంతో మాకు కష్టాలు మొదలయ్యాయని టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన పనిచేయదని వైసిపి ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఉద్యోగభద్రత కల్పించి నెలవారీ వేతనాలు అమలయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సూరినాయుడు మాస్టారి సేవలు ఆదర్శనీయం

## ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ

నెల్లిమర్ల, జూన్ 16, ప్రభాతవార్త



విద్యారంగంలో పంచాది సూరినాయుడు మాస్టారు అందించిన సేవలు ఆదర్శనీయమని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సి పాకలపాటి రఘువర్మ అన్నారు. మండలంలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన సూరినాయుడు మాస్టారికి స్థానికంగా ఉన్న ఓ ఫంక్షన్ హాలులో ఆదివారం పెద్ద ఎత్తున వీడ్కోలు సత్కార కార్యక్రమం నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో ఉపాధ్యాయ ఎంఎల్‌సి రఘువర్మ హాజరై సూరినాయుడు మాస్టారిని ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయుడుగా పనిచేసి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత సూరినాయుడు మాస్టారిదేనని అన్నారు.మాస్టారి సేవలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సువ్వాడ రవిశేఖర్, పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజులతో పాటు టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి,జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను), మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్,జిల్లా మాజీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు,రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మినాయుడు, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ నాయకులు అవనాపు సత్యనారాయణ,నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని,వైసిపి నాయకులు అంబళ్ల శ్రీరాములునాయుడు, చనమల్లు వెంకటరమణ, సముద్రపు రామారావు,ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్,గుర్ల ఎంఇఓ సప్పా భానుప్రకాష్, యుటిఎఫ్ నాయకుడు డి.రాము, వల్లూరు గ్రామ సర్పంచ్ పంచాది జయలక్ష్మి, ఎంపీటీసీ లెంక నాగేశ్వరి, పంచాది జగన్నాథం, రామునాయుడు,లెంక సన్యాసిరావు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, మండల తెలుగు యువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, మండల అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి తదితరులు మాస్టారి దంపతులను ఘనంగా సత్కరించారు.

# నకళా జన్మదిన వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

చీపురుపల్లి, జూన్ 16, ప్రభాతవార్త



చీపురుపల్లి శాసనసభ్యుడు కిమిడి కళావెంకట్రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. చీపురుపల్లి మండలపరిషత్ కార్యాలయంలో బారీ బహిరంగ సభతో పాటు ఎన్నికలలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అవ్వతాతలకు, వృద్దులకు వితంతువులకు తెలుగుదేశంపార్టీ ప్రకటించిన పెన్కషన్ల పంపిణీ చీపురుపల్లి ఎమ్మెల్యే కళావెంకటరావు చేతులమీదుగా పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను చీపురుపల్లి తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముల్లు రమణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో నమూనా పార్లమెంటు నిర్వహణ

నెల్లిమర్ల, జూన్ 16, ప్రభాతవార్త



ది లెప్రసీ మిషన్ హీల్ ప్రోజెక్టు ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపేటలో ఆదివారం మహాత్మాగాంధీ, నెహ్రూ చిల్డ్రన్ పార్లమెంటు ద్వారా విద్యార్థులతో టాలెంట్ నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రోజెక్టు మేనేజర్ కిస్మత్ నందా మాట్లాడుతూ విద్యార్దుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం విద్య, సాహిత్య,సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్దులకు కిస్మత్ నందాతో పాటు టిడిపి మండల కమిటి అధ్యక్షుడు గురాన చక్రధర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్బంగా విద్యార్దులు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో ప్రోజక్టు ప్రతినిధి తాలాడ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# వంద కుటుంబాలు టీడీపీలో చేరిక

బొండపల్లి, జూన్ 16, ప్రభాతవార్త



మండలంలోని చిన తామరాపలిన గ్రామానికి చెందిన పంచాయతీ సర్పంచ్ నడూపూరు బాస్కరనాయుడు, వార్డు సభ్యులు, వంద కుటుంబాలు వైసిపి వీడి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమోంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ కండువాలు వేసి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ మండల పార్టీ అద్యక్షుడు కొండపల్లి బాస్కరనాయుడు, బొండపల్లి మండల పార్టీ అద్యఓఉడు కోరాడ కృష్ణ, మాజీ మండల అధ్యక్షెఉడు కొండపల్లి కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్లకు శుభాకాంక్షలు : ఎపిటిఎఫ్

లక్కవరపుకోట, జూన్ 16, ప్రభాతవార్త



ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన లలితకుమారిని ఏపిటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యడు సదాశివరావు ఆద్వర్యంలో రాష్ట్ర అలాగే జిల్లా నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వారు గత ప్రభుత్వంలో వారు ఎదుర్కొన్న సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని పాలనలో సీఎం చంద్రబాబుకి సహకరించాలని ఎమ్మెల్యే కోరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎపిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ ఆర్.కృష్ణ, జిల్ల కార్యదర్శి పెంట రమేష్‌నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మడి శ్రీనివాసరావు, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.జి.పేటలో రూట్‌లో లారీ బోల్తా

లక్కవరపుకోట, జూన్ 16, ప్రభాతవార్త



మండలంలోని రెల్లిగైరమ్మపేట పరిధిలో గల మా మహామాయ ఇండస్ట్రీకి చెందిన లారీ ఆరన.జిపేటకి వెళ్ళి రోడ్డుపై బ్రేక్ ఫెయిల్ అయి బోల్తా పడటంతో లారీ క్యాబిన్ నుజ్జు నుజ్జు అయ్యింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదకర గాయాలు కాలేదని సమాచారం. ఈ ప్రమాదం జరిగే సమయంలో దగ్గరలో ఎవరూ లేనందున వాహనాల రాకపోకలు లేనందున పెద్ద ప్రమాదం తప్పినట్లే.

# కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

భోగాపురం, జూన్ 16, ప్రభాతవార్త

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రికి కింజరాపు రామ్మోహన్‌నాయుడుని మర్యాద పూర్వకంగా నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం మాధవి, లోకం ప్రసాద్‌లు ఆదివారం కలిసి పుష్పగుచ్ఛం, శాలువతో సత్కరించారు.

# పింఛన్ల పెంపు చారిత్రాత్మకం

విజయనగరం, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను ఒకేసారి మూడు వేల నుంచి నాలుగు వేలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద జులై నుంచి పించన్ల పెంపు వర్తించనుందని ఆయన తెలిపారు. సోమవారం నుంచి జిల్లాలో సామాజిక పించన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కోరారు. మొదటి రోజు శతశాతం పింఛన్ల పంపినీ జరిగేలా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని మంత్రి ఆదేశించారు. పెరిగిన పించన్‌తో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబందించిన బకాయిలతో కలిసి మొత్తం ఏడు వేల రూపాయలు ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అదేవిధంగా దివ్యాంగులకు పించన్ రూ. మూడు నుంచి రూ.ఆరు వేల వరకు ఈ నెల నుంచే పెరుగుతోందన్నారు. పూర్తిగా అంగవైకల్యం ఉన్న వారికి బోదకాలు కిడ్నీ కాలేయి తదితర వారికి ఐదువేల నుంచి 15 వేలుకు పెంచినట్లు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల జిల్లాలో సుమారు 2,81,713 మంది లబ్దిదారులు ప్రయోజనం చేకూరుతుందని మంత్రి వరివించారు.

# పింఛన్ల పంపిణీ మంత్రి ప్రారంభోత్సవం

విజయనగరం, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద పెరిగిన పింఛన్ మొత్తల పంపినీ కార్యక్రమాన్ని రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమలు, సెర్ప్ ఎన్ఆర్ఐ వ్యవహారాలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సోమవారం ఉదయం 60 గంటలకు నగరంలోని కంటోన్మెంట్ ప్రాంతంలో మున్సిపల్ స్కూల్ సమీపంలో ఎమ్మెల్యే అదితిగజపతిరాజుతో కలిపి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఇతర జిలానఅధికారులు పాల్గొంటారు.

# నిధులు మంజూరులో వివక్ష తగదు...

వేపాడ, జూన్ 16, ప్రభాతవార్త




ఎంపిటిసిలకు మండల పరిషత్ నిధులు కేటాయింపులో ఎంపిపి వివక్ష చూపడం తగదని పలువురు ఎంపిటిసిలు, నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం వేపాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డి.సత్యవంతుడు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించాచరు. మండల పరిషత్ అభివృద్ధికి సంబందించిన నిధులు 14 మంది ఎంపిటిసిలకు సమానంగా కేటాయించకుండా వివక్షత చూపుతున్నారని సమావేశంలో ఎంపిపిపై బానాది ఎంపిటిసి గొంప తులసితో పాటు అరిగిపాలెం, సింగరాయి, నీలకంఠరాజపురం గ్రామాలకు చెందిన ఎంపిటిసిలు ధ్వజమెత్తారు. ఎంపిపి సొంత ఇంట్లో సొమ్ము ఇచ్చినట్లు నచ్చిన వారికి నిధులు ఇవ్వడం, నచ్చనివారికి నిధులు కేటాయించకపోవడం ఎంతవరకు సమంజసమని అంటూ బానాది ఎంపిటిసి గొంప తులసి, నీలకంఠరాజపురం ఎంపిటిసి వి.వి చినరామునాయుడు, అరిగిపాలెం ఎంపిటిసి టి.విరమణ సింగరాయి ఎంపిటిసి ఆర్.రాజేష్ నిలదీయడమే కాకుండా సమావేశం నుంచి వాకౌట్ చేస్తామని హెచ్చరించారు. దీంతో చేసిది లేక మీకు ఏఏ పనులకు నిధులు కావాలో తెలపండి ఇస్తానని హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు అభివ/ద్ధి పపనులు వివరాలు శాఖలవారీగా వివరించారు. అనంతరం ఎంపిడివో నిచ్చల మాట్లాడుతూ సోమవారం ఉదయం ఆరు గంటల నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్ సొమ్ము పంపిణీ ప్రారంభించాలని, సాయంత్రం లోగా శతశాతం పూర్తి చేయడానికి సచివాలయం సిబన్బంది, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ ఎస్.అప్పారావు, తహశీల్దార్ కె.సత్యం, ఇవోపిఆర్‌డి ఉమా, పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ...

**ఇలాంటిది నేనెప్పుడూ చూడలేదు... ఒక పార్టీ కార్యాలయంలోకి మరో పార్టీ వాళ్ళు వెళ్ళడం సమంజసం కాదు.... వీసీల వ్యవస్థపై ఆరోపణలు సరికాదు.. :మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ**

విజయనగరం, జూన్ 30 ప్రభాతవార్త ప్రతినిధి...



నాది థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ...నా రాజకీయ చరిత్రలో ప్రజా ప్రతినిధిగా ఉన్న వాళ్ళు రాజకీయ పార్టీల కార్యాలయంలోకి వెళ్ళడం, అక్రమ నిర్మాణం అని పరిశీలించి నిర్ధారించడం సరికాదు... ఈ మాటలు అన్నది...ఈ సుద్దులు చెప్పిందీ ఎవరో కాదు... ఇంకెవరో కాదు.... సాక్షాత్తూ...మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ...ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల మావేశంలో ఆయన మాట్లాడుతూ అశోక్ గజపతిరాజు రాజు చాలా సీనియర్ నాయకులు అని కొనియాడారు..... అలాంటి ఆయనే ఎప్పుడూ ఇతర పార్టీ కార్యాలయాల్లోకి అడుగు పెట్టలేదని పొగిడారు.. అలాగే తాము కూడా వ్యవహరించాము.. అంటూ... ఆత్మ స్తుతి చేసుకొచ్చారు..... ప్రభుత్వం తమదేనని, అధికారం ఉందని ఏది పడితే అది చెయ్యకూడదు అని బొత్స సూక్తి ముక్తావళి వల్లించారు....వైసీపీ కార్యాలయాల నిర్మాణం అక్రమమైతే విచారణ చేయించి చర్యలు తీసుకోవచ్చు గానీ ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి వందలమందిని వెంట బెట్టుకొని కార్యాలయాలను పరిశీలించే సంప్రదాయం మంచిది కాదని ఇటువంటివి మానుకోవాలని వ్యాఖ్యానించారు...ఈ మధ్య కాలంలో రెండు మూడు ఘటనలు బాధ కలిగించాయన్నారు. అధికారంలోకి వచ్చిన టిడిపి నాయకులు అత్యుత్సాహంతో పార్టీ కార్యాలయాలు పరిశీలించడం ,వైస్ ఛాన్సలర్లపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు..వైసీపీ కార్యాలయాలకు కొన్ని అనుమతులు లేవని, దీనిపై వారం రోజుల లోగా సమాధానం ఇవ్వాలనీ నోటీసులు ఇచ్చారని బొత్స చెప్పుకొచ్చారు .. వారం రోజుల్లో దానికి సమాధానం చెప్పిన తర్వాత దానిపై అధికారులు నిర్ణయం తీసుకోవాలి గానీ... ఈలోపే ఎమ్మెల్యే లు, ఇతరులు వైసీపీ కార్యాలయం చూసేందుకు వెళ్ళడం సరి కాదన్నారు...వైస్ ఛాన్సలర్ల వ్యవస్థ పై విమర్శలు తగదని, విచారణ చేయించి చర్యలు తీసుకోవచ్చు అని సూచించారు... తాము ఇప్పటికీ మూడు రాజధానులకే కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు...!.

## వివిధ పంటల సమగ్ర ఫలదీకరణకు ప్యారంఫస్ ప్లస్ తోడ్పాటు

అరసవిల్లి, జూన్ 16, ప్రభాతవార్త

భారతదేశపు సుప్రసిద్ధ వ్యవసాయ ఉత్పత్తుల సంస్థ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ బెంగుళూరులో నూతన మెగ్నీషియం-ఫోర్టిఫైడ్ కాంప్లెక్స్ గ్రేడ్ ఎరువు 'ప్యారంఫస్ ప్లస్'ని విడుదల చేసింది. కర్ణాటక మరియు తమిళనాడులోని కంపెనీ ఉన్నతాధికారులు మరియు కీలక డీలర్ల సమక్షంలో కోరమండల్ ఇంటర్నేషనల్ న్యూట్రియంట్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.శంకర సుబ్రమణియన్ ఈ ఉత్పత్తిని విడుదల చేశారు. 'ప్యారంఫస్ ప్లస్' ఎరువులో 16 శాతం నత్రజని, 20శాతం భాస్వరం మరియు 13 శాతం సల్ఫర్‌తో పాటు అదనంగా 0.6 శాతం మెగ్నీషియం ఉంటుంది. ఈ అదనపు మెగ్నీషియం కిరణజన్య సంయోగక్రియ, క్లోరోఫిల్ ఉత్పత్తిని పెంచుతుంది మరియు మొక్కలు ఏపుగా పెరిగేందుకు దోహదపడుతూనే నాణ్యత మరియు దిగుబడి రెండింటిపరంగానూ మెరుగుదలకు తోడ్పడుతుంది. ఇది వైవిధ్యమైనది. వరి, పత్తి, మొక్కజొన్న, చెరుకు, పప్పుధాన్యాలు, రాగులు, వేరుశెనగ, నూనెగింజలు మరియు కూరగాయలతో సహా అనేక రకాల పంటలకు నేల ద్వారా మరియు పిచికారీ చేయడం ద్వారా కూడా అందించవచ్చు. బెంగుళూరులో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో ప్యారంఫస్ ప్లస్‌ను ఆవిష్కరించిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ న్యూట్రియంట్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్మంకర సుబ్రమణియన్ వివరాలు వెల్లడించారు.

## మఠం భూములకు రక్షణ కల్పించాలి

### పీఠాధిపతి మహంతి లక్ష్మీధర దాస్



ఆముదాలవలస, జూన్ 16, ప్రభాతవార్త

ఆముదాలవలస మండలం మాసాహెబ్‌పేట మధురతోటాడ రెవెన్యూ పరిధిలో ఉన్న బావాజీమఠం భూములకు రక్షణ కల్పించాలని పీఠాధిపతి మహంతి లక్ష్మీధరదాస్ బావాజీ రెవెన్యూ అధికారులకు కోరినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. తోటాడ సర్వేనెంబర్ 121లో బావాజీ మఠానికి మిగిలి ఉన్న భూమిని రాజకీయ నాయకులు అండదండలతో కొందరు అక్రమార్కులు దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. మఠం భూములను కౌలు పేరుతో తీసుకుని రెవెన్యూ రికార్డులు మార్పు చేసి కొందరు సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం మిగిలి ఉన్న భూమిని అన్యాక్రాంతం చేసుకోవడానికి రకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. బలగ ప్రాంతంలో ఉన్న బావాజీ మఠానికి కొన్నేళ్లు పాటు కౌలుకు తీసుకున్న సదరు వ్యక్తులు కౌలు సక్రమంగా చెల్లిస్తూ వచ్చేవారని పేర్కొన్నారు. కౌలు చట్టానికి అనుగుణంగా 12 ఏళ్ల క్రితం బావాజీ మఠం పీఠాధిపతులతో కుదుర్చుకున్న సెటిల్మెంట్ మేరకు మఠానికి మిగిలిన 10 ఎకరాలు భూమిలో సుమారు 6 ఎకరాలు కొందరు ఆక్రమణదారులు రైతుల ముసుగులో దౌర్జన్యంగా ఆక్రమించి రెవెన్యూ రికార్డుల్లో సర్వే నెంబర్లు మార్పులు చేసి క్రయ విక్రయాలు చేశారని తెలిపారు. మిగతా నాలుగు ఎకరాల భూమిని కూడా సొంతం చేసుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారని రెవెన్యూ అధికారులకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం మఠంలో ఉన్న జగన్నాధస్వామి ఆలయానికి ధూపదీప నైవేద్యాలకు, బావాజీ వారసుల జీవనాధారానికి మిగిలిన భూమిని కాపాడాలని ఆయన కోరారు.

## మృతుని కుటుంబానికి మిత్రులు ఆర్థిక సాయం



బూర్జ, జూన్ 16, ప్రభాతవార్త

మండలంలోని పిఎల్‌దేవి పేట గ్రామానికి చెందిన గొర్ల కాంతారావు అనారోగ్య కారణంగా మరణించడంతో ఆయన కుటుంబానికి పూర్వపు విద్యార్థులు 29వేల రూపాయలు నగదు అందించారు. 1992లో బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న పూర్వపు విద్యార్థులు మిత్రుని మరణానికి చింతిస్తూ మతుడు భార్య రమణమ్మ కుమారుడు సతీష్ కుమార్తె సావిత్రిలను ఓదార్చారు. మిత్రుడు మరణంతో ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఉండేందుకు నాటి మిత్రులు దాసిరెడ్డి యోగేశ్వరరావు, భోగి కుమారస్వామి, 1992 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఈ ఆర్థికసహాయాన్ని అందించారు. నిరుపేదకు చెందిన ఆ కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకుంటారని వారు కోరారు.

## సాగునీటికి అత్యంత ప్రాధాన్యత

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం/నరసన్నపేట, జూన్ 16, ప్రభాతవార్త

జిల్లాలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యత కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఆదివారం నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో వంశధార అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఖరీఫ్ నాటికి రైతులందరికీ సాగునీరు అందించేందుకు కషి చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్‌తో పాటు పలువురు శాసనసభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యనందించాలి...

### ఒరియా లింగ్విస్టిక్ మైనార్టీ అధ్యక్షులు సత్యనారాయణ పాడి

కంచిలి, జూన్ 16, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని ఒరియా లింగ్విస్టిక్ మైనార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ పాడి అన్నారు. ఆదివారం కంచిలి రాధాకష్ణ మందిరం వద్ద ఉత్కళ సమ్మేళన విద్యా వలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదవీ విరమణ పదోన్నతి ద్వారా ఖాళీగా ఏర్పడిన అలాగే ఏకోపాధ్యాయ పాఠశాలలో 130 మంది ఉత్కళ సమ్మేళన విద్యా వలంటీర్లను జూలై నెల నుంచి నియమించడం జరుగుతుందని చెప్పారు. గత విద్యా సంస్థల్లో పని చేసిన వాలంటీర్లకు వారితో సుఖం అందించడం జరిగిందని, పెరిగిన 1500 రూపాయల జీతం త్వరలో విద్యా వలంటీర్ల ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. అలాగే ఉత్తరాంధ్ర ఒడియా డిఐ దుర్గాప్రసాద్ చౌదరి మాట్లాడుతూ విద్యాప్రవేశం కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఒడియా విద్యార్థుల సంఖ్య పెంచాలని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ప్రతి విద్యార్థి రాయడం చదవడం గణితంలో చతుర్వేది ప్రక్రియలు నేర్చుకునే విధంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒరియా టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్‌పాడి, ఉపాధ్యక్షుడు రామహరిపాడి, ప్రధాన కార్యదర్శి బందావన, సూపర్‌వైజర్లు ప్రదోష త్రిపాఠి, విద్యాధర బెహరా, సమ్మేళన విద్యావలంటీర్ పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డికి మహానంది జాతీయ పురస్కారం అందజేత

ఇచ్ఛాపురం, జూన్ 16, ప్రభాతవార్త

స్థానిక శాస్త్రీయ సంగీత కళాకారులు ఆశి కష్ణారెడ్డికి తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం అందజేశారు. దివంగత మాజీ ప్రధాని పి.వి.నర్సింహరావు జయంతి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ కరీంనగర్‌లో ఈ అవార్డును అందజేశారు. డాక్టర్ వంగాల శాంతికష్ణ ఆచార్య, ఆర్‌ఎస్ నందా జాతీయ చైర్మన్ బోలుజు రాజ్‌కుమార్ తదితరులు ఈ అవార్డును అందజేశారు.

## దుర్గమ్మ సన్నిధిలో అలరించిన నృత్యాలు



ఇచ్ఛాపురం, జూన్ 16, ప్రభాతవార్త

విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం కనకదుర్గ ఆలయ సన్నిధిలో స్వేచ్ఛా నత్య తరంగిణి కూచిపూడి, భరతనాట్య జానపద నాట్య శిక్షణాలయం కళాకారులు ప్రదర్శించిన నత్యాలు అలరించాయి. నాట్య గురువు మంగి దివ్య, కుమార్, శిరీష, భవానీ, వర్షిత, ఉషారాణి,సత్యశ్రీ, కతజ్ఞ,నయిని, ఉపాసన, జ్యోషిత, మోహిని, ఆశ, శరణ్య, జహ్నవి, సంజన, తనూజ, యశ్వితలు నాట్య ప్రదర్శన ఇచ్చారు. ఆలయ ఈఓ రామారావు అధ్యక్షులు గోవిందరావు, కోశాధికారి మంగి దాలమ్మకు అభినందించారు.

## కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పెంచిన పెన్షన్లు పంపిణీ

కంచిలి, జూన్ 16, ప్రభాతవార్త



కంచిలి మండలంలో జైలై ఒకటో తేదీ నుంచి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూలై 1 నుంచి పెంచిన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరుగుతున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సామాజిక పెన్షన్లు 4000లతో పాటు మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన వెయ్యి రూపాయలు చొప్పున మూడు నెలలకు సంబంధించి 3వేలుతో కలిపి 7వేలు, అలాగే వికలాంగులకు కూడా పెంచిన పెన్షన్ సచివాలయం సిబ్బంది ద్వారా సోమవారం ఉదయం 6 గంటల నుంచి పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో మండలంలో గల తెలుగుదేశం, జనసేన, బిజేపీ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## లబ్ధిదారుల ఇళ్ల వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు : ఎంపిడిఓ

సంతబొమ్మాళి, జూన్ 16, ప్రభాతవార్త



ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు సోమవారం లబ్ధిదారులు ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని ఎంపీడీఓ ఉమాసుందరి పంచాయతీ కార్యదర్శులకు సచివాలయం సిబ్బందికి తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం పింఛన్లు పంపిణీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు పింఛన్లను ఉదయం 5.30 గంటలకు లబ్ధిదారులు ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేయాలన్నారు. ఈ మేరకు పింఛన్లు పంపిణీ కావల్సిన నగదును, క్లస్టర్లు వారీగా పంపిణీ సిబ్బందికి స్కానర్లు, రసీదు పుస్తకాలు, స్టాంప్ ప్యాడ్స్ అందించారు. పింఛన్లు పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామని ఎంపీడీఓ సిబ్బందికి సూచించారు.

## నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం



సంతబొమ్మాళి, జూన్ 30, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మొదటి నెలలోనే పెంచిన పెన్షన్లను ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు అందజేయడం హర్షనీయమని మరువాడ సర్పంచ్ ధనలక్ష్మి దాసురాజు అన్నారు. ఈ మేరకు ఆదివారం సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీలోని ప్రజావేదిక వద్ద పెన్షన్ లబ్ధిదారులతో కలిసి సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెలలోని బకాయితో కలిపి జూలై 1న 7వేలు పంపిణీ చేసి పింఛనుదారుల ముఖాలలో ప్రభుత్వం ఆనందం నింపిందని అన్నారు. అలాగే మేఘవరం పంచాయతీలో కూడా స్థానిక తెలుగుదేశం నాయకులు కూటమి నేతలు చిత్రపటాలకు లబ్ధిదారులతో కలిసి పాలాభిషేకం చేశారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఉదయం 5 గంటల నుంచే ప్రతి ఇంటికి వెళ్లి నగదు అందజేసే ఈ బహత్తర కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెన్షన్‌దారులు, మహిళలు, మాజీ వైస్ ఎంపీపీ భీమారావు, మాజీ సర్పంచ్ నూకయ్య, పరపటి రాజశేఖర్‌రెడ్డి, వంక సోమేశ్వరరావు, కొర్లయ్య, నీలవేణి, శ్రీరాములు, వార్డు మెంబర్లు, యువకులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జూలై న రాజాం ప్రభుత్వ ఐటిఐలో జాబ్ మేళా

రాజాం , జూన్ 30, ప్రభాతవార్త

రాజాం ప్రభుత్వ ఐటిఐలో జూలై 2న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు స్థానిక ఐటిఐ ప్రిన్సిపాల్ బందారు భాస్కరరావు తెలిపారు. ప్రముఖ ఐటీ సెక్టార్, నాన్ ఐటీ సెక్టార్‌లో పని చేయుటకు టెక్ సపోర్ట్, బిపిఎస్ మరియు బిపిఓ హోదాలో హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై ప్రముఖ నగరాల్లో పని చేయవల్సి ఉంటుందని తెలిపారు. ఈ జాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులు వయస్సు 18 నుంచి 28 సంవత్సరాల్లోపు ఉండి ఐటీ సెక్టార్‌లో పని చేయుటకు కోపా ట్రేడ్‌లో ఐటిఐ ఉత్తీర్ణులు కావాలని, నాన్ ఐటి సెక్టార్‌లో పని చేయుటకు ఇంటర్ డిగ్రీ, పాస్, ఫెయిల్ ఉండాలని, ఈ జాబ్‌మేళాకు స్త్రీ, పురుషులు హాజరు కావచ్చని తెలిపారు. పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు 90 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

## శోభనపురంలో విత్తనబంతులు వేసుకునే విధానంపై రైతులకు అవగాహన

కొత్తూరు,, జూన్ 30, ప్రభాతవార్త



కొత్తూరు మండలం శోభనాపురం గ్రామంలో యూనిట్ ఇన్‌చార్జ్ ఊయక చిన్నమ్మి ఆధ్వర్యంలో ఆదివారం తన సొంత పొలంలో వరి విత్తనాలు విత్తనబంతులు తయారీ చేసి నేరుగా విత్తనాలు వేసుకునే విధానంపై యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి రైతులకు అవగాహన కల్పిస్తూ డెమో రూపంలో నాటించడం జరిగింది. ఈ విధానం వల్ల వర్షాభావ పరిస్థితుల్లో కూడా విత్తనాలు పాడవ్వకుండా సరైన తేమ శాతం వచ్చినప్పుడు మొలకలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ విధానంతో కూలీలు కొరతను కూడా అధిగమించవచ్చన్నారు. అలాగే రైతు ఖర్చులు ఆదా చేసుకోవచ్చాన్నారు. ధ్రానంగా విత్తనం నాటిన నుంచి 15 రోజులు వరకు మొక్కకు ఎటువంటి తెగుళ్లు రాకుండా కాపాడుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు.

శ్రీకాకుళం వార్త



## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసిన సర్వే ఉద్యోగుల సంఘం



రణస్థలం, జూన్ 30, ప్రభాతవార్త

కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును శ్రీకాకుళం టౌన్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో సర్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూరాడ మధుబాబు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌ను కూడా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కో-ఆర్డినేటర్లు లోకేష్, అయ్యప్పలనాయుడు, జిల్లా సెక్రెటరీ జగదీష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ హరీష్, జిల్లా జాయింట్ సెక్రటరీ రామకష్ణ, సంఘం నాయకులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## హరిత సొసైటీ ఆధ్వర్యంలో వనమహోత్సవం





రణస్థలం, జూన్ 30, ప్రభాతవార్త

విచక్షనా రహితమైన మానవ కార్యకలాపాల వల్ల ప్రకతి విధ్వంసం జరిగి వాతావరణం వేడెక్కుతుందని హరిత సమగ్ర గ్రామీణాభివద్ధి సంస్థ కన్వీనర్ ఆర్ హరిబాబు ఆవేధన వ్యక్తం చేశారు. ఆదివారం పతివాడపాలేం గ్రామస్థుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భూ ఉష్ణోగ్రతలు ప్రతీ సంవత్సరం విపరీతంగా పెరిగిపోతున్నాయని దీనివలన ఋతువులు గతితప్పి తుఫాన్లు, వరదలు, కరువులు సంబవించి మానవ మనుగడ ప్రశ్నార్థకమౌతుందన్నారు. దీనినివారణకు ప్రజలందరు సమిష్టి కషితో భారీ ఎత్తున మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు హరిత సొసైటీ చేస్తున్న కషిన పట్ల పతివాడపాలేం సర్పంచ్ రెడి విశ్వేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పతివాడపాలేం నుంచి దేరశాం వెళ్లే రహదారి గ్రామ సచివాలయం, రుద్రభూమి ఆవరణలో గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమానికి సహకరించిన హరిత సొసైటీ కన్వీనర్ హరిబాబును గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

## అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### మంత్రి అచ్చెన్నాయుడును కోరిన అంగన్వాడీ సిబ్బంది

కోటబొమ్మాళి, జూన్ 30 ప్రభాతవార్త

గత కొన్నేళ్లుగా ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్న అంగన్వాడీలను గుర్తించి వాటి పరిష్కారానికి కషి చేయాలని అంగన్వాడీ సిబ్బంది, సంఘ నాయకులు ఆదివారం నిమ్మాడలో రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందించినా నిరసన దీక్షలు చేపట్టినా పట్టించుకోకుండా తమకు మెమోలు జారీ చేసిందని చివరకు ఎంతకు మేము నిరసన విరమించకపోవడంతో అంగన్వాడీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి పరిష్కరించలేదని వారు మంత్రి వద్ద విన్నవించారు. అలాగే సమగ్ర శిక్ష పరిధి ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో పని చేస్తున్న జిల్లా పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు డ్రాయింగ్, క్రాఫ్ట్, ఆరోగ్య విద్య బోధకులు మంత్రి అచ్చెన్నాయుడును కలిసి తమ సమస్యలు వివరించారు. తమ ఉద్యోగాలను విద్యాశాఖలో విలీనం చేసి పాఠశాల పూర్తి వేళల్లో పని చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని, ఉద్యోగభద్రతతో పాటు మినిమమ్ జీతం అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘ నాయకురాలు డి.సుధ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మంతోనే సద్గతి

కోటబొమ్మాళి, జూన్ 30, ప్రభాతవార్త

సనాతన ధర్మం ఆచరణతోనే జీవుడు, దేవుడు, ప్రకతి నాశ రహితమై జీవుని అంతిక లక్ష్యంతో దేవునిలో లీనమై సద్గతి పొందుతున్నాయని ప్రవచనకారులు నిర్వషయానందస్వామి, ప్రకాశనందస్వామి, బొత్స హరిప్రసాద్‌లు అన్నారు. ఆదివారం మండలం ఊడికలపాడు గ్రామంలో గల శ్రీరామమందిరం ఆవరనలో శ్రీరామకష్ణ రమణ కరుణ గీతాశ్రయంకు చెందిన సనపల కరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సత్సంగ సమావేశంలో భక్తులన ఉద్దేశించి వారు మాట్లాడారు. ప్రతి మనిషికి సత్సంగ సమావేశాల ద్వారా జ్ఞాన సముపార్జన చేకూరుతుం దన్నారు. అలాగే ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు కోటబొమ్మాళి ఆర్యసమాజం వారిచే గాయత్రి మహాయజ్ఞం నిర్వహించారు. సత్సంగ సమావేశానికి హాజరైన భక్తులకు కెల్లి మంగ జయలక్ష్మి, హరికష్ణ, దాజేష్‌లు అన్న సమారాధన ఏర్పాటు చేశారు. అంతకు ముందు ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన హనుమంతు వెంకటరావు దంపతులను, నేతింటి కరువు మాస్టర్‌లను ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు సన్మానిచారు. పలువురు స్వామిజీలతో పాటు గ్రామపెద్దలు మెండ తిరుపతిరావు,భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఒకరికి గాయాలు

కోటబొమ్మాళి, జూన్ 16, ప్రభాతవార్త

మండలం ఎత్తురాళ్లపాడు గ్రామ జాతీయ రహదారి సమీపంలో టెక్కలి మండలం రావివలస పంచాయతీ దామోదపురం గ్రామానికి చెందిన పురట తాతారావు (42) అక్కడికక్కడే మతి చెందగా, కోటబొమ్మాళి మండలం దుప్పిలపాడు గ్రామానికి చెందిన యండ నర్సింహమూర్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే మతుడు తాతారావు గాయపడిన నర్సింహమూర్తిలు ఐతం ఇంజనీరింగ్ కళాశాలలో పని చేస్తున్నారని, నరస్నపేట నుంచి ద్విచక్ర వాహనంపై టెక్కలి వెళ్తుండగా ఎత్తురాళ్లపాడు గ్రామ సమీపంలోకి వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న డీసీఎం వ్యాన్ ఢీకొనడంతో ఇద్దరు పక్కకు పడిపోయారు. అదే సమయంలో గుర్తు తెలియని వాహనం అతి వేగంగా వచ్చి తాతారావు పైనుంచి నర్సింహమూర్తి ఎడమ చేతి మీద నుంచి వెళ్లడంతో తాతారావు అక్కడికక్కడేమతి చెందగా నర్సింహమూర్తి చేయి నుజ్జునుజ్జు అయ్యింది.

దీంతో స్థానికులు నరిస్సంహమూర్తిని శ్రీకాకుళంలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి తాతారావు మతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. తాతారావుకు భార్య స్వాతి, కుమారుడు రాకేష్, తండ్రి చిన్నవాడు, తల్లి శీనమ్మలు ఉన్నారు. తాతారావుకు వచ్చిన జీతంతోనే కుటుంబం జీవనం సాగిస్తున్నారని తాతారావు మ/తితో కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారని బంధువులు రోధిస్తున్నారు. దీనిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.




## ఛాంపియన్ జట్టుపై కోట్ల వర్షం

### టీమిండియాకు రూ.20 కోట్లు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 ఛాంపియన్‌కు ప్రైజ్ మనీ మొత్తాన్ని భారీగా అందుకుంది. విశ్వ విజేత టీమిండియాకు 20 కోట్ల రూపాయలు దక్కాయి. ఈ 9వ ఎడిషన్‌కు మొత్తం 11.25 మిలియన్ యూఎస్ డాలర్లు (దాదాపు 93.50 కోట్ల రూపాయలు) మేర ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రైజ్ మనీగా ఉంచింది. ఇందులో వరల్డ్ కప్ ఛాంపియన్ అయిన భారత్ జట్టుకు 2.45 మిలియన్ డాలర్లు (20 కోట్ల రూపాయలు) బహుమతిగా అందించింది. టీ 20 వరల్డ్ కప్ చరిత్రలో ఛాంపియన్ జట్టుకు ఇంత పెద్ద మొత్తంలో పారితోషికం అందచేయడం ఇదే తొలిసారి. ఇక రన్నరప్ జట్టు, అంటే ఫైనల్‌లో ఓడిన దక్షిణాఫ్రికా జట్టుకు 1.28 మిలియన్ డాలర్లు (10.64 కోట్ల రూపాయలు) దక్కాయి. దీంతో పాటు సెమీ ఫైనల్స్‌కు చేరిన ఇంగ్లండ్‌కు 6.5 కోట్ల రూపాయలు లభించాయి. అదే సమయంలో ఫైనల్స్‌కు చేరిన ఆఫ్గనిస్థాన్‌కు అదే మొత్తంలో ప్రైజు మనీ లభించింది. కాగా టోర్నీలో పాల్గొనే జట్టుకు కనీసం 2 కోట్ల రూపాయలు అందచేస్తారు. సెమీ ఫైనల్‌లో ఓడిన జట్లకు 6.54 కోట్ల రూపాయలు లభిస్తాయి. సూపర్-8 దశ నుండి నిష్క్రమించిన 4 జట్లుకు 3.17 కోట్ల రూపాయలు ఇవ్వనున్నాయి. 9,10,11,12 స్థానాల్లో అన్న జట్లకు 2 కోట్ల రూపాయలు, 13 నుండి 20వ ర్యాంక్‌లో నిలిచిన జట్లకు 1.87 కోట్ల రూపాయలు ఇస్తారు. సెమీ ఫైనల్స్, ఫైనల్స్ మినహా తమ మ్యాచ్‌లలో గెలిచిన జట్లకు దాదాపు 26 లక్షల రూపాయలు అదనంగా ఇవ్వనున్నారు.

## తొలి ట్రోఫీతో ఎంటర్.. రెండో ట్రోఫీతో సెండాఫ్

### 17 యేళ్ల టీ 20 కెరీర్‌కు రోహిత్ గుడ్‌బై

### భారత్ క్రికెట్‌లో ముగిసిన ఒక శకం



**ఢిల్లీ:** విశ్వ విజేత టీమిండియా సారధి రోహిత్‌శర్మ 17 ఏళ్ల టీ 20 కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్ ఫస్ట్ టోర్నీ 2007లో జరిగింది. ఈ టోర్నీ మొదటి ఎడిషన్‌లో ధోనీ నేతృత్వంలోని టీమిండియా తొలిసారిగా వరల్డ్ కప్ సాధించింది. అప్పటి నుండి ఛాంపియన్ కోసం 2వ ఎడిషన్ నుండి 9వ ఎడిషన్ వరకూ నిరీక్షిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఆ నిరీక్షణ ఫలించి టీ 20 వరల్డ్ కప్-2024, 9వ ఎడిషన్‌లో ప్రపంచ విజేతగా రోహిత్ శర్మ కెప్టెన్సీలోని టీమిండియా రెండో సారి నిలిచింది. అయితే టీ20 వరల్డ్ కప్-2007ల ప్రారంభమైన ఫస్ట్ టోర్నీ ఛాంపియన్‌గా టీమిండియా అవతరించి టైటిల్‌ను దక్కించుకోకా, ఆ జట్టులో తొలిసారిగా రోహిత్ శర్మ స్థానం సంపాదించి అంతర్జాతీయ టీ 20లో ఎంట్రీ ఇచ్చాడు. వరల్డ్ కప్‌లో టీమిండియా తరపున ఎంఎస్ ధోనీ కెప్టెన్సీలో రోహిత్ శర్మ ఆడాడు. అప్పటి నుండి ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలు ఇప్పటి వరకూ 9 ఎడిషన్లు జరిగాయి. ఈ 9 ఎడిషన్లలో నూ ఫస్ట్ నుండి ఇంత వరకూ రోహిత్ శర్మ టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో టీమిండియా తరపున ఆడాడు. కాగా 2013 నుండి గత 11 ఏళ్లలో భార్ జట్టు ఒక్క ఐసీసీ టైటిల్ కూడా గెలవ లేదు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ కెప్టెనీసలో టీమిండియా జట్టు ఫైనల్‌కు చేరుకుంది. కానీ ఓడిపోయింది. ఇప్పుడు 2024 టీ 20 ప్రపంచ కప్‌లో, అదే రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా చరిత్ర సృష్టించి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. టీమిండియాను విశ్వ విజేతగా నిలిపిన తర్వాత హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ అంతర్జాయ టీ 20లకు రిటైర్మెంట్ ప్రకటించి షాక్ ఇచ్చాడు. అంతకు ముందు విరాట్ కోహ్లి కూడా ఈ మ్యాచ్ తర్వాత అంతర్జాతీయ టీ 20 నుండి రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా ఆలౌ రౌండర్ రవీంద్ర జడేజా కూడా అంతర్జాతీయ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అంటే ఈ ఫార్మాట్‌లో భారత్‌కు ఇప్పుడు ఒక శకం ముగిసిందనేది అర్థమవుతోంది. ఇక అన్ని ఐసీసీ టీ 20 ప్రపంచ కప్‌లు ఆడిన ఏకైక భారత్ ఆటగాడు రోహిత్ శర్మ. అతను 2007 వరల్డ్ కప్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఆ తర్వాత ఇప్పుడు 2024లో అతని కెప్టెన్సీలో టీమిండియా టోర్నీని గెలుచుకుంది. అంటే 2007 వరల్డ్ కప్ ఛాంపియన్ సాధించిన టీమిండియా జట్టులో ఎంటరైన రోహిత్ శర్మ 2024లో కెప్టెన్‌గా టీమిండియాను నడిపించి మరోసారి వరల్డ్ ఛాంపియన్‌ను చేశాడు. ఈ దీంతోనే అంతర్జాతీయ టోర్నీలకు సెండాఫ్ చెప్పడం విశేషం. రోహిత్‌శర్మ తన లాంగ్ కెరీర్‌లో మొత్తం 159 టీ 20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 4,231 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధికంగా 5 సెంచరీలు చేసిన రికార్డు కూడా అతని పేరిట ఉంది. టీ 20 ఇంటర్నేషనల్‌లో రోహిత్ మొత్తం 32 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఇప్పుడు ఈ చారిత్రక రికార్డుతో తన ప్రయాణాన్ని ముగించాలని నిర్ణయించుకున్నాడు.

## ప్రపంచ కప్‌లో హీరో హార్థిక్

### ట్రోలింగ్ చేసిన వారే ప్రశంసలు.. ఎమోషనల్ జర్నీ



**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9లో టిమిండియా ఛాంపియన్‌గా నిలవడం వెనుక హార్థిక్ పాండ్య కీలకమయ్యాడు. దీంతో ఇప్పుడు అతడే నిజమైన హీరో అంటూ అన్ని వైపుల నుండి ప్రశంలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ టీ 20 ప్రపంచ కప్‌లో భారత్ క్రికెట్ స్టార్, ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్యఎమోషనల్ జర్నీ చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024లో అతడు తీవ్ర విమర్శలు ఎదుర్కొవాల్సి వచ్చింది. రోహిత్ శర్మ స్థానంలో ముంబై ఇండియన్ టీమ్‌కు కెప్టెన్‌గాపగ్గాలు చేపట్టిన హార్థిక్ తొలిమ్యాచ్‌నుండే ట్రోలింగ్‌కు గురయ్యాడు. ఓవైపు కెప్టెన్‌గా, మరోవైపు బ్యాటర్‌గా ఘోరంగా విఫలమవుతున్నాడని పెద్ద ఎత్తున, దారుణంగా ట్రోల్ చేశారు. చివరకు తన జట్టులోనే కొందరు సహాయ నిరాకరణ కూడా చేశారు. దీనికి తోడు వ్యక్తిగతంగా హార్థిక్ జీవితం అంత సాఫీగా లేదు. ఈ నేపథ్యంలో టీ 20 వరల్డ్ కప్-2024కు ముందు పాండ్య తీవ్ర ఒత్తిడిలో కనిపించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ల విఫలం కావడంతో ఒక దశలో పాండ్యకు వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కడం అనుమానంగా మారింది. అయితే జట్టు యజమాన్యం అతని మీద నమ్మకం ఉంచడమే కాకుండా ఏకంగా వైస్ కెప్టెన్ బాధ్యతలను అప్పగించింది. దీంతో మరో సారి నెటిజెన్లు పాండ్యపై నెగెటివ్ కామెంట్స్ చేశారు. వైఎస్ కెప్టెన్సీ ఇచ్చి తప్పు చేశారనే ట్రోలింగ్స్ ఎదుర్కొన్నాడు. అయితే వీటన్నింటినీ దిగమింగి, ధైర్యంగా ఎదుర్కొంటూ తనపై చేస్తున్న విమర్శలు, కామెంట్లు, ట్రోలింగ్‌కు చెక్ పేట్టేశాడు. టీ 20 వరల్డ్‌కప్‌లో అదరగొట్టాడు. కీలక సమయంలో బ్యాటింగ్, బౌలింగ్‌లో తన సత్తా చాటుతూ ఆల్ రౌండర్ పదానికి న్యాయం చేశాడు. బౌలింగ్‌లో 4 ఓవర్ల కోటా పూర్తి చేసిన పాండ్య, బ్యాటింగ్‌లోనూ రాణజంచి భారత్ వరల్ కప్ గెలవడంలో ప్రధాన పాత్ర పోషించాడు. ముఖ్యంగా సూపర్-8లో హార్థిక్ కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఆఫ్ఘనిస్థాన్‌పై జరిగిన తొలి మ్యాచ్‌లో 24 బంతుల్లో 32 కీలకమైన పరుగులు చేశాడు. ఇక బంగ్లాదేశ్‌పై జరిగిన మాయచ్లఓ 27 బంతుల్లో 50 పరుగులు చేసి టీమిండియా భారీ స్కోర్ చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. బౌలింగ్‌లోనూ రాణిస్తూ 11 వికెట్లు పడగొట్టాడు. ఇక వరల్డ్ కప్ ఫైనల్లో ఓడిపోయే దశలో క్లాసన్ వికెట్ పడగొట్టి మ్యాచ్‌ను యూ టర్న్ చేశాడు. ఇక చివరి ఓవర్లో మిల్లర్ లాంటి బ్యాటర్‌ను కంట్రోలు చేసి 16 పరుగులను డిఫెండ్ చేశాడు. భాతర్ విశ్వ విజేతగా నిలిచిన తర్వాత ఎమోషనల్ కంట్రోల్ చేసుకోలేక చిన్న పిల్లాడిలా గ్రౌండ్‌లోనే కంట తడి పెట్టుకున్నాడు.

## టెస్టు మూడో రోజు 232 రన్స్‌తో దక్షిణాఫ్రికా

### టీమిండియా దెబ్బకు విలవిల్లాడిన సఫారీలు




**ఢిల్లీ:** సొంత గడ్డపై జరుగుతున్న ఏకైక మహిళా టెస్టులో టీమిండియా బౌలర్లు దక్షిణాఫ్రికా బ్యాటర్లను నియంత్రించారు. ఇందులో భాగంగా భారత్ మహిళా జట్టు దెబ్బక దక్షిణా ఫ్రికా బ్యాటర్లు విలవిల్లాడారు. కెరీర్‌లోనూ సంచలన బౌలింగ్‌తో పర్యాటక జట్టును కుప్పకూల్చింది. స్పిన్నర్ రానా విజృంభణతో సఫారీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 266 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం టెస్టు మూడో రోజు ఆదివారం ఫాలో ఆన్ ఆడిన దక్షిణాఫ్రికా జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. అయితే సునే లస్ 109 పరుగులతో సెంచరీ చేసి కదం తొక్కగా, లారా వోల్వార్ట్ 93 పరుగులు, కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడింది. దాంతో ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 232 పరుగులు చేసింది. ఇంకా 105 పరుగులు వెనకబడి ఉంది. రెండో రోజు బ్యాటర్లు కొండంత స్కోర్ అందించగా, బౌలర్లు తమ ప్రతాపం చూపించారు. స్పిన్నర్ స్నేహ్ రానా (8/77) కెరీర్ బెస్ట్ స్పెల్‌తో దక్షిణఫ్రికా నడ్డి విరిచింది. దాంతో ఫాలో ఆన్ ఆడిన సఫరీలు రెండో ఇన్నింగ్స్‌లో పట్టుదల కనపరిచారు. తొలి ఇన్నింగ్స్‌లో అర్థ శతకంతో మెరిసిన సునే లస్ 109 పరుగులు చేసి మరోసారి దక్షిణాఫ్రికా జట్టుకు ఆపద్బాందవురాలైంది. టీమిండియా బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న సునే సెంచరీతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించింది. ఆమె అండగా కెప్టెన్ లారా వోల్వార్ట్ 93 పరుగులతో నాటౌట్‌గా కీలక భాగస్వామ్యం నిర్మించింది. రెండో వికెట్‌కు 190 పరుగులు చేసిన ఈ జోడీని హర్మన్ ప్రీత్ విడదీసింది. ఆ తర్వాత ఆల్ రౌండర్ మరిజానే కాప్ 15 పరుగులతో నాటౌట్‌గాకు తోడు, లారాలు జాగ్రత్తగా ఆడారు. దీప్తి శర్మ రెండు క్యాచ్‌లు నేలపాలు చేయడంతో బంతికి పోయిన ఈ ఇద్దరూ నాటౌట్‌గా నిలిచారు. కాగా తొలి ఇన్నింగ్స్‌ను హర్మన్ ప్రీత్ కౌర్ సేన 603 వద్ద డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే. సఫారీలను ఉతికేసిన ఓపెనర్ షఫాలీ వర్మ 205 పరుగులతో డబుల్ సెంచరీ చేసి రికార్డులు బద్దలు కొట్టింది. వన్డే సిరీస్‌లో రెండుసెంచరీలతో మెరిసిన స్మృతి మంధానా 149 పరుగులతో సుదీర్ఘ ఫార్మాట్‌లోనూ సఫారీలను బాదేసింది.









## వాణిజ్యం

## లిస్టెడ్ కంపెనీల లాభాలు ఓకే..డివిడెండ్లు నో..

**ముంబై, జూన్ 30:** దేశీయ లిస్టెడ్ కార్పొరేట్లు గతేడాది (2023-24)కి డివిడెండ్లను ప్రకటించడంలో ఆచితూచి అడుగేస్తున్నాయి. దీంతో సగటున అంతకుముందుతో పోలిస్తే డివిడెండ్ చెల్లింపులు 4.7శాతం తగ్గింది. రూ.4.03లక్షల కోట్లను పంచిపెట్టాయి. అయితే 2022-23లో సరికొత్త రికార్డును లిఖిస్తూ చెల్లించిన రూ.4.23 లక్షల కోట్లతో పోలిస్తే తక్కువే. ఇక నికర లాభాల విషయానికి వస్తే గతేడాది వార్షికంగా 30శాతం వృద్ధితో రూ.14.75 లక్షల కోట్లను ఆర్జించాయి. ఇవి చరిత్రాత్మక గరిష్టం కాగా, 2022-23లో రూ.11.36 లక్షల కోట్ల నికర




లాభాన్ని సాధించాయి. కరోనా మహమ్మారి తదుపరి గత మూడేళ్లుగా దేశీయ కార్పొరేట్ లాభాలు రెండంకెల స్థాయిలో వృద్ధి చెందుతూ వస్తున్నాయి. దీంతో డివిడెండ్ చెల్లింపులు కూడా 2020-23 కాలంలో వార్షిక పద్ధతిన 29.5 శాతం చొప్పున ఎగశాయి. వార్షిక చెల్లింపులు 2023కల్లా 4.23లక్షల కోట్లకు జంప్ చేసింది. 2020లో ఇవి రూ.1.95లక్షల కోట్లు మాత్రమే. ఇదే కాలంలో మొత్తం లిస్టెడ్ కంపెనీల నికర లాభం దాదాపు 34శాతం దూసుకెళ్లాయి. అయినప్పటికీ గతేడాది లాభాల పంపకం డీలాపడడం విశేషం. గత మూడేళ్లతో పోలిస్తే ఈక్విటీ డివిడెండ్ల చెల్లింపులు కోవిడ్-19కు ముందు తక్కువగానే నమోదయ్యాయి. 2017-20 కాలంలో లిస్టెడ్ కంపెనీల ఈక్విటీ డివిడెండ్ల పంపకం వార్షికంగా కేవలం 3శాతం వృద్ధిని అందుకుంది. దీంతో 2017లో నమోదైన రూ.1.78 లక్షల కోట్ల డివిడెండ్లు 2020 కల్లా రూ.1.95 లక్షల కోట్లకు మాత్రమే బలపడ్డాయి. ఇందుకు నికర లాభాలు నీరసించడం కారణ మైంది. 2017లో మొత్తం లిస్టెడ్ కంపెనీల నికరలాభం రూ.4.81లక్షల కోట్లుకాగా, 2020కల్లా రూ.4.75లక్షల కోట్లకు పరిమితమైంది. కాగా ప్రస్తుతానికి వస్తే గత ఐదేళ్లలో తొలిసారి వార్షికంగా డివిడెండ్ పేఔట్ రేసియో గతేడాది తగ్గింది. ఇది ఇంతకుముందు 2019లోనూ పేఔట్‌లో క్షీణత నమోదైంది. 2018లో రూ.1.87 లక్షల కోట్లు కాస్తా 2019లో రూ.1.85 లక్షల కోట్లకు బలహీన పడింది. గతేడాది లాభాలు, డివిడెండ్లు వ్యతిరేక దిశలో నమోదయ్యాయి. గత 9యేళ్లలోనే కనిష్ఠంగా డివిడెండ్ పేఔట్ నిష్పత్తి 27శాతానికి పరిమితమైంది. 2023లో ఇది 37శాతం కాగా, 2020లో ఆల్‌టైమ్ గరిష్ఠం 41శాతానికి చేరింది. సగటున పేఔట్ రేషియో నీరసించడానికి మార్కెట్ విశ్లేషకులు కొన్ని కారణాలను ప్రస్తావిస్తున్నారు. గతేడాది కొన్ని కీలక రంగాలలో కార్పొరేట్ ఆర్జన మందగించింది. దీంతో కొన్ని కంపెనీలు నగదును అంతర్గత వనరుల కోసం పక్కన పెట్టుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు నిపుణులు తెలియచేశారు. పిఎస్‌యూ బ్యాంకులు, చమురు కంపెనీలు అధిక లాభాలను ఆర్జించగా, అధిక డివిడెండ్లు పంచే ఐటి, ఎఫ్ఎంసిజి తదితర రంగాలలో డిమాండ్ తగ్గింది.

## టెక్ కంపెనీల్లో కొనసాగుతున్న లేఆఫ్స్..

**న్యూఢిల్లీ, జూన్ 30:** దేశీయ ఐటి కంపెనీల్లో బయటకు తెలియకుండా చాలా తంతు కొనసాగుతోంది. దీంతో చాలా మంది టెక్కీలు ప్రభావితం అయ్యారని తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇది మిగిలిన టెక్ ఉద్యోగులను కూడా ఆందోళనల్లోకి నెట్టేస్తోంది. దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీలైన టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ సహా మొదలైన కంపెనీల వ్యాపారం ఆందోళనకర స్థాయిలకు దిగజారింది. కొత్త ప్రాజెక్టులు, పెద్ద ప్రాజెక్టులు లేకపోవడంతో ఉద్యోగుల తొలగింపులు గుట్టుచప్పుడు కాకుండా టెక్ కంపెనీలు 2023-24ఆర్థిక సంవత్సరంలో కొనసాగించాయి. గ్లోబల్ టెక్ కంపెనీల్లో తొలగింపుల మ్యాటర్ పెద్ద చర్చకు దారితీయగా, దేశీయ ఐటి కంపెనీల్లో ఇది సైలెంట్‌గా జరిగిపోయింది. గడచిన ఆర్థిక సంవత్సర కాలాన్ని పరిశీలిస్తే గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద కంపెనీలు కూడా సిలికాన్ వ్యాలీలో భారీ ఎత్తున తమ ఉద్యోగుల తొలగింపులు చేపట్టాయి. దీంతో వేలాది మంది తమ ఉద్యోగులను కోల్పోయిన విషయం విదితమే. ఆర్థిక మందగమనం, ఆటోమేషన్, కంపెనీల ఖర్చుల మదింపు తొలగింపులకు దారితీశాయని తెలుసోనతంది. ఇక్కడ గ్లోబల్ కంపెనీలు లేఆఫ్స్ బాహాటంగా చేపడుతుంటే, ప్రముఖ భారతీయ టెక్ కంపెనీలు వీటిని రహస్యంగా కొనసాగిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. తమకు అక్కర్లేదు అనుకున్న ఉద్యోగులను సదరు కంపెనీలు తొలగించడం లేదా వారిని రాజీనామా చేయాలని ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దాదాపు 20వేల మంది టెక్ నిపుణులు ఉద్యోగాలను కోల్పోయినట్లు ఆల్ ఇండియా ఐటి అండ్ టెక్ ఎంప్లాయీస్ యూనియన్ అంచనా వేసింది. తగ్గింపుకు ముందు తమ కంపెనీలో ఇతర చిన్న ఉద్యోగాలను ఎంచుకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు. దీంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. అలాగే చాలా కంపెనీలు తమ తమ కార్యాలయసమయాన్ని 10-12గంటల నుంచి 14-16 గంటలకు పెంచాయి. దీంతో ఉద్యోగులపై ఒత్తిడి పెరిగిపోతోంది. అంతేకాకుండా ఉద్యోగులు భరించలేని పనిభారాన్ని కంపెనీలు మోపుతున్నాయనేఆరోపణలున్నాయి. ఇలాంటి చర్యల వల్ల ఉద్యోగులే విధులకు దూరమవుతున్నారని అంటున్నారు.




## ఎలక్ట్రిక్ వాహనాలకు బిఐఎస్ కొత్త ప్రమాణాలు..

**న్యూఢిల్లీ, జూన్ 30:** ప్రస్తుతం భారతీయ ఆటోమొబైల్ మార్కెట్ అంతా ఎలక్ట్రిక్ వాహనాల వైపు చూస్తోంది. ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు కూడా పెద్ద ఎత్తున మన రోడ్లపై చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఎలక్ట్రిక్ వాహనాల భద్రత విషయంలో చాలా మందికి అనుమానాలున్నాయి. ముఖ్యంగా బ్యాటరీలు పేలుతున్న సంఘటనలు తరచూ జరుగుతున్న నేపథ్యంలో అందరికీ వీటి భద్రతపై సందేహాలు నెలకొన్నాయి. అంతేకాకుండా ఇప్పటి వరకూ వాటికి క్రాష్ టెస్టులు కూడా ఎప్పుడు నిర్వహించలేదు. ఈ క్రమంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) చర్యలకు ఉపక్రమించింది. ఎలక్ట్రిక్ వాహనాల భద్రత, నాణ్యతను పెంచే లక్ష్యంతో రెండు కొత్త ప్రమాణాలను తీసుకొచ్చింది. అవి 'ఐఎస్ 18590:2024' 'ఐఎస్ 18606:2024. ఇవి ఎలక్ట్రిక్ వాహనాల కీలకమైన భాగాల భద్రత, నాణ్యతతో పాటు పవర్ ట్రెయిన్‌పై దృష్టిసారిస్తాయి. ఈ రెండు కొత్త ప్రమాణాలు మూడు విభాగాల్లోని వాహనాలకు వర్తిస్తాయి. అవి ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు, గూడ్స్ ట్రక్కులు మూడు కేటగిరీల కింద ఉన్న అన్ని ఈవీలు కఠినమైన భద్రతా అవసరాలకు అనుగుణంగా ఉన్నాయని బిఐఎస్ నిర్ధారిస్తుంది. ఈ కొత్త ప్రమాణాలు బ్యాటరీల భద్రత, పనితీరును నొక్కి చెప్పారు. అవి శక్తివంతమైనవి, సురక్షితమైనవి అని నిర్ధారిస్తాయి. దేశవ్యాప్తంగా ఈ-కార్టులు, ఈ-రిక్షాలకు ఆదరణ పెరుగుతుండడంతో ఇవి ఈవీలకు వేగంగా మారుతున్నాయి. ఇవి కార్లు, ట్రక్కుల కన్నా ఎక్కువగా ఉంటాయని బిఐఎస్ అభిప్రాయపడింది. దీనిని పరిష్కరించడానికి, బిఐఎస్ ఐఎస్ 18294: 2023ని ప్రవేశపెట్టింది. ఇది ప్రత్యేకంగా ఈ-రిక్షాలు, ఈ-కార్టుల భద్రతా ప్రమాణాల కోసం ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రమాణాలు నిర్మాణం నుంచి కార్యాచరణ వరకు వివిధ అంశాలు కవర్ చేస్తాయి. డ్రైవర్లు, ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయి. తాజా చేర్పులతో, బిఐఎస్ ఇప్పుడు ఛార్జింగ్ సిస్టమ్‌లతో సహా ఎలక్ట్రిక్



వాహనాలు, వాటి ఉపకరణాలకు సంబంధించి మొత్తం 30అంశాలలో కొత్త ప్రమాణాలను నిర్ధారించింది. బిఐఎస్ గతంలోనే ప్రమాణిక ఛార్జింగ్ ప్రొటోకాల్‌ని ప్రవేశపెట్టింది. అంతకుముందు సెప్టెంబర్ 1, 2022, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ద్విచక్ర, మూడు చక్రాల వాహనాలకు ఈవీ బ్యాటరీ పరీక్ష ప్రమాణాల ఏఐఎస్-156, నాలుగు చక్రాల కోసం ఏఐఎస్-038కి సవరణలను జారీచేసింది. కొత్త ఏఐఎస్-156, ఏఐఎస్-038 ప్రమాణాలను వాహన తయారీకి అవసరమైన సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్ కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రవేశ పెట్టింది.


## ఆన్‌లైన్ స్కామ్‌ల రక్షణకు 'ట్రూకాలర్ ఫ్రాడ్ ఇన్సూరెన్స్'

**ముంబై, జూన్ 30:** ప్రముఖ కాలర్ ఐడి సంస్థ ట్రూకాలర్ కొత్తగా ఒక ఫీచర్‌ను తీసుకొచ్చింది. వినియోగదారులను ఆన్‌లైన్ స్కామ్‌ల నుంచి రక్షించడానికి ఇన్సూరెన్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనిని 'ట్రూకాలర్ ఫ్రాడ్ ఇన్సూరెన్స్' పేరుతో పిలుస్తారు. ఈ కొత్త పాలసీని తీసుకున్న వారు, ఆన్‌లైన్‌లో మోసపోయినట్లయితే వారికి రూ.10వేల వరకు కవరేజ్ లభిస్తుంది. అయితే ఇది ప్రస్తుతం ట్రూకాలర్ వార్షిక ప్రీమియం సబ్‌స్క్రైబర్‌లకు మాత్రమే అందుబాటలో ఉందఇ. ఈ పాలసీని ఆండ్రాయిడ్, ఐఒఎస్ రెండింటిలోనూ ట్రూకాలర్ యాప్‌లో పొందవచ్చు. మొదట ఇది ఇండియాలో మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలో మిగతా దేశాల్లో వినియోగదారులకు లభిస్తుంది. భారతీయ యూజర్లకు ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణ కల్పించడానికి హెచ్‌డిఎఫ్‌సి ఎర్గోతో కలిసి ఈ పాలసీని తీసుకొచ్చినట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. దీనిని నేరుగా ట్రూకాలర్ యాప్‌లో పొందవచ్చు. వినియోగదారులు పాలసీని యాక్టివేట్ చేసుకున్న తర్వాత ఆన్‌లైన్‌లో మోసపోయినట్లయితే వారికి కవరేజ్ కింద రూ.10వేలు లభిస్తాయని అధికారులు తెలిపారు. ప్రీమియం సబ్‌స్క్రైబర్‌లను డిజిటల్ మోసాల నుంచి రక్షించడానికి ఇది బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.



## చిక్కుల్లో క్వాంట్ ఫండ్స్ హౌస్..

**ముంబై, జూన్ 30:** ఫైనాన్షియల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) ఇటీవల జరిపిన సెర్చ్ ఆపరేషన్స్‌లో క్వాంట్ ఫండ్ హౌస్ చిక్కుల్లో పడింది. సదరు సంస్థపై పెట్టుబడిదారుల్లో విశ్వాసం సన్నగిల్లు తోంది. ఈ నేపథ్యంలో పలువురు ఆయా స్కీమ్స్‌లో పెట్టిన తమ పెట్టుబడిని తిరిగి తీసుకునేందుకు ఎగబడుతున్నారు. ఇది కాస్తా మార్కెట్లలో గందరగోళానికి దారితీస్తోంది. పలువురు క్వాంట్ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్స్ ప్రస్తుతం ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఫ్రంట్ రన్నింగ్ కేసులో సెబి దర్యాప్తు తర్వాత 3 రోజుల్లోనే సుమారు 1,400 కోట్ల విలువైన పెట్టుబడులను రిడీమ్ చేసుకున్నారు. అంతేకాకుండా సంస్థకు చెందిన వివిధ స్కీమ్‌లలో తాజా పెటుట్బడులు, సిప్‌లను ప్రారం భించాలా లేదా అనే సందేహిస్తున్నారు. ఇప్పటికే కొనసాగుతున్న వాటిని కూడా నిలిపివేసేందుకు సిద్ధమవుతున్నారు. పెట్టుబడులను రిడీమ్




చేయడం అనేది వ్యక్తిగత నిర్ణయం. అది ఇన్వెస్టర్ అవస రాలపై పూర్తిగా ఆధారపడి ఉంటుంది. అయితే ఇప్పటికే ఉన్న పెట్టుబడులను కొనసాగించడం మంచి విధానం. పరిస్థితిపై మరింత స్పష్టత వచ్చిన తర్వాత ఇన్వెస్టర్లు సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు అని మార్నింగ్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ప్రతినిధి అన్నారు. మ్యూచవల్ ఫండ్ పరిశ్రమలో ఇదే మొదటి ఫ్రంట్ రన్నింగ్ కేసు కాదని కూడా గుర్తుచేశారు. రెండేళ్ల క్రితం మరో పెద్ద ఎఎంసి విషయంలోనూ ఇలాగే జరిగినట్లు చెప్పారు. అయితే ఇప్పుడు ఆ ఫండ్ హౌస్ బలంగా బౌన్స్ అవుతుందని స్పష్టం చేశారు. ఎక్కువ కాలం ఇన్వెస్ట్‌మెంట్‌లో కొనసాగే వారు మంచి రాబడిని సొంతం చేసుకోవచ్చన్నారు. ఈ తరహా వ్యవహారాలు సర్వసాధారణమైనప్పటికీ, మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ భారీగా నియంత్రించబడుతుందని వివరించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.